నమస్తే తెలంగాణ

వరంగల్

అర్బన్

వాతావరణం
గరిష్ఠం 31°
కనిష్ఠం 16°

బుధవారం 03, జనవరి 2018 ntnews.com ntwarangal.com పేజీలు : 20

- డిసెంబర్ 31న పెరిగిన మద్యం అమ్మకాలు..
- వైన్స్‌షాపులకు మస్తు గిరాకీ..
- ఎక్సైజ్‌శాఖకు ఒక్కరోజే రూ.4 కోట్ల ఆదాయం..
- చలికాలమైనా అధిక అమ్మకాల శాతం బీర్లవే..
- గతేడాదితో పోల్చితే ఆబ్కారీ శాఖకు మరింత ఆదాయం..



కిక్కే కిక్కు..!

- వివరాలు 18లో



సూరం జనార్ధన్‌రెడ్డి, ఉమను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్

అపోహలొద్దు..

- 44వ డివిజన్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ..
- వారానికి మూడురోజులు డివిజన్‌లోనే ఉంటా..
- దత్తత తీసుకుని కార్యాలయం ఏర్పాటు చేస్తా..
- ఎమ్మెల్యే వినయ్ భాస్కర్

'డివిజన్ అభివృద్ధిపై అపోహలొద్దు. దత్తత తీసుకుని మరీ పనులు చేస్తా. వారానికి మూడురోజులిక్కడే ఉంటా.. ' అని ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు.. గ్రేటర్ వరంగల్ 44 డివిజన్ ఉప ఎన్నికలో భాగంగా మంగళవారం ఆయన కుడా చైర్మన్‌తో కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రేమ్‌నగర్ కాలనీవాసులు పలువురు టీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.

13

- వివరాలు 11లో

ఉత్సవాలకు ముస్తాబు..

- బ్రహ్మోత్సవాలకు ఐలోని మల్లన్న క్షేత్రం
- రూ.లక్షల నిధులతో మౌలిక సదుపాయాలు
- వేగం పుంజుకున్న అభివృద్ధి పనులు
- సీఎంను ఆహ్వానించేందుకు ప్రజాప్రతినిధుల కృషి

13

- అతి కిరాతకంగా వృద్ధ దంపతుల హత్య
- మద్యం తాగించి.. ఒకరి తరువాత ఒకరిని హతమార్చి
- విచక్షణారహితంగా కత్తిపోట్లు
- సోమిడిలో గుండెలవిసే విషాదం
- పోలీసుల అదుపులో నిందితులు



దారుణం..!



సుంచు ఎల్లయ్య



సుంచు పూలమ్మ

అంతర్గత కలహాలో లేక ఆస్తి తగాదాలో గానీ రెండు నిండు ప్రాణాలు గాల్లో కలిశాయి.. విచక్షణారహిత కత్తిపోట్లతో వృద్ధ దంపతులు దారుణ హత్యకు గురయ్యారు.. కాజీపేట మండలం సోమిడిలోని రైల్వే రిటైర్డ్ ఉద్యోగి సుంచు ఎల్లయ్య(70)ను అతడి రెండో భార్య పూలమ్మ(45)ను గుర్తు తెలియని వ్యక్తులు పొడిచి చంపడం కలకలం రేపింది.. కొత్త సంవత్సర వేడుకల్లో మునిగిన నగర ప్రజానీకానికి పిడుగుపాటు వార్తతో సూర్యోదయమైంది.. జంట వృద్ధుల హత్య ఘటనతో నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.. రాత్రి ఏ సమయంలో ఘటన జరిగిందో తెలియదు కానీ ఉదయాన్నే పాలుపోయడానికి వచ్చిన మహిళ గమనించి స్థానికులకు తెలియజేయడంతో విషయం బయటకు పొక్కింది.. సమాచారమందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు.. క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్‌తో వివరాలు తెలుసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.. పరిసరాల్లోనే ఉన్న వృద్ధుడి బంధువులను, కుటుంబ సభ్యులను విచారించే పనిలో నిమగ్నమయ్యారు.. కాగా, పోలీసు కుక్క వృద్ధుడి రెండో కుమారుడి ఇంటికి వెళ్లి ఆగడంతో రక్షకభటులు ఆ దిశగా ఎంక్వైరీ చేస్తున్నట్లు సమాచారం.

- వరంగల్ ప్రధాన ప్రతినిధి / నమస్తే తెలంగాణ

వారంలోగా చెత్త తరలింపును నిలిపివేస్తాం

- మేయర్ నన్నపునేని నరేందర్
- ఎమ్మెల్యే అరూరి రమేశ్‌తో కలిసి డంపింగ్‌యార్డు పరిశీలన

మడికొండ, జనవరి 02: మడికొండ శివారులో ఉన్న డంపింగ్‌యార్డుకు చెత్త తరలింపును వారం రోజుల్లోగా నిలిపివేస్తామని, మరో చోటు ఏర్పాటు చేసే యార్డుకు చెత్తను తరలిస్తామని నగర మేయర్ నన్నపునేని నరేందర్ హామీ ఇచ్చారు. ఈ మేరకు మంగళవారం మేయర్ ఎమ్మెల్యే అరూరి రమేశ్‌తో కలిసి డంపింగ్‌యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ విలేకరులతో మాట్లాడారు. ఇండస్టియల్ ఏరియా, వస్తువు ఉత్పత్తి జరిగే ప్రాంతాల్లో, జనవాసాలకు అతిసమీపంలో గత పాలకులు డంపింగ్‌యార్డు ఏర్పాటు చేయడం చారిత్రాత్మక తప్పుడు నిర్ణయం అన్నారు. జరిగిన తప్పును సరిచేసి ప్రజలకు మేలు చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ 30లక్షల టన్నుల చెత్త నిల్వ ఉందని, ల్యాండ్ ఫిల్లింగ్ పద్ధతి ద్వారా భూమిని లేయర్‌గా తీసి చెత్తను పూడ్చి ఎరువును తయారు చేస్తామన్నారు. దీన్ని వనంగా మార్చే విధానాన్ని తీసుకురాబోతున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ప్రొఫెసర్ శ్రీనివాసచారి ఇక్కడికి వచ్చి పరిశీలిస్తారని అన్నారు. ఉన్న చెత్తను ఒక్కసారిగా తొలగించడం వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందు న శాస్త్రీయ పద్ధతిన తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్న ట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంహెచ్‌వో రాజిరెడ్డి, కార్పొరేటర్లు తొట్ల రాజుయాదవ్, లింగం మౌనికాచరణ్‌రెడ్డి, నాయకులు ఆవాల రాధికారెడ్డి, బైరి కొమురయ్య, అల్లం శ్రీనివాసరావు, నాతి రవీందర్, తాడూరి మోహన్ తదితరులు పాల్గొన్నారు.


డంపింగ్‌యార్డును పరిశీలిస్తున్న మేయర్ నరేందర్, ఎమ్మెల్యే అరూరి రమేశ్


డైరీని ఆవిష్కరిస్తున్న ఉమారాణి తదితరులు

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం : తహసీల్దార్

హసన్‌పర్తి: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తహశీల్దారు ఉమారాణి అన్నారు. మండలకేంద్రంలోని మానవ వనరుల కేంద్రం (ఎమ్మార్సీ)లో పీఆర్టీయూ టీఎస్ 2018 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను తహశీల్దారు ఆవిష్కరించి మాట్లాడారు. ఎంఈవో రవీందర్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయులు సమిష్టిగా పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు పీ రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్‌వీ ఆర్ రాజు, మండల అధ్యక్షుడు ఎల్ సుధాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి విజేందర్‌రెడ్డి, రాష్ట్ర బాధ్యులు పాల్ ప్రేమానందరెడ్డి, బీ సుదాకర్‌రెడ్డి, డీ సుధాకర్, రాజేందర్, వెంకటేశ్వర్‌రెడ్డి, కాలా, రోహిణి, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

ఎంఈవో రవీందర్

హసన్‌పర్తి: కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతోందని ఎంఈవో ఎస్ రవీందర్ అన్నారు. గుణాత్మక విద్యలో భాగంగా విద్యార్థుల ముఖచిత్రలతో కూడిన గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. మసీదు యూపీఎస్‌లో హెచ్‌ఎం గుత్తికొండ ఓదేలు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దారు ఉమారాణి, పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్‌రావు, విజేందర్‌రెడ్డి, ప్రభాకర్, పీఆర్టీ సిబ్బంది భార్గవి, అనిల్, ఉపాధ్యాయులు కుమార్, ప్రత్యేక ఉపాధ్యాయులు కందికొండ వీరస్వామి పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

రూ.75,760లు స్వాధీనం

మడికొండ : 35వ డివిజన్ కడిపికొండలోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న పలువురిని టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పట్టుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ సంతోష్‌కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. కడిపికొండ శివారు రాజీవ్ గృహకల్ప కాలనీలోని అడ్వకేట్ సురవరం నర్సింహారావుకు చెందిన గెస్ట్‌హౌస్‌లో పేకాట ఆడుతున్నట్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బందికి సమాచారం అందింది. దీంతో వారు స్థానిక పోలీసుల సాయంతో గెస్ట్‌హౌస్‌పై దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న చందుపట్ల వినయ్, ముష్క వినయ్‌రెడ్డి, సురవరం నర్సింహారెడ్డి, సుమరతి లక్ష్మణాచారి, కొమ్ము కృష్ణ, బోనాల ప్రభాకర్, సతరసి సుధాకర్, గొట్టిముక్కల రమణారెడ్డి, జగత్ విజయ్‌నాయక్ ఉన్నారు. వీరినుంచి రూ.75,760లు స్వాధీనం చేసుకున్నామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

పీహెచ్‌సీల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు

ఐనవోలు జనవరి 2: పీహెచ్‌సీ అభివృద్ధికి కృషి చేస్తానని పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్, ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు అన్నారు. అలాగే పీహెచ్‌సీలో ప్రసవాలు జరిగే విధంగా ఆశా కార్యకర్తలు గ్రామస్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. మంగళవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండలంలోని 60 మంది ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీఆర్‌ఎస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ దవాఖానల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తోందని, పీహెచ్‌సీ 24 గంటల సదుపాయం అందుబాటులోకి రావాలంటే ఆశా కార్యకర్తలు గ్రామాల్లోని గర్భిణులకు అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం ఎంపీపీ నూతన సంవత్సర కేక్‌ను కట్ చేశారు. ఈ సమావేశంలో వైద్య అధికారి డాక్టర్ రజిత, గ్రామ సర్పంచ్ పల్లకొండ సురేష్, వైద్య సిబ్బంది స్వరూప, రాజేంద్రప్రసాద్, శివకుమార్, స్వర్ణలత, రమేశ్, మాధవి, ప్రసునశ్రీ, రమాదేవి, జయమ్మ, రజిత, అనిత, కల్పన, అంజలి, సృజన, మంజుల తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ

సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడి

వ్యవసాయ శాస్త్రవేత్త ప్రవీణ్‌కుమార్


భూసారాన్ని పరిశీలిస్తున్న ప్రవీణ్‌కుమార్

భీమదేవరపల్లి: సేంద్రియ వ్యవసాయంతోనే అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయశాస్త్రవేత్త డాక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం ములుకనూరులో ఆదర్శరైతు పడాల గౌతమ్ సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని ఆయన సందర్శించారు. భూసార పరీక్షలు నిర్వహించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి తక్కువగా ఉండి అధిక దిగుబడి రావాలనే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం భాగస్వామ్య ప్రణాళిక పద్ధతిని ప్రవేశపెట్టిందని తెలిపారు. రసాయనిక ఎరువుకు రైతులు స్వస్తి చెప్పాలని కోరారు. ప్రకృతి వ్యవసాయంలో జీవామృతం, ఘనామృతంలాంటి స్వల్ప పెట్టుబడులతో రైతులు సేంద్రియ ఎరువులను తయారు చేసుకోవచ్చన్నారు. వేస్ట్ డీకంపోసర్ ద్వారా రూ. 20కే ప్రభుత్వం ఎరువులు పంపిణీ చేస్తుందన్నారు. ఆయన వెంట ఆదర్శ రైతు పడాల గౌతమ్, ఏఈవో నాగరాజు ఉన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే సత్ప్రవర్తన

కార్పొరేటర్ బానోతు కల్పన


పడిపూజలో పాల్గొన్న కార్పొరేటర్ కల్పన

హసన్‌పర్తి, జనవరి 2: ఆధ్యాత్మిక చింతనతోనే మానవుడిలో సత్ప్రవర్తన అలవడుతుందని కార్పొరేటర్ బానోతు కల్పన అన్నారు. గ్రేటర్ 1వ డివిజన్ పెగడపల్లి టీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు జనగాని లక్ష్మి గృహంలో జరిగిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమానికి కార్పొరేటర్ కల్పనతో పాటు పలువురు టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మేరుగు రాజేశ్‌గౌడ్, వెల్దండి స్వరూప తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ

రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి

ఎంపీపీ వల్లపురెడ్డి లక్ష్మి

ధర్మసాగర్: రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని ఎంపీపీ వల్లపురెడ్డి లక్ష్మి అన్నారు. మండలపరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్, ఎంపీటీసీలకు 'జాతీయ ఉపాధి హామీ పథకంలో సీసీ రోడ్ల నిర్మాణం' అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో పారిజాతం, పీఆర్ ఏఈ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా లక్ష్మణ్

ఎల్కతుర్తి: సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా మండలానికి చెందిన కర్రె లక్ష్మణ్ నియమితులైనట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మహాసభల్లో ఈ మేరకు రాష్ట్ర నాయకత్వం తన నియామకం చేపట్టినట్లు చెప్పారు. కాగా తన నియామకానికి సహకరించిన జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి, రాష్ట్ర నాయకులకు లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు.

మల్లికార్జునస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

ధర్మసాగర్, (వేలేరు) : వేలేరు మండలంలోని పీచరలో శ్రీ మల్లికా ర్జునస్వామి దేవాలయంలో మంగళవారం పౌర్ణమి ఆరుద్రనక్షత్రం సందర్భంగా అర్చకులు స్వార్తిక్ ఆధ్వర్యంలో స్వామి వారికి 1116 తమలపాకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలసర్పదోష కుజదోష హోమం నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న రాజ్యలక్ష్మి

'ఒడ్డెరలు ఐకమత్యంగా ఉండాలి'

ఎల్కతుర్తి: ఒడ్డెర కులస్తులు ఐక్యమత్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని తెలంగాణ ఒడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు దండుగుల రాజ్యలక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని దండేపల్లి, ఎల్కతుర్తి గ్రామాల్లో ఒడ్డెర కులస్తులతో ఆమె సమావేశాలు నిర్వహించారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమాల్లో జిల్లా అధ్యక్షురాలు గొల్లెన బాలామణి, ఒడ్డెర కులస్తులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

కమలాపూర్: మండలకేంద్రంలోని ఎంఈవో కార్యాలయం వద్ద పీఆర్టీయూ క్యాలెండర్‌ను జెడ్పీటీసీ నవీన్‌కుమార్ మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సమ్మయ్య, ఎంఈవో రాంకిషన్‌రాజు, పీఆర్టీయూ నాయకులు అనురాధ, మల్లారెడ్డి, రత్నాకర్, ఝాన్సీలక్ష్మి, దేవేందర్‌రెడ్డి, కుమారస్వామి, ఉమారాణి, జనార్దన్, సత్యం, కృష్ణారెడ్డి, దయాకర్‌రెడ్డి, హరిచంద్, శ్రీనివాస్, ప్రకాశ్, బలరాం, నాగరాజు, సదానందం, కుమారస్వామి ఉన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ తదితరులు

పొగమంచు కారణంగా ఆలస్యంగా నడుస్తున్న రైళ్లు

ఖిలావరంగల్, జనవరి02: ఉత్తర భారతదేశంలో భారీగా కురుస్తున్న పొగమంచు కారణంగా దక్షిణాదికి రావాల్సిన పలురైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. సోమవారం మధ్యాహ్నం వరంగల్‌కు చేరుకోవాల్సిన పాండిచ్చెరి ఎక్స్‌ప్రెస్ 18 గంటల ఆలస్యంగా వరంగల్‌కు మంగళవారం ఉదయం 10గంటలకు చేరుకుంది. సోమవారం రాత్రి 8.50 గంటలకు చేరుకోవాల్సిన తమిళనాడు ఎక్స్‌ప్రెస్ 12 గంటలు ఆలస్యంగా మంగళవారం ఉదయం 9గంటలకు చేరుకుంది. మంగళవారం ఉదయం 7.50 గంటలకు చేరుకోవాల్సిన ఏపీ ఎక్స్‌ప్రెస్ 18 గంటలు ఆలస్యంగా 12.50 గంటలకు, 11 గంటలకు చేరుకోవాల్సిన కేరళ ఎక్స్‌ప్రెస్ 5.30 గంటల ఆలస్యంతో సాయంత్రం 4.30 గంటలకు చేరుకున్నట్లు అధికారులు తెలిపారు.

5న డీఆర్డీఏ జాబ్ మేళా

సుబేదారి, జనవరి02: నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం కోసం ఈనెల 5న కలెక్టరేట్ డీఆర్డీఏ కార్యాలయంలో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు డీఆర్డీవో రాము ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని బిగ్, బాస్కెట్ కంపెనీల్లో డెలివరీ, ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేయడానికి 19నుంచి 35 సంవత్సరాల వయస్సు ఉన్న పురుషులు కావాల్సి ఉంది. ఆసక్తి ఉన్న అభ్యర్థులు పదో తరగతి సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలను, పూర్తి వివరాల పత్రాలను తీసుకుని జాబ్‌మేళాకు హాజరుకావాలని రాము తెలిపారు. జీతం రూ.10వేల పైన ఉంటుందని ఆ ప్రకటనలో ఆయన వెల్లడించారు.

నేడు నిట్‌లో ఇంటరాక్టివ్ ల్యాబ్ ప్రారంభోత్సవం

నిట్‌క్యాంపస్, జనవరి02: అధ్యాపకుల్లో బోధనా సామర్థ్యాలను పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం సహకారంతో నిట్‌లో ఏర్పాటు చేసిన ఇంటరాక్టివ్ క్లాస్‌రూమ్, ల్యాబ్‌ను బుధవారం ప్రారంభించనున్నారు. ఈ మేరకు నిట్ డైరెక్టర్ ఎన్‌వీ రమణారావు వెల్లడించారు. దేశవ్యాప్తంగా నిట్‌లలో బోధనా సామర్థ్యాల పెంపునకు రూ. 25కోట్లను కేటాయించగా, నిట్‌కు రూ. 1.5కోట్లను కేటాయించారని తెలిపారు. ఆ నిధులతో ఏకకాలంలో 250మందితో సదస్సును నిర్వహించడానికి కావాలసిన సదుపాయాలను ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు డైరెక్టర్ తెలిపారు.

స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగస్వాములవ్వాలి

- జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకును సాధించేందుకు కృషి చేయాలి
- ప్రజలకు అవగాహన కల్పించాలి
- కలెక్టర్ ఆమ్రపాలి పిలుపు
- ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్లు, వలంటీర్లతో సమావేశం





సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆమ్రపాలి.. పాల్గొన్న ఉపాధ్యాయులు, వలంటీర్లు

హన్మకొండ, నమస్తేతెలంగాణ: వరంగల్ పట్టాభివృద్ధిలో ప్రతీఒక్కరు భాగస్వాములై స్వచ్ఛ సర్వేక్షన్‌లో మంచి ర్యాంక్ సాధించేందుకు కృషి చేయాలని, అధికారులు ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆమ్రపాలి పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీ సెనెట్ హాల్‌లో ఉపాధ్యాయులు, ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్లు, ఎన్‌ఎస్‌ఎస్ వలీంటర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్వచ్ఛసర్వేక్షన్-2018పై ప్రసంగించారు. వరంగల్ మహానగరాన్ని స్వచ్ఛ సర్వేక్షన్‌గా తీర్చిదిద్ది తద్వారా జాతీయ స్థాయిలో ఉత్తమ గుర్తింపు పొందేలా సహకరించాలని కోరారు. ప్రజలను పారిశుధ్యంపై చైతన్యపరచాలని, బహిరంగ మల మూత్ర విసర్జన రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని, చెత్త సేకరణ, రవాణాతో పాటు కార్పొరేషన్ పనితీరుపై స్వచ్ఛ సర్వేక్షన్-2018 కార్యక్రమంలో నగరవాసులు భాగస్వాములు కావాలని కోరారు. ఇప్పటికే వరంగల్ నగరాన్ని ఓడీఎఫ్‌గా ప్రకటించినట్లు గుర్తుచేశారు. బహిరంగ ప్రదేశంలో మల మూత్ర విసర్జన చేయకుండా నగరంలో పబ్లిక్ టాయిలెట్లను వినియోగించుకోవాలని తెలిపారు. ఇళ్ల యజమానులు, హోటళ్లు, వ్యాపార సమూదాయాలు, పాఠశాలలు, ఫంక్షన్ హాళ్ల యజమానులు బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసిన బుట్టల్లోనే వేర్వేరుగా తడి, పొడి చెత్తలను వేయాలనిని, వాటిని చెత్త సేకరణ వాహనాలకు అందించాలని, నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వినయోగించొద్దని తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులతో స్వచ్ఛత కమిటీలను ఏర్పాటు చేసి స్వచ్ఛసర్వేక్షన్ లక్ష్యాలను తెలియజేయాలని, పారిశుధ్య కార్యక్రమంపై అవగాహన కల్పించాలని సూచించారు. నగర పాలక సంస్థ సేవల కోసం స్వచ్ఛత యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని, తమ ప్రాంతాల్లోని సమస్యలను కార్పొరేషన్ అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కారం కోసం సహకరించాలని కోరారు. ప్రజలు 1969 టోల్‌ఫ్రీ నంబరుకు నగరంలోని పారిశుధ్యం గురించి తెలియజేయాలని వివరించారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 4 వేల 41 పట్టణాల్లో స్వచ్ఛసర్వేక్షన్ అమలును పర్యవేక్షిస్తోందని, పోటీతత్వాన్ని పెంపొందించి స్వచ్ఛతలో ప్రజలను భాగస్వాములను చేసేందుకు కృషి చేస్తోందని వివరించారు. పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావడానికి ఇదొక మంచి అవకాశమని కలెక్టర్ వివరించారు.

వరంగల్ సిటిజన్ బడ్డీ యాప్..

గతేడాది వరంగల్ కార్పొరేషన్ దేశంలోనే 28వ ర్యాంకును తెలంగాణ రా ష్ట్రంలో రెండో ర్యాంకును సాధించినట్లు గుర్తుచేశారు. 2018లో ఇప్పటికే స్వచ్ఛసర్వేక్షన్ కార్యక్రమం అమలులోకి వచ్చిందని, ప్రస్తుత సర్వే ప్రకారం 39వ ర్యాంకులో ఉన్నట్లు వెల్లడించారు. నగరంలో స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతీ ఒక్కరు స్వచ్ఛసర్వేక్షన్ యాప్‌ను డౌన్ లోడ్ చేయడం ద్వారా తమ సమస్యలను, నివాస పరిసర ప్రాంతాల్లోని సమస్యల పరిష్కరించడంలో భాగస్వాములు కావొచ్చని, అదీగాక 1969 టోల్‌ఫ్రీ నంబరుకు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా నగర అభివృద్ధి పారిశుధ్యం గురించి సమాచారం అందించవచ్చని కలెక్టర్ తెలిపారు. పారిశుధ్యం సంబంధిత సమస్యలను ఇంటి వద్ద నుంచే మొబైల్ ఫోన్ నుంచి తెలిపేందుకు వీలుగా వరంగల్ సిటిజన్ బడ్డీ యాప్‌ను రూపొందించిందని తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమంలో అందరూ భాగస్వామలు కావాలని, వరంగల్ నగరానికి అత్యుత్తమ ర్యాంకు వచ్చేలా కృషి చేయాలని కలెక్టర్ కోరారు. సమావేశంలో నగర అడిషనల్ కమిషనర్ నాగేశ్వర్‌రావు, నగర మున్సిపల్ హెల్త్‌అధికారి రాజిరెడ్డి, జిల్లా విద్యాశాఖాదికారి నారాయణరెడ్డి, సమాచార పౌరసంబందాల శాఖ ఉపసంచాలకుడు డీఎస్ జగన్, కేయూ ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ జ్యోతి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వావ్ టీమ్ సభ్యులు, ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్లు, ప్రధానోపాద్యాయులు, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



కెప్టెన్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి సారయ్య, నారదాసు



విశ్వనాథరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సారయ్య, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

విశ్వనాథరావు మృతితో విషాదఛాయలు

డాక్టర్ సేవలను గుర్తుచేసుకున్న అభిమానులు.. కెప్టెన్‌ను పరామర్శించిన ప్రముఖులు

మడికొండ, జనవరి02: డాక్టర్ వొడితల విశ్వనాథరావు మృతితో కాజీపేటలోని రవి నర్సింగ్‌హోం విషాదఛాయలు అలుముకున్నాయి. ఢిల్లీలో ఉన్న ఆయన సోదరుడు, ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతారావు తన సతీమణి సరోజినీదేవితో కలిసి కాజీపేటకు మంగళవారం చేరుకుని చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనారోగ్యంతో బాధపడుతూ అమెరికాలో మృతి చెందిన డాక్టర్ విశ్వనాథరావు మృతదేహం గురువారం రాత్రి కాజీపేటకు చేరుకోనుంది. విశ్వనాథరావు బంధువులు, అభిమానులు, ఆయన వద్ద చికిత్స పొందిన వారు, వీహెచ్‌పీ కార్యకర్తలు, పలు పార్టీల ప్రముఖులు, బ్రాహ్మణ సంఘాలు, అర్చక సంఘాల ప్రతినిధులు కాజీపేటలోని ఆయన నివాసానికి చేరుకుని కుమారుడు పవన్‌కుమార్‌ను పరామర్శించారు. ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతారావుతో పాటు హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, వొడితల కుటుంబీకులు కిషన్‌రావు, శ్రీనివాసరావు, కపిల్, ప్రణవ్, కౌషిక్‌లను కలుసుకుని పరామర్శించి సంతాపం తెలియజేశారు. విశ్వనాథరావుతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుకున్నారు. వారిలో ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, గొర్రెల పెంపకందారుల సహకార కార్పొరేషన్ చైర్మన్ రాజయ్య యాదవ్, మాజీ మంత్రి బస్వరాజు సారయ్య, రిటైర్డ్ జస్టిస్ భాస్కర్‌రావు, వ్యాపారవేత్త నారాయణరెడ్డి, వీరారెడ్డి, శ్రీరాంరెడ్డి, గోపాల్‌రావు, తిరుపతిరెడ్డి, రాజేంద్రప్రసాద్, హరీశ్, ఎల్కతుర్తి ఎంపీపీ శాలినిమహేందర్, ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రమారవీందర్‌గౌడ్, స్వామి, చిగురుమామిడి మండల నాయకుడు శ్యాంసుందర్‌రెడ్డి, నారాయణరెడ్డి, భవానీప్రసాద్, దేవేందర్‌రెడ్డి ఉన్నారు. న్యాయ నిపుణుడు మాడభూషి శ్రీధర్, కరీంనగర్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు మృత్యుంజయంతో పాటు పలువురు ప్రముఖులు కెప్టెన్‌ను ఫోన్లో పరామర్శించారు.

పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు వాయిదా

17వ తేదీ నుంచి నిర్వహణ

హన్మకొండ, నమస్తేతెలంగాణ: కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని పీజీ కళాశాలలో ఈనెల 5వ తేదీ నుంచి నిర్వహించాల్సిన పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేశారు. ఈ మేరకు కేయూ పరీక్షల నియంత్రణాధికారులు ప్రొఫెసర్ మహేందర్‌రెడ్డి, ప్రొఫెసర్ రాంచంద్రం మంగళవారం ప్రకటించారు. తిరిగి ఈ నెల 17వ తేదీ నుంచి పరీక్షలను నిర్వహించనున్నట్లు వారు ఈ సందర్భంగా వెల్లడించారు. సిలబస్ పూర్తిగాకుండానే పరీక్షలను ఎలా నిర్వహిస్తారని అభ్యంతరం తెలుపుతూ కేయూలో వీసీ చాంబర్ ఎదుట పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం నాయకులు, పలువురు విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో కేయూ వీసీ ప్రొఫెసర్ సాయన్న, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పురుషోత్తం కలిసి పరీక్షల నియంత్రణాధికారులతో, డీన్, విభాగాధిపతులతో సమావేశం నిర్వహించారు. అనంతరం పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు వారు ప్రకటించారు. తిరిగి పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలను ఈ నెల 17, 19, 22, 24, 27, 29 తేదీల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 వరకు నిర్వహించనున్నట్లు వారు ప్రకటించారు.

రైతులకు మెరుగైన సేవలు అందించాలి



మార్కెట్ చైర్మన్ ధర్మరాజు, కార్యదర్శి నిర్మలకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిబ్బంది

మార్కెట్ చైర్మన్ కొంపెల్లి ధర్మరాజు

కాశీబుగ్గ, జనవరి 02: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు వ్యవసాయ ఉత్పత్తులతో వచ్చే రైతులకు మెరుగైన సేవలు అందించే బాధ్యత అందరిపై ఉందని మార్కెట్ చైర్మన్ కొంపెల్లి ధర్మరాజు అన్నారు. మంగళవారం మార్కెట్ ప్రధాన కార్యాలయంలో చైర్మన్ కొంపెల్లి ధర్మరాజుతోపాటు కార్యదర్శి పోలెపాక నిర్మల కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో మార్కెట్ కమిటీ సిబ్బంది క్రమశిక్షణతో విధులను నిర్వహించాలని కోరారు. సమష్టిగా పని చేసి ఆదర్శంగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో గ్రేడ్-1 కార్యదర్శి సుచిత్ర, గ్రేడ్-2 కార్యదర్శులు పాల జగన్‌మోహన్, చింతలపల్లి రామ్మోహన్‌రెడ్డి, అసిస్టెంట్ సెక్రటరీలు ఓని కుమారస్వామి, బియాబాని, వేముల వెంకటేశ్వర్లుగౌడ్, కనఖశేకర్, వద్దిరాజు సృజన్‌బాబు, సుపర్‌వైజర్లు దేశబోయిన శ్రీధర్, రాజేందర్, లాషరీఫ్, వెంకన్ననాయక్, శ్రీనివాస్, చక్ర బహూదూర్, జన్ను భాస్కర్, లక్ష్మీనారాయణ, రమేశ్ యాదవ్, వినయ్‌కాంత్, శివకుమార్, సాంబరాజు శివానందం, రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

5 నుంచి 'వాగ్దేవి'లో జాతీయస్థాయి విద్యార్థి సదస్సు

ఖిలావరంగల్, జనవరి 02: ఖిలావరంగల్ మండలం బొల్లికుంటలోని వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో 5 నుంచి మూడు రోజులపాటు జాతీయస్థాయి విద్యార్థి సద స్సును నిర్వహిస్తునట్లు సొసైటీ హైదరాబాద్ విభాగం చైర్మన్ పీ బాలప్రసాద్ ఒక ప్ర కటనలో తెలిపారు. ఐఈఈఈ, కంప్యూటర్ సొసైటీ ఆధ్వర్యంలో 'డిమిస్టిఫైయింగ్ ఏ-1 అండ్ బ్లాక్‌చైన్' అనే అంశంపై సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 7995924027లో సంప్రదించాలని ఆయన తెలిపారు.

'దవాఖానలో వసతులు కల్పించాలి'

వరంగల్ చౌరస్తా, జనవరి 02: వరంగల్ గిర్మాజీపేటలోని చందాకాంతయ్య మెమోరియల్ మహిళా వైద్యశాలలో మౌలిక వసతులు కల్పించాలని కాంగ్రెస్ అర్బన్ మహిళా అధ్యక్షురాలు పోశాల పద్మ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం కాంగ్రెస్ నాయకులు దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఆర్ఎంవో శివకుమార్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన భవన నిర్మాణం త్వరగా పూర్తి చేసి 100 పడకల నుంచి 200కు పెంచాలని కోరారు. కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకున్న వారికి జాప్యం లేకుండా నగదు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కరాటే ప్రభాకర్, ప్రవీణ్, కృష్ణ, లింగమూర్తి పాల్గొన్నారు.



సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నలుగురు రౌడీషీటర్ల బైండోవర్

వరంగల్ చౌరస్తా, జనవరి 02: వరంగల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్ ఉప ఎన్నిక సందర్భంగా నలుగురు రౌడీషీటర్లను బైండోవర్ చేశారు. ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఇంతేజార్‌గంజ్ సీఐ ఆదేశాలతో ఎండీ జానీ, ఆల్ల సుధాకర్, ఎండీ ఇబ్రహీం, గంధం రవి అనే నలుగురు రౌడీషీటర్లకు మంగళవారం ఠాణాలో కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం వరంగల్ తాహసీల్దార్ రాజేశ్ ఎదుట వారిని బైండోవర్ చేసినట్లు ఇంతేజార్‌గంజ్ ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

వాసవీ క్లబ్ కమిటీ ప్రమాణ స్వీకారం

వరంగల్ చౌరస్తా, జనవరి 02: వరంగల్ వాసవీక్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని పిన్నావారివీధిలోని వాసవీ భవన్‌లో మంగళవారం నిర్వహించారు. వాసవీక్లబ్ గవర్నర్ గుండా ప్రకాశ్‌రావు నూతన కమిటీ అధ్యక్షుడు మానేపల్లి సుధాకర్, కార్యదర్శి తాటికొండ సత్యనారాయణ, ట్రెజరర్ అయిత గోపీనా థ్, కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈసందర్భంగా నూతన వాసవీ క్లబ్ అభ్యుదయ శాఖను ప్రారంభించారు. అభ్యుదయ శాఖకు అధ్యక్షుడిగా పల్లెల వి ద్యాసాగర్, కార్యదర్శిగా తల్లాడి వెంకన్న, కోశాధికారిగా లికినేపల్లి రాకేశ్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జిల్లా వాసవీక్లబ్ గవర్నర్ గుండా ప్రకాశ్‌రావు వాసవీ ఫౌండేషన్‌కు ఐదు లక్షల రూపాయల విరాళాన్ని అందించినందుకుగాను ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు నూలి వెంకటరమణమూర్తి, రీజినల్ చైర్మన్ టీ వాసుదేవులు, కాబినేట్ కార్యదర్శి రవ్వా గీత, ట్రెజరర్ సీతారాం, అసిస్టెంట్ గవర్నర్ విజయకుమార్, తోట నర్సయ్యలింగం, అం చూరి శ్రీనివాస్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

ప్రభుత్వ పాఠశాలకు బీరువాల అందజేత

కరీమాబాద్, డిసెంబర్ 02: రంగశాయిపేట ప్రభుత్వ పాఠశాలకు చిన్నారి రియాన్ జన్మదినాన్ని పు రస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు సోమవా రం బీరువాలను అందజేశారు. ఇదే పాఠశాలలో పనిచేస్తున్న సుదర్శన్, సురేఖ మనుమడు రియాన్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈకార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో హెచ్ఎం నర్సింహారెడ్డి, భిక్షపతి, బక్కి బుచ్చయ్య, జక్కం దామోదర్, మండల నర్సింహరాములు, వెంకటేశ్వర్లు, నరేంద్రస్వామి, ల క్ష్మణ్, సుధాకర్‌రావు, సంజీవ, వేణు, కిరణ్‌కుమార్, ఉపేందర్, కృష్ణమోహన్, శార్వాణి, శ్రీవాణి, లావ ణ్య, సరిత, సావిత్రి, జ్యోతి, పరమేశ్వర్, శారదాదేవి, వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలకు బీరువాలను అందజేస్తున్న రియాన్ కుటుంబ సభ్యులు



ఎన్ఎస్ఎస్ వలంటీర్లను అభినందిస్తున్న మర్రి యాదవరెడ్డి

సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి

ఖిలావరంగల్, జనవరి 02: ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సేవా దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలని కుడా చెర్మన్ మర్రి యాదవరెడ్డి అన్నారు. మంగళవారం ఖిలా వరంగల్ లోని ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఆర్ డిగ్రీ, పీజీ కాలేజ్ ఫర్ ఉమెన్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా చేసే వారికి సమాజంలో ఎప్పుడూ ఆదర్శవంతంగా జీవిస్తారన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బీ సీతారాంరెడ్డి, కార్పొరేటర్ బైరబోయిన దామోదర్‌యాదవ్, ఆరెల్లి బుచ్చయ్య, ఆర్యబాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎల్ వెంకట్రాంరెడ్డి, పిన్నింటి ప్రకాశ్‌రావు, ఉపాధ్యాయులు పూర్ణచందర్, సత్యం, ప్రసాద్, రవీందర్, ప్రోగ్రాం ఆఫీసర్ కే రవీందర్, కళా శాల సిబ్బంది పాల్గొన్నారు.



మేయర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మెట్టు శ్రీనివాస్

మేయర్‌కు శుభాకాంక్షలు

ఖిలావరంగల్, జనవరి 02: శివనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో మహానగర పాలకసంస్థ మేయర్ నన్నపునేని నరేందర్‌ను మంగళవారం పులువురు టీఆర్ఎస్ నాయకులు, అధికారులు కలిశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎ స్ రాష్ట్ర కార్యదర్శి మెట్టు శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ కొప్పుల శ్రీనివాస్, లెనిన్‌నగర్ అధ్యక్షుడు బోగి సురేశ్, సోమిశెట్టి ప్రవీణ్, కార్యదర్శి సీహెచ్ కమలాకర్ పాల్గొన్నారు.

వరంగల్ డివిజన్ వాణిజ్య పన్నులశాఖ ఇన్‌చార్జి మేనేజర్‌గా పుష్పలత

కరీమాబాద్, జనవరి 02: వరంగల్ డివిజన్ వాణిజ్య పన్నులశాఖ కార్యాలయ ఇన్‌చార్జి మేనేజర్‌గా పుష్పలతకు అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈమేరకు సోమవారం ఆమె విధుల్లో చేరారు. మేనేజర్ జనార్దన్‌రావు బదిలీ అయిన నేపథ్యంలో నూతన మేనేజర్ వచ్చే వరకు రామన్నపేట సర్కిల్ డీసీటీవో పుష్పలత ఇన్‌చార్జిగా వ్యవహరించనున్నారు. వారం రోజుల్లో నూతన మేనేజర్ రానున్నట్లు సమాచారం.

బుద్ధుడి బోధనలు ఆచరణీయం

కరీమాబాద్, డిసెంబర్ 02: బుద్ధుడి బోధనలు ఆచరణీయమని బుద్ధిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి బొమ్మల్ల కట్టయ్య అన్నారు. సోమవారం కరీమాబాద్‌లోని అంబేద్కర్ భవన్‌లో బొమ్మల్ల అంబేద్కర్ అధ్యక్షతన బుద్ధ వందన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కట్టయ్య మాట్లాడుతూ బహుజనులను ఆకర్షించేది బుద్ధిజమన్నారు. అనంతరం బుద్ధుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎనమల్ల చేరాలు, తరాల సందీప్, ఎరుకల మహేందర్, మొండయ్య, జక్కుల రాజు, సిద్దార్థ, గోకారపు మోహన్, నీలం రాజు, సుధాకర్, న రేశ్, ప్రసాద్, హరీష్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



బుద్ధుడికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

డివిజన్‌ను ప్రథమ స్థానంలో నిలపాలి

స్టాండింగ్ కమిటీ మెంబర్ బయ్యా స్వా మి

కాశీబుగ్గ, జనవరి 02: గ్రేటర్ పరిధిలోని 14వ డివిజన్‌ను పారిశుధ్య పనుల్లో మొదటిస్థానంలో నిలిపేలా కార్మికులు కృషి చేయాలని స్టాండింగ్ కమిటీ మెంబర్ బయ్యాస్వామి అన్నారు. మంగళవారం తెల్లవారుజామున తిలక్‌రోడ్డులోని కేవీఎస్ ఫంక్షన్‌హాల్లో తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించి కరపత్రం విడుదల చేశారు. ఈసందర్భంగా బయ్యాస్వామి మాట్లాడుతూ ఈ సంవత్సరం పూర్తిస్థాయిలో డివిజన్‌ను పరిశుభ్రతలో ముందుంచాలని కోరారు. కొండా దంపతుల సహకారంతో డివిజన్‌ను గ్రేటర్ వరంగల్‌లోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బిర్రు శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ ఎండీ యాకూబ్‌పాషా, నాయకురాలు ముష్కే ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మేయర్, ఎమ్మెల్యే తదితరులు

నాయీబ్రాహ్మణుల అభివృద్ధికి కృషి

మేయర్ నన్నపునేని నరేందర్

మట్టెవాడ, జనవరి 02: నాయీబ్రాహ్మణుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మేయర్ నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ ములుగురోడ్ సమీపంలోని వేంకటేశ్వర గార్డెన్‌లో సెలూన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతా ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సెలూన్ అసోషియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న మేయర్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులతో పాటు, టీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

కనకదుర్గ ఆలయంలో పూజలు

మిల్స్‌కాలనీ, జనవరి 02: 9వ డివిజన్ దయానందకాలనీలో గల కనకదుర్గ ఆలయంలో మంగళవారం పౌర్ణమిని పురస్కరించుకొని కాలనీవాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మీసాల ప్రకాశ్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు గంప శ్రవణ్‌కుమార్ అభిషేకం జరిపించారు.

నేడు అన్నదానం

9వ డివిజన్ దయానందకాలనీలో గల కనకదుర్గ ఆలయంలో బుధవారం మహాపడిపూజ, అన్నదానం నిర్వహించనున్నట్లు ఆలయకమిటీ అధ్యక్షుడు మీసాల ప్రకాశ్ తెలిపారు.

రూరల్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫీస్ ఇన్‌చార్జి ఆఫీసర్‌గా మల్లయ్య



పోచమ్మమైదాన్, జనవరి 02: వరంగల్ ములుగు రోడ్డులోని ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్‌లో గల రూరల్ ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయ ఇన్‌చార్జిగా ఎం మల్లయ్యను నియమించారు. ఈ మేరకు ఉన్నతాధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు పనిచేసిన రూరల్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ నిరుపమ తూర్పుగోదావరి జిల్లా కాకినాడకు బదిలీ ఆయ్యారు. దీంతో ఈ స్థానంలో మల్లయ్యను ఇన్‌చార్జిగా నియమించారు. ప్రస్తుతం ఆయన వరంగల్ అర్బన్ జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.



ఐఎంఏ హాల్‌లో డాక్టర్ విశ్వనాథరావుకు నివాళులర్పిస్తున్న వైద్యులు



ఎంజీఎం మెయిన్ గేట్ వద్ద ధర్నా చేస్తున్న వైద్యులు

ఎంసీఐ రద్దుపై ఆందోళన

- ఎన్ఎంసీకి వ్యతిరేకంగా వైద్యుల ర్యాలీ
- ప్రైవేట్ దవాఖానలు బంద్

పోచమ్మమైదాన్, జనవరి 02: నేషనల్ మెడిక ల్ కౌన్సిల్ ఏర్పాటుపై వైద్యులు నిరసన తెలిపారు. కాకతీయ మెడికల్ కళాశాల నుంచి ఎంజీఎం వరకు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఏనాటి నుంచో ఉన్న మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రద్దు చేయడం తగదంటూ ఎంజీఎం వద్ద ధర్నా చేపట్టారు. ఐఎంఏ, గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్, జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వరంలో ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడు తూ కేంద్ర ప్రభు త్వం మెడికల్ కౌన్సిల్ ఇండియా రద్దు చేసి, నేషనల్ మెడికల్ కౌన్సిల్‌లో 20 మంది మెంబర్లకు అవకాశం కల్పించడం, ఇందులో ఐదుగురు డాక్టర్లకు అవకాశం కల్పిస్తూ, మిగిలిన వాటిని రాజకీయ నాయకులకు కేటాయించడం ఎంత వరకు సమంజసమన్నారు. అలాగే ఆయుష్ కోర్సు పూర్తి చేసిన వైద్యులకు ఆరు బ్రిడ్జి కోర్సు ఏర్పాటు చేసి వారిని అల్లోపతిక్ వైద్యులుగా పరిగణించడం తగదన్నారు. ఐ దున్నర సంవత్సరాల పాటు ఎంబీబీఎస్ కోర్సు పూర్తి చేసిన వైద్యులకు ప్రత్యేకంగా పరీక్ష పెట్టి ప్రాక్టీసు చేసుకోవాలనే నిబంధన విధించడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఎం సుధీప్, సెక్రటరీ నల్లా సురేందర్‌రెడ్డి, కోశాధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, వైద్య సంఘాల నాయకులు అశోక్‌రెడ్డి, కస్తూరి ప్రమీల, సాంబశివరావు, విజయచందర్‌రెడ్డి, వైద్యులు బందెల మోహన్‌రావు, తాళ్ల రవి, సంధ్యారాణి, కాళీప్రసాద్‌రావు, నారాయణరెడ్డి, ఆనంద బోక్రె, చంద్రభాను, నర్సింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి, అన్వర్‌మియా, సుధీర్, శ్రీధర్‌రాజు, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రైవేట్ దవాఖానల బంద్

కేంద్ర ప్రభుత్వం మెడికల్ కౌన్సిల్ ఇండియా ర ద్దు చేయడంపై పలు వైద్య సంఘాల ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్‌లోని ప్రైవేట్ దవాఖానలు, క్లినిక్ లు, డయాగ్నస్టిక్ సెంటర్లను బంద్ చేశారు. ఉద యం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వ రకు ఓపీ వైద్య సేవలను నిలిపివేసి, అత్యవసర సే వలకు చికిత్స చేశారు.

విశ్వనాథరావు మృతిపై సంతాపం

నగరానికి చెందిన ప్రజా వైద్యుడు డాక్టర్ విశ్వనాథరావు మృతిపై వైద్యులు సంతాపం వ్యక్తం చేశారు. వరంగల్ ఐఎంఏ హాల్‌లో సమావేశమై సంతాపం ప్రకటించారు. డాక్టర్ విశ్వనాథరావుకు ఐఎంఏతోపాటు కేఎంసీతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

కొత్త లక్ష్యాలతో సాగాలి

వరంగల్, నమస్తేతెలంగాణ: నూతన సంవత్సరంలో అధికారులు కొత్త లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధన కోసం అంకితభావంతో ముందుకు సాగాలని కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి అన్నారు. మంగళవారం కుడా కార్యాలయంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 లో నగరాభివృద్ధిలో కుడా తనదైన శైలిలో ముందుకు పోవాలన్నారు. కార్యక్రమంలో కుడా ప్లానింగ్ అధికారి అజిత్‌రెడ్డి, ఈఈలు భీమ్‌రావు, సత్యనారాయణ, కార్యదర్శి మురళీధర్‌రావు, జేపీవోలు కోటి లింగం ఉద్యోగులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన బల్దియా ఉద్యోగులు

బల్దియా ఉద్యోగులు జిల్లా కలెక్టర్ ఆమ్రపాలిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బల్దియా అడిషనల్ కమిషనర్ నాగేశ్వర్, సూపరింటెండెంట్ ప్రసన్నరాణి, బల్దియా ఉద్యోగ జేఏసీ అధ్యక్షుడు గౌరీశంకర్, ప్రతినిధులు సంతోష్ బృందం కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



కేక్ కట్ చేస్తున్న కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెల్పుతున్న బల్దియా ఉద్యోగులు



అలంకరణలో నాగేంద్రస్వామి

వైభవంగా ఆరుద్రోత్సవం

కరీమాబాద్, డిసెంబర్ 02: ఉర్సులోని శ్రీ వల్లీదేవసేనా సమేత నాగేంద్రస్వామి ఆలయంలో ఆలయ నిర్వహణాధికారి కమల ఆధ్వర్యంలో మంగళవారం ఆరుద్రోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ప్రధాన అర్చకుడు శ్రీ రామశర్మ వేకువజామున నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఆలయంలో ద్వార దర్శనం, మూలవిరాట్‌కు మహాభిషేకం, సంతాన, కుజదోష, నాగదోష, రాహుకేతు పూజలను నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు.





నాగేంద్రస్వామి ఆలయం, కాశీవిశ్వేశ్వరాలయంలో ఉత్తర ద్వారం వద్ద భక్తుల పూజలు

బొమ్మలగుడిలో..

కరీమాబాద్ శ్రీకాశీవిశ్వేశ్వర ఆలయం (బొమ్మలగుడి)లో ప్రధాన అర్చకుడు శివపురం రామలింగ ఆరాధ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కాశీ విశ్వేశ్వరాలయంలో అర్ధద్వార దర్శనం

వరంగల్ చౌరస్తా: వరంగల్ స్టేషన్‌రోడ్‌లోని శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం మాఘ శుద్ధ పౌర్ణమి, ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని స్వామివారికి క్షీరాభిషేకం, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. అనంతరం అర్ధద్వార దర్శనాన్ని నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ జారతి అరుణ, రమేశ్ దంపతులు, సునీత, సత్యనారాయణశర్మ, జగన్‌మోహన్‌శర్మ, శివకుమార్, సుదర్శన్ పాల్గొన్నారు.

భోగేశ్వరాలయంలో..

మట్టెవాడ: మట్టెవాడలోని భోగేశ్వరాలయంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆల య అర్చకుడు తనుగుల అనిల్‌శర్మ ఆధ్వర్యంలో మంగళవారం స్వామివారికి ఉదయం సుప్రభాతసేవ, అభిషేకం నిర్వహించి అనంతరం ఉత్సవమూర్తులను ఉత్తరముఖంగా ఉంచి పూజలు చేశారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ ఈవో దేవులపల్లి సదానందం ఏర్పాట్లు పర్యవేక్షించారు.



న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేస్తున్న కలెక్టర్ ఆమ్రపాలి



హాజరైన అధికారులు

కలెక్టరేట్‌లో 'నూతన' వేడుకలు

అర్బన్ కలెక్టరేట్, జనవరి 02: వరంగల్ అర్బన్ కలెక్టరేట్‌లో మంగళవారం ఉదయం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. వరంగల్ అర్బన్ జిల్లా, రూరల్ జిల్లాల అధికారులు, సిబ్బంది, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ఆమ్రపాలి కాట వేడుకల్లో పాల్గొన్న వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతేడాది వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు జిల్లా అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసి మంచి పేరు తెచ్చారన్నారు. అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం కూడా రాష్ట్రవ్యాప్తంగా జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచేందుకు కృషి చేయాలన్నారు. కలెక్టర్‌కు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ఉద్యోగ సంఘాల నాయకులు వచ్చి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టీఎన్‌జీవో ఆధ్వర్యంలో రూపొందించిన 20 కిలోల కేక్‌ను కూడా కలెక్టర్ కట్ చేశారు. ఈ వేడుకల్లో రూరల్ జిల్లా జాయింట్ కలెక్టర్ హరిత, జిల్లా రెవెన్యూ అధికారి కే శోభ, కలెక్టరేట్ ఏవో సత్యపాల్‌రెడ్డి, ఐ అండ్ పీఆర్ డీడీ డీఎస్ జగన్, జిల్లా సంక్షేమాధికారి ఈ శైలజకుమారి, లక్ష్మీకాంతరెడ్డి, డీసీఎస్‌వో ఎన్ విజయలక్ష్మి, ట్రెజరీ డీడీ జీ రాజు, రూరల్ జల్లా డీటీవో శ్రీనివాస్‌కుమార్, సూపరింటెండెంట్ కే శ్రీనివాస్, ఆర్డీవోలు వెంకారెడ్డి, మహేందర్‌జీ, రవి, హన్మకొండ తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఖాదీ ఇండస్ట్రీ ఏడీ సంతోష్, కలెక్టరేట్ కార్యాలయ సూపరింటెండెంట్లు, ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయాకులు టీ రాజేశ్‌కుమార్‌గౌడ్, ఏ జగన్‌మోహన్‌రావు, జీ రాజ్‌కుమార్, రత్నవీరాచారి, మురళీధర్‌రెడ్డి, ఫణికుమార్, రత్నాకర్‌రెడ్డి, రాంకిషన్, పుల్లూరి వేణుగోపాల్, కత్తి రమేశ్, హసనొద్దీన్, ఈగ వెంకటేశ్వర్లు, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, నాల్గవ తరగతి ఉద్యోగులు సంఘం నాయకులతోపాటు జర్నలిస్టులు అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు పలువురి శుభాకాంక్షలు

నూతన సంవత్సరాన్ని పునస్కరించుకొని జిల్లా కలెక్టర్ అమ్రపాలికాటకు ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రముఖులు, జిల్లా వాసులు, జర్నలిస్టులు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

హన్మకొండలోని అమ్మ వృద్ధాశ్రమంలో జిల్లా పౌరసంబంధాల శాఖ ఉప సంచాలకులు డీఎస్ జగన్ స్వీట్లు పంపిణీ చేశారు. నూతన సంవత్సర్నా పురస్కరించుకొని మంగళవారం జిల్లా టూరిజం అధికారి శివాజితో కలిసి ఆశ్రమానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు.

కొత్త ఏడాదిలో శుభం కలగాలి

భీమారం: నూతన సంవత్సరం-2018లో అందరికీ శుభం కలగాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ ఆకాంక్షించారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని నగరంలోని ఎమ్మెల్యే రమేశ్ స్వగృహంలో మంగళవారం టీఆర్‌ఎస్ నాయకులు కలిసి పుష్పగుచ్ఛాలను అందచేస్తూ శుభాకాంక్షలు తెలపారు. 55వ డివిజన్ టీఆర్‌ఎస్ నాయకులు లింగపెల్లి నేతాజీ, విరుకుల్ల శ్రీనివాస్, రమేశ్, కుమ్మరి సుభాష్, ఇమ్మడి మధుసూదన్, రాంరెడ్డి, ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే రమేశ్‌ను కలసి న్యూఇయర్ శుభాకాంక్షాలు తెలిపారు.

సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన 'బండా'

న్యూశాయంపేట: సీఎం కేసీఆర్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో టీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ముదిరాజ్ అధ్యక్షుడు డాక్టర్ బండా ప్రకాశ్ మంగళవారం కలిసి నూతన సంవత్సర శుభాకంక్షలు తెలిపారు. ముదిరాజ్‌ల సంక్షేమం కోసం సీఎం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. త్వరలో ముదిరాజ్‌ల కోసం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.





ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం ఇస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు, సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న బండా ప్రకాశ్



ర్యాంకుల సాధించిన విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

ఎల్టాలో తేజస్వీ విద్యార్థుల ప్రతిభ

నయీంనగర్, జనవరి02: ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ నిర్వహించిన ఇంగ్లిష్ ప్రొఫిషియన్సీ టెస్ట్, జనరల్ నాలెడ్జ్ పరీక్షల్లో తేజస్వీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ఆ విద్యాసంస్థల చైర్మన్ జెన్నారెడ్డి తెలిపారు. జీ సోహన్ ఆరో తరగతి, పీ రిషిత్‌పటేల్ (7వ), డీ సాయి శ్రీజ (5వ), జే సిద్ధార్థ్‌రాథోడ్ (6వ) టీ సుదీక్ష (9)రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. అయేషా సిద్దిఖీ(8వ), బీ హుల్ (10వ), యూ అశీష్‌రాణా (8వ), రాష్ట్ర స్థాయి రెండోవ ర్యాంకులు, ధనిశ్, మన్విత, ఆర్ సాయిరాజ్ తృతీయ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను, కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు.

పీఆర్టీయూ క్యాలెండర్ అవిష్కరణ

భీమారం, జనవరి02: పీఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను హన్మకొండ ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈవో వీరభద్రనాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దేవిరెడ్డి మాలకొండారెడ్డి అవిష్కరించారు. కార్యక్రమంలో హన్మ కొండ మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు పొన్నాల రాజయ్య, ప్రధాన కార్యదర్శి రాయబారపు రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణాచారి, కార్యదర్శి జనార్ధన్‌రెడ్డి, రఘోత్తం రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, వెంకట్‌రెడ్డి, పద్మజ, దయాసాగర్ పాల్గొన్నారు.

సిద్ధేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



పూల అలంకరణలో సిద్ధేశ్వరుడు

న్యూశాయంపేట, జనవరి02: హన్మకొండ పద్మాకాలనీలోని ప్రసిద్ధ స్వయంభూ సిద్ధేశ్వర దేవాలయంలో మంగళవారం ఆరుద్ర నక్షత్రం పౌర్ణమి సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ, 10 గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించి ఐదు రకాల పూలతో పుష్పాభిషేకం నిర్వహించినట్లు ప్రధానార్చకులు సిద్ధేశుని రవికుమార్, మధుకుమార్, సురేశ్‌కుమార్ తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న తాళ్ల మల్లేశం

తాళ్ల పద్మావతి కళాశాలలో వర్క్‌షాప్

మడికొండ, జనవరి 02: కాజీపేట శివారులోని తాళ్ల పద్మావతి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం అమెరికాలోని అతి పెద్ద సీఆర్ఎం కంపెనీ సేల్స్‌ఫోర్స్ ఆధ్వర్యంలో టాస్క్ సౌజన్యంతో సేల్స్‌ఫోర్స్ ఎసెన్షియల్ వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సేల్స్‌ఫోర్స్ థర్డ్ పార్టీ కోనిక్స్ స్టూడెంట్ ట్రైనర్ రాజేశ్ మాట్లాడుతూ ఈ శిక్షణతో సేల్స్‌ఫోర్స్‌లోని వివిధ మాడ్యూల్స్‌ని నేర్చుకోవడానికి మంచి అవకాశం అన్నారు. దీని ద్వారా కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉద్యోగావకాశాలు మెరుగుపడుతాయన్నారు. కళాశాల చైర్మన్ తాళ్ల మల్లేశం మాట్లాడుతూ ఇలాంటి అవకాశాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు తాళ్ల వంశీ, తాళ్ల చైతన్య, ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్మయి, డీన్ డాక్టర్ వెంకటనారాయణ, టీపీవోలు పాల్గొన్నారు.

ఐదుగురు రౌడీషీటర్ల బైండోవర్

సుబేదారి, జనవరి 02: 44వ డివిజన్ ఉపఎన్నిక సందర్భంగా సుబే దారి పోలీసుస్టేషన్ పరిధిలోని రౌడీషిటర్లను ముందస్తుగా పోలీసులు బైండోవర్ చేశారు. వడ్డేపల్లి చర్చివద్ద అనుమానాస్పదంగా కనిపించిన రౌడీషీటర్లు ఎండీ ఫైయిమ్, ఎండీ ఆరీఫ్, తాళ్లపెల్లి పెద్ద సునీల్, మను పటి బాలరాజు, బొంగు చేరాలును అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

షెడ్యూల్ కులాల హక్కుల సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉప్పలయ్య



న్యూశాయంపేట, జనవరి02: తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల హక్కుల సాధికారత సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కోడెపాక ఉప్పలయ్య ను నియమించినట్లు అధ్యక్షుడు కోలెపాక సారయ్య తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన సంస్థ పెద్దలకు ఉప్పలయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామస్వామి, జిల్లా కమిటీ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

టీపీసీసీ చీఫ్ ఉత్తమ్‌తో జిల్లా నేతల భేటీ

రెడ్డికాలనీ, జనవరి02: హైదరాబాద్ గాంధీభవన్‌లో మంగళవారం జరిగిన టీపీసీసీ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌తో పాటు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ బలోపేతం, నేతల పనితీరును అడిగి తెలుసుకున్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించినట్లు తెలిసింది. గ్రేటర్ వరంగల్ సిటీ ప్రెసిడెంట్ కట్ల శ్రీనివాసరావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నమిండ్ల శ్రీనివాస్, గ్రేటర్ వరంగల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి, బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పొలమారి విజయ్ , తదితరులు పాల్గొన్నారు.

సీపీని కలిసిన హోంగార్డ్స్ నాయకులు

నయీంనగర్, జనవరి02: పోలీస్ కమిషనర్ జీ సుధీర్‌బాబును ఓరుగల్లు హోంగార్డ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మంగళవారం కమిషనరేట్‌లో మర్యాదపూర్వరంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీకి పండ్లు, పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకంక్షలు తెలిపారు. మడికొండలోని సర్వే నంబర్ 1296లో కేటాయించిన స్థలాల్లో డబుల్ బెడ్ రూమ్‌ల నిర్మాణానికి కృషి చేయాలని సీపీని కోరగా, ఆయన సానుకూలంగా స్పందిచినట్లు హోంగార్డ్స్ తెలిపారు. సీపీని కలిసిన వారిలో హోంగార్డ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిండ్ల తిరుపతి, ఉపాధ్యక్షుడు కందుకూరి శ్రీను, జాయింట్ ట్రెజరరీ రాజయ్య, రాజిరెడ్డి, నల్లా కృపాకర్, రహీమ్, తదితరులు పాల్గొన్నారు.



సీపీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న హోంగార్డ్స్

హమారా వరంగల్

పాత స్టాక్.. కొత్త ధర

- పెరిగిన మద్యం ధరలు డిసెంబర్ 27 నుంచి అమల్లోకి
- పాత సరుకులను కొత్త రేట్లకు అమ్ముతున్న వైనం
- దండుకుంటున్న యజమానులు
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారులు

సుబేదారి, జనవరి 02: మద్యం దుకాణాల యాజమానులకు కలిసి వచ్చింది. పెరిగిన కొత్త ధరలను తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంతో లైసెన్స్‌దారులు అందిన కాడికి దండుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారం రోజుల క్రితం మద్యం ధరలను పెంచిన విషయం తెలిసిందే. దీన్ని ఆదునుగా చేసుకొని జిల్లాలోని కొంత మంది వైన్స్ షాప్ ఓనర్లు తమదైన రూట్‌లో వ్యాపారం చేస్తున్నారు. పెరిగిన కొత్త ధరలకు 27వ తేదీ కంటే ముందుగా ఐఎంఎల్ డిపో నుంచి తెచ్చుకున్న పాత సరుకును కొత్త ధరలకు విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. జిల్లాలోని నాలుగు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలోని ఖిలావరంగల్, వరంగల్ అర్బన్, కాజీపేట, హన్మకొండలో 59 మద్యం దుకాణాలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా వరంగల్ నగరంలో ఉన్నాయి. మూడు నెలల క్రితమే రాష్ట్ర ప్రభుత్వం కొత్త మద్యం పాలసీ ఉత్తర్వులు జారీ చేసి టెండర్లు నిర్వహించింది. ఇది జరిగిన మూడు నెలల వ్యవధిలో ప్రభుత్వం బీర్‌కు మినహాయిస్తూ అన్ని రకాల విస్కీపై ధరలను పెంచింది. దీంతె కొందరు లెసెన్స్‌దారులు కాసులకు కక్కుర్తి పడి అడ్డదారి తొక్కుతున్నారు. మద్యంప్రియుల నుంచి అధిక డబ్బులు దండుకుంటున్నారు.

పాత సరుకులు.. కొత్త రేట్లు

పెరిగిన ధరలు 27వ తేదీ నుంచి అమల్లోకి వచ్చాయి. అయితే లైసెన్స్‌దారులు షాపులో ముందే నిలువ చేసుకున్న



అన్ని రకాల బ్రాండ్ల స్టాక్‌ను కొత్త ధరలకు విక్రయిస్తున్నట్లు అక్కడక్కడా వెలుగుచూశాయి. నగరంలోని పోచమ్మమైదాన్, వరంగల్ చౌరస్తా, ఖమ్మం రోడ్డు, భీమారం, వరంగల్ నగర శివారు, రూరల్ ప్రాంతాల్లో ఉన్న దుకాణాల యజమానులు నిలువ ఉన్న పాత స్టాక్‌ను ఇస్టానుసారంగా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. కొత్తగా వచ్చే బాటిళ్ల ధర ఎంత అనేది ఇంకా లేబుల్ ఎమ్మార్పీ ప్రింట్ కాకపోవడంతో డిపోల నుంచి వచ్చే కొత్త సరుకును బార్‌కోడ్‌తో గుర్తుపట్టగలరు. ఇది ఎక్సైజ్ అధికారులకు మాత్రమే సాధ్యం. మద్యంప్రియులకు పెద్దగా తెలవకపోవడంతో మద్యం లైసెన్స్‌దారులు పాత సరుకును కొత్త ధరలకు విక్రయించుకునే అవకాశం ఉంది.

కఠిన చర్యలు తీసుకుంటాం

పెరిగిన కొత్త ధరలు 27వ తేదీ నుంచి అమల్లోకి వచ్చాయి. జిల్లాలో ఎక్కడైనా నిలువ ఉన్న పాత స్టాక్‌ను కొత్త ధరలకు విక్రయిస్తే ఫిర్యాదు చేయవచ్చు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే లైసెన్స్‌దారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. జిల్లా అధికారి (సూపరింటెండెంట్) 9440902648, హన్మకొండ 9440902652, కాజీపేట 9440902653, వరంగల్ అర్బన్ 94409 02650, ఖిలావరంగల్ 9440902651కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.

– బాలస్వామి, ఎక్సైజ్ సూపరింటెండెంట్



వీసీ చాంబర్ ఎదుట బైఠాయించిన విద్యార్థులు

పరీక్షలు వాయిదా వేయాలని ఆందోళన

హన్మకొండ, నమస్తేతెలంగాణ: కాకతీయ యూనివర్సిటీ పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ వీసీ చాంబర్ ఎదుట విద్యార్థి సంఘాలు బైఠాయించాయి. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ యూనివర్సిటీ, అనుబంధ కళాశాలలో పీజీ మొదటి సంవత్సరం విద్యార్థులకు 45 శాతం సిలబస్ కూడా పూర్తి కాలేదని అన్నారు. కొన్ని కళాశాలల్లో ఇంటర్నల్స్ సైతం పూర్తి కాలేదని అన్నారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు వెంకట్‌రెడ్డి, కేయూ ఇన్‌చార్జి సూత్రపు అనిల్, సంపత్, ఉపేందర్, రంజిత్, సాయి, సౌజన్య, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



శ్రీలతకు డాక్టరేట్

హన్మకొండ, నమస్తేతెలంగాణ: కాకతీయ యూనివర్సిటీ లా విభాగం పరిశోధకురాలు ఏ శ్రీలతకు డాక్టరేట్‌ను ప్రకటించినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొ. ఎస్ మహేందర్‌రెడ్డి తెలిపారు. ప్రొ. ఎంవీ రంగారావు పర్యవేక్షణలో 'ఇంప్లిమెంటేషన్ ఆఫ్ లేబర్ వెల్ఫేర్ లెజిస్లేషన్స్: ఏ స్టడీ విత్ స్పెషల్ రెఫరెన్స్ టు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కరీంనగర్' అనే పరిశోధక సిద్ధాంత గ్రంథానికి గాను డాక్టరేట్‌ను ప్రకటించినట్లు వివరించారు.

యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించాలి

హన్మకొండ, నమస్తేతెలంగాణ: యూనివర్సిటీల్లోని సమస్యలను పరిష్కరించాలని విద్యార్థి సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. కాకతీయ యూనివర్సిటీలోని దూర విద్య కేంద్రం ఆవరణలో మంగళవారం ఉద్యోగ సాధన సభ జరిగింది. ఈ సమావేశంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొ. ఖాసీం, తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. ఈ సభలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి విజయ్‌కుమార్, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అనిల్, పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి అన్వేష్, ఏఐఎఫ్‌డీవై కార్యదర్శి రవి, ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి శివరామకృష్ణ, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి రమేశ్, ఏబీఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు నవీద్, పీడీఎస్‌యూ కార్యదర్శి రాము, టీవైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ట్రెస్సా నాయకులు

అర్బన్ కలెక్టరేట్, జనవరి 02: నూతన సంవత్సరం సందర్భంగా వరంగల్ జిల్లా ట్రెస్సా నాయకులు మంగళవారం కలెక్టర్ ఆమ్రపాలి కాటను కలిశారు. కలెక్టరేట్‌లోని ఆమె చాంబర్‌లో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ట్రెస్సా నాయకులు జీ రాజ్‌కుమార్, శ్రవణ్‌కుమార్, రియాజొద్దీన్, ఎక్బాల్, అనిల్, సీహెచ్ రాజు, ఫణికుమార్, విజయలక్ష్మి, జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్‌లో ఆర్యభట్ట విద్యార్థికి వెండి పతకం

హన్మకొండ, నమస్తేతెలంగాణ: తెలంగాణ అంతర్ జిల్లాల స్విమ్మింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో హన్మకొండ కేఎల్ఎన్‌రెడ్డి కాలనీలోని ఆర్యభట్ట హైస్కూల్ విద్యార్థి వెండి పతకం సాధించినట్లు కరస్పాండెంట్ నరేష్‌చంద్ర భారత్, ప్రిన్సిపాల్ సరళాదేవి తెలిపారు. గత నెల 29, 30 తేదీల్లో జరిగిన పోటీల్లో పదోతరగతి విద్యార్థి ఎస్ వినయ్ 400 మీటర్ల మెడ్లీ రిలేను 5నిమిషాల 28 సెకన్లలో చేరుకొని వెండి పతకాన్ని సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వినయ్‌ను కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.



సర్టిఫికెట్‌ను అందజేస్తున్న కరస్పాండెంట్



ఆర్డీవోకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రెడ్‌క్రాస్ సంస్థ సభ్యులు

రెడ్‌క్రాస్‌ను సందర్శించిన ఆర్డీవో

అర్బన్ కలెక్టరేట్, జనవరి 02: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ పదవికి బుధవారం ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల అధికారి, వరంగల్ ఆర్డీవో వెంకారెడ్డి, హన్మకొండ తహసీల్దార్ కిరణ్‌ప్రకాశ్‌తో కలిసి మంగళవారం రెడ్‌క్రాస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు సొసైటీ సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన రెడ్‌క్రాస్ భవనం, తలసేమియా సెంటర్‌ను పరిశీలించారు. ఎన్నికలు నిర్వహించనున్న పదవులకు సంబంధించి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఆర్డీవో వెంట రెడ్‌క్రాస్ సొసైటీ కోశాధికారి ఎం నాగయ్య, మేనేజింగ్ కమిటీ సభ్యులు ఈవీ శ్రీనివాసరావు, డాక్టర్ విజయలక్ష్మి, పెద్ది వెంకటనారాయణగౌడ్, మేనేజర్ ఎం రవీందర్‌రావు, మురాద్, హన్మకొండ ఆర్ఐ ప్రణయ్ తదితరులున్నారు.

కేయూలో బోధనేతర ఉద్యోగ సంఘాల నిరసన

హన్మకొండ, నమస్తే తెలంగాణ: సమస్యల పరిష్కారం కోసం కాకతీయ యూనివర్సిటీ బోధనేతర ఉద్యోగ సంఘాలు కేయూ వీసీ చాంబర్‌లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ వీసీ ప్రొ. ఆర్ సాయన్న సమస్యలను పరిష్కరిస్తామని 30వ తేదీ వరకు గడువును విధించారన్నారు. మిగిలిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.



వీసీతో మాట్లాడుతున్న బోధనేతర ఉద్యోగ సంఘాల నాయకులు

నా పరిధిలోని సమస్యలను పరిష్కరించా

– ప్రొ. ఆర్ సాయన్న, కేయూ వీసీ

కేయూ బోధనేతర ఉద్యోగ సంఘాల సమస్యలను నా పరిధిలో ఉన్న వాటిని పరిష్కరించా. మిగిలిన సమస్యలు ఈసీ సమావేశంలో పెట్టి అనుమతి తీసుకోవాల్సి ఉంది. నా పరిధిలో కేవలం రూ.5లక్షల బడ్జెట్ వరకు మాత్రమే ఉంటుంది. దాన్ని దృష్టిలో పెట్టుకుని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించా. మిగిలిన సమస్యలను ఈసీ సమావేశంలో మాట్లాడితే కానీ ఏమీ చెప్పలేని పరిస్థితి ఉంది. ఉద్యోగులు అర్థం చేసుకోవాలి.



మాట్లాడుతున్న మున్సిపల్ అడిషనల్ కమిషనర్



పాల్గొన్న అధికారులు, ఆయా కాలనీల వాసులు

'స్వచ్ఛ సర్వేక్షన్' ర్యాంకును మెరుగుపర్చుకుందాం

- సమష్టిగా కృషి చేద్దాం
- వరంగల్ మున్సిపల్ అధికారులు, కాలనీల సంక్షేమ సంఘాలు

అర్బన్ కలెక్టరేట్, జనవరి 02: స్వచ్ఛ సర్వేక్షన్–2018లో నగర ర్యాంకును మెరుగు పరుచుకుందామని, అందుకు అందరం సమష్టిగా కృషి చేద్దామని వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, నగర కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు నిర్ణయం తీసుకున్నారు. వరంగల్ అర్బన్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్వచ్ఛ సర్వేక్షన్–2018 పై నగర కాలనీ సంక్షేమ సంఘాలు, హోటల్ యజమానులు, ఆస్పత్రులు, మార్కెట్ల నిర్వాహకులకు మున్సిపల్ అధికారులు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అడిషనల్ కమిషనర్ నాగేశ్వర్ మాట్లాడుతూ మన నగరాన్ని మన ఆరోగ్యం కోసం పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అన్నారు. అందుకు ఒకరికొకరు సహకరించుకొని స్వచ్ఛ సర్వేక్షన్–2018లో పాల్గొనాలని ఆయన కోరారు. అనంతరం మున్సిపల్ ఆరోగ్య అధికారి రాజిరెడ్డి మాట్లాడుతూ చెత్త సేకరణ, కాలువల్లో పూడికతీత నిరంతర ప్రక్రియ అన్నారు. దీంతో సమస్యల పరిష్కారానికిగాను త్వరలో సర్కిల్ వారీగా కాలనీవాసులతో సమావేశం నిర్వహిస్తామన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. అలాగే కాలనీలు,రెస్టారెంట్స్, హోటల్స్, ఆస్పత్రులు, మార్కెట్లు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు స్వచ్ఛతా ప్రమాణాలకు తగినట్లుగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ యాప్ డౌన్‌లోడ్ విధానం, దానిలో ఉండే వివరాలను సురేష్ వివరించారు. ఈ యాప్‌లో సానిటేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, పౌరుల ఫీడ్‌బ్యాక్ ఉంటాయని ఆయన తెలిపారు.

మీ సేవ ద్వారా ఎంప్లాయ్‌మెంట్ కార్డులు

మీ సేవ సులభంగా, వేగంగా

కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల మాదిరిగానే జారీ.. నిరుద్యోగులకు తగ్గనున్న వ్యయభారం

పోచమ్మమైదాన్, జనవరి02: ఒకప్పుడు ఎంప్లాయ్‌మెంట్ కార్డు తీసుకోవాలంటే క్యూ కట్టాల్సి వచ్చేది. ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయాలు తెరవక ముందే పొద్దున్నే వెళ్లి తమ పేర్లను నమోదు చేసుకునే వారు. దీంతో వారికి నంబర్ ప్రకారం పిలిచి ఎంప్లాయ్‌మెంట్ కార్డు జారీ ప్రక్రియ ప్రారంభించేవారు. నేడు కార్యాలయాల్లో పరిస్థితి మారిపోతుంది. అందులో ఉద్యోగావకాశాలు అంతగా లేనప్పటికీ ఎంప్లాయ్‌మెంట్ కార్డు తీసి ఉండాలనే నిబంధన చాలావరకు ఉండడంతో కార్యాలయాలకు రాక తప్పడం లేదు. జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయానికి వందలాది కిలోమీటర్ల దూరం నుంచి వ్యయప్రయాసాలకోర్చి రావాల్సి వచ్చేది. అయితే రానురాను పరిస్థితి మారిపోతోంది. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ప్రభుత్వం మార్పులు, చేర్పులు చేయక తప్పడం లేదు. మొదట్లో మ్యానువల్ ఉన్న ఎంప్లాయ్‌మెంట్ కార్డులు కంప్యూటీకరణ దశకు వచ్చాయి. అదే క్రమంలో తెలంగాణ ప్రభుత్వం హయాంలో నిరుద్యోగులకు బాసటగా ఉండేందుకు ఆన్‌లైన్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. తహసీల్దార్ కార్యాలయాల్లో జారీ చేసే కులం, ఆదాయం, నివాసం సర్టిఫికెట్ల మాదిరిగానే ఎంప్లాయ్‌మెంట్ కార్డులను ఇకపై జారీ చేయనున్నారు. మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకుని నేరుగా అక్కడి నుంచే కార్డులను పొందే సదుపాయానికి ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేశారు. తాజాగా దానికి సంబంధించిన నూతన వెబ్‌సైట్‌ను రాష్ట్ర హోం, ఉపాధి కల్పనశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి శుక్రవారం ప్రారంభించారు.

ఈ ఏడాది ప్రారంభం నుంచే..

1959 సంవత్సరంలో ఆరంభమైన ఎంప్లాయ్‌మెంట్ కార్డుల వ్యవస్థ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సి ఉంది. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ ఉద్యోగాల కోసం నిరుద్యోగులకు కాల్‌లెటర్లను సంస్థ ద్వారానే పంపించేవారు. అయితే అందరికీ ఉద్యోగావకాశాలు కల్పించకున్నప్పటికీ సీనియారిటీ ప్రకారం నిరుద్యోగులకు బాసటా నిలిచేది. ఆనాడు తెలంగాణలో జిల్లాకు ఒకటి చొప్పున ఉన్న ఉపాధి కల్పన కార్యాలయాలను పది వరకు ఉండేవి. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం జిల్లాల సంఖ్య పెరగడంతో 31 జిల్లాల్లోనూ ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయాలను ఏర్పాటు చేసింది. దీంతో నిరుద్యోగ అభ్యర్థులకు ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయాల సేవలు దగ్గరయ్యాయి. అదే క్రమంలో ఈ సేవలను నిరుద్యోగులకు మరింత చేరువ చేసే దిశగా ప్రభుత్వం పలు మార్పులను చేపట్టింది. ఆన్‌లైన్ ద్వారానే ఎంప్లాయ్‌మెంట్ కార్డులను పొందే విధంగా వెసులుబాటు కల్పిస్తుండడంతో నిరుద్యోగులకు మరింత చేరువవుతోంది. 2018 నూతన సంవత్సరం ఆరంభం నుంచి ప్రభు త్వం నూతన వరవడికి చుట్టింది.

అంతా ఆన్‌లైన్‌లోనే..



నమూనా ఎంప్లాయ్‌మెంట్ కార్డు

ఇక ఎంప్లాయ్‌మెంట్ కార్డుల రిజిస్ట్రేషన్ కోసం జిల్లా ఉపాధి కల్పన కార్యాలయానికి ఇక వెళ్లనవసరం లేదు. నేరుగా మీ సేవ కేంద్రాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలి. ఆయా జిల్లాల వారీగా తమ సమీపంలో ఉన్న మీ సేవ సెంటర్‌కు వెళ్లి ఎంప్లాయ్‌మెంట్ కార్డు కోసం దరఖాస్తు పూర్తి చేసి, విద్యార్హతల సర్టిఫికెట్లతో పాటు కులం సర్టిఫికెట్‌ను జతచేసి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. ఆ సర్టిఫికెట్లను ఎంప్లాయ్‌మెంట్ అధికారులు ఆన్‌లైన్‌లో పరిశీలించి, సరైనవని నిర్ధారణకు వచ్చిన తర్వాత గ్రీన్ సిగ్నల్ ఇస్తారు. ఒకవేళ సరైన సర్టిఫికెట్లు జత చేయకపోతే వాటి వివరాలను వెంటనే తెలియజేస్తారు. ఈ ప్రక్రియంతా దాదాపు మూడు రోజుల లోపల పూర్తిచేస్తారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఎస్‌ఎంఎస్ ద్వారా సమాచారం అందుకుని నేరుగా మీ సేవ ద్వారా ఎంప్లాయ్‌మెంట్ కార్డు తీసుకునే వెసులబాటు కల్పించారు. ఈ విధానం కొత్త సంవత్సరం జనవరి మొదటి వారం నుంచి అమలవుతున్నట్లు సమాచారం. ఈ మేరకు తొలుత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటైన కొత్త వెబ్‌సైట్‌ను రాష్ట్ర హోం, ఉపాధి కల్పన శాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి శుక్రవారం ప్రారంభించడంతో మీ సేవ ద్వారా ప్రక్రియను వేగవంతం చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఇప్పటికే అన్ని జిల్లాల వివరాలను కంప్యూటీకరణ చేసే ప్రక్రియను పూర్తి చేశారు.

44వ డివిజన్ ఉపఎన్నికకు పకడ్బందీ ఏర్పాట్లు

రౌడీషీటర్ల బైండోవర్..

34 ఆయుధాల స్వాధీనం

సెంట్రల్ జోన్ డీసీపీ మల్లారెడ్డి



మాట్లాడుతున్న సెంట్రల్ జోన్ డీసీపీ మల్లారెడ్డి

నయీంనగర్, జనవరి02: వరంగల్ గ్రేటర్ 44వ డివిజన్‌కు జరిగే కార్పొరేటర్ ఉప ఎన్నిక ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీస్‌శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు సెంట్రల్ జోన్ డీసీపీ మల్లారెడ్డి వెల్లడించారు. హన్మకొండ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో మాట్లాడారు. గ్రేటర్ పరిధిలో 140 లైసెన్స్‌డ్ ఆయుధాలు ఉన్నాయని, ఉపఎన్నిక నేపథ్యంలో 34 ఆయుధాలను ఆయా స్టేషన్ల వారీగా డిపాజిట్ చేశామన్నారు. 213 మం ది రౌడీషీటర్లు ఉండగా యాక్టివ్‌గా ఉండే 43 మందిని బైండోవర్ చేశామని, రెండ్రోజుల్లో మిగతా రౌడీషీటర్లను బైండోవర్ చేస్తామని చెప్పారు. డివిజన్‌లో సమస్యాత్మక ప్రాంతమైన పోచమ్మకుంట, హనుమాన్‌గర్ కాలనీలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. సమస్యలు సృష్టించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డివిజన్‌లోని తేజస్వీ బ్లాక్-1, బ్లాక్-2, ఏకశిలా పాఠశాలల వద్ద మూడు పోలింగ్ సెంటర్లను ఏర్పాటు చేశామని, నిఘా పటిష్టం చేయనున్నట్లు వివరించారు. సమావేశంలో ఏసీపీ రాజేంద్రప్రసాద్, హన్మకొండ, కేయూ ఇన్‌స్పెక్టర్లు సంపత్‌రావు, సతీష్‌బాబు, ఎస్సైలు శ్రీనివాస్, వెంకట్రామ్, గంద్రతి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

భారత్‌దర్శన్‌కు గురుకుల విద్యార్థులు..

సుబేదారి, జనవరి02: వైజాగ్‌లో నిర్వహిస్తున్న భారత్‌దర్శన్ పోటీలకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గురుకుల విద్యాలయాల నుంచి 27మంది విద్యార్థులు ఎంపికైనట్లు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల వరంగల్ రీజినల్ కో ఆ ర్డినేటర్ రమాదేవి, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ రాధాకృష్ణ తెలిపారు. తెలంగాణ రాష్ట్రస్థాయి క్వీజ్, డిబెట్, సైన్స్‌ఫేర్, గేమ్స్‌లో ప్రతిభకనబరిన 27మంది విద్యార్థులు వైజాగ్‌లో సాగుతున్న భారతదర్శక్ పోటీలకు ఎంపికైనట్లు తెలివారు. మంగళవారం అసిస్టెంట్ కో ఆర్డినేటర్ రాధకృష్ణ కాజీపేట రైల్వేస్టేషన్‌నుంచి విద్యార్థులను వైజాగ్‌కు పంపించారు.



కాజీపేట రైల్వేస్టేషన్ నుంచి వైజాగ్‌కు బయలుదేరి వెళ్లిన గురుకుల విద్యార్థులు

Find the value of 13_{c_r}?

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

10th Class MATHS SPECIAL

BINOMIAL THEOREM

Introduction: -

→ n is a positive integer than $(x+a)^n = n_{c_0}x^n + n_{c_1}x^{x-1}a + n_{c_2}x^{x-2}.a^2 + \cdots \ldots\ldots nc_r x^{x-2}\cdot a^2 + \cdots .+n_{c_n a^2}$

→ The expansion of $(x+a)^n$ contains $(x+1)$ terms

→ In the expansion the coefficients $n_{c_0}, n_{c_1}, n_{c_2} \ldots x_{c_n}$ are called binomial coefficients and these are simply denoted by $c_0, c_1, c_2 \ldots\ldots c_n$

→ $T_{r+1} = n_{c_r}\, x^{n-r}\, a^r$

→ Middle terms in the expansion of $(x+a)^n$:

→ If n is even then $\left(\frac{n}{2}+1\right)^{th}$ the term is middle term

→ If n is added then $\left(\frac{n+1}{2}\right)^{th}$ and $\left(\frac{n+3}{2}\right)^{th}$ terms are middle terms

→ If $|x| < 1$ then

(i) $(1+x)^{-1} = 1 - x + x^2 - x^3 - x^4 + \ldots + (-1)^r x^r + \ldots$

(ii) $(1-x)^{-1} = 1 + x + x^2 + x^3 + \ldots\ldots + x^r$

(iii) $(1+x)^{-2} = 1 - 2x + 3x^2 - 4x^3 + \ldots + (-1)^r (r+1)x^r \ldots$

(iv) $(1-x)^{-2} = 1 + 2x + 3x^2 + 4x^3 + \ldots (r+1)x^2 + \ldots$

→ If x is real number such a that $-|x| < 1$ and p q are positive integers then

(i) $(1+x)\frac{p}{q} = 1 + \frac{p}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots + p(p-q)\ldots\ldots(p-(r-1)q)\left(\frac{x}{q}\right)^r + \cdots\infty$

(ii) $(1-x)^{\frac{p}{q}} = 1 - \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \ldots \frac{(-1)^r p(p-q)}{r!}\ldots\frac{(p-(r-1)q)}{r1}\left(\frac{x}{q}\right)^r \ldots\ldots\infty$

(iii) $(1+x)\frac{-p}{q} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + p\frac{(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots,\infty$

(iv) $(1+x)\frac{-p}{q} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots, + \frac{p(p+q)\ldots(p+(r-1)q)}{r!}\left(\frac{x}{q}\right)^2 + \cdots\infty$

2 Marks

1) If 22_{cr} is the largest binomial coefficient in the expansion of $(1+x)^{22}$. Find the value of 13_{cr}

Sol: - n = 22 or an even number

[largest binomial coefficient is $^{n}c_{\frac{n}{2}}$]

i.e., $22\,c = 22_{cr}$

$\frac{22^{11}}{2_1}$

$22\,c_{11} = 22_{cr}$

$[n_{c_r} = n_{c_s}\ then\ [r = s]]$ $\boxed{11 = r}$

∴ value of $13_{c_{11}} = 13_{c_2} = \frac{13\times 12^6}{2_1\times 1} = 78$

Value of $13_{c_{11}} = 78$

2) Find the no of terms in the expansion of $(2x+3y+z)^7$

Sol: The no of terms in expansion

$(2x+3y+z)^7 = \frac{(n+1)(n+2)}{2} = \frac{(7+1)(7+2)}{2} = 4\times 9 = 36$

∵The no of terms is $(x+y+z)$ is $\frac{(n+1)(n+2)}{2}$

3) Find the set of values of x for which (i) $(2+3x)^{\frac{-2}{3}}$ is valid

Sol: - Given $(2+3x)\frac{-2}{3} = 2\frac{-2}{3}\left[1+\frac{3n}{2}\right]^{\frac{-3}{2}}$ here $x = \frac{3x}{2}$

[Binomial expansion is valid $|x| < 1$]

∴ $\left|\frac{3x}{2}\right| < \Rightarrow |x| < \frac{2}{3} \Rightarrow -\frac{2}{3} < x < \frac{2}{3}$

∴ For $x \in \left(-\frac{2}{3},\frac{2}{3}\right)$ the given expansion is valid

4) Find the middle terms in the expansion of $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$

Sol: Given $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$ n = 10

If n is even middle term is $\frac{T_n+2}{2} = \frac{T_{10}+2}{2} = \frac{I_{12}}{2}T_6$

$T_{r+1} = n\left(r^{x^{n-r}} a^r\right) = T_6 = T_5 + 1$

$= {}^{10}C_5\left[\frac{3x}{7}\right]^{10-5}(-2y)^5 = {}^{10}C_5\left(\frac{3x}{7}\right)^5(-2)^5y^5$

$= {}^{10}C_5\left(\frac{3}{7}\right)^5(-2)x^5y^5$

5) Find the term independent in x in the expansion of $\left(\frac{2x}{5}\right)^2 + \left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Sol: Given $\left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Here $n = 9, p = 2, q = 1 \Rightarrow r = \frac{(9)(2)}{2+1} = 6$

$T_{r+1} = T_{6+1} = 9_{C_6}\left(\frac{2}{5}\right)^3\left(\frac{15}{4}\right)^6$

$T_{r+1} = T_{6+1} = T_7$ is the term independent of x

6) Prove that $C_0 + 2C_1 + \Delta C_2 + 8C_3 + \ldots. + 2nc_n = 3^n$

Sol: We have $(1+x) = C_0 + C_1x + C_2x^2 + \ldots. + C_nx^n$

Put $x = 2$

$(1+2)^n = C_0 + C_12 + C_22^2 + \ldots\ldots + C_n2^n$

∴ $C_0 + 2C_1 + 4C_2 + \ldots\ldots + 2nC_n = 3^n$



7) If $(1 + x + x2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots. + a_{2n}x^{2n}$ Then find the value of $a_0 + a_2 + a_4 + \cdots .. + a_{2n}$

Sol: Let $(1 + x + x^2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots. + a_{2n}x^{2n}$ …………. (1)

Put $(x-1)$ in equal (1) we get

$3^n = a_0 + a_1 + a_2 + \ldots. + a_{2n-1} \ldots\ldots\ldots (2)$

Put $x = -1$ in equation (1) we get

$1 = a_0 - a_1 - a_3 + \ldots. + a_{2n} \ldots\ldots (3)$

Adding 2 and 3 we get $3^n + 1 = 2(a_0 + a_2 + \cdots . + a_{2n})$

∴ $a_0 + a_2 + \cdots, + a_2 = \frac{3^n+1}{2}$

8) Find the remainder when $2\cdot{}^{2013}$ is divided by 17

Sol: $2^{2013} = (2^4)^{503}\cdot 2$

$= (17-1)^n\cdot 2$ where n = 503

$= ({}^nC_0\,17^n - {}^nC_1\,17^{n-1} + {}^nC_2\,17^{n-2} \ldots + {}^nC_{n-1}\,17\text{-}1)\,.\,2$

$= 2\,[{}^nC_0\,17^n - {}^nC_1\,17^{n-1} + {}^nC_2\,17^{n-2} - \ldots + {}^nC_{n-1}{}^{17})\text{-}2$

$= 17\,[2({}^nC_0\cdot 17^{n-1} - {}^nC_1\,17^{n-2} \ldots + {}^nC_{n-1}\,17)]\ \text{-}2$

= 17q -2 where q is integer

= 17q - 17 + 17 -2 = 17 (q - 1) +15

∴ Remainder = 15

9) If the coefficient of $(2r+4)^{th}$ term and $(3r+4)^{th}$ term in expansion of $(1+x)^{21}$ are equal then find r

Sol: Given expansion is $(1+x)^{21}$

Coefficient of T_{r+1} is 21_{C_r} Now the coefficient of $(2r+4)^{th}$ term $21\,C_{2r}+3$.Now the coefficient of $(3r+4)^{th}$ term $21\,C_{3r}+3$ given coefficient are casual

→ ${}^{21}C_{22} = 21\,C_{3r} + 3$

2r + 3 = 3r + 3 (or) (2r + 3) + (3r + 3) = 21

r = 0 (or) 5r = 5

r = 3 ∴ r = 3

7 Marks

1) If $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$ then find the value of $x^2 + 4x$

Sol: Given that $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$

multiplying with s on both sides we get

$3x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^2} + \frac{3.5.7.9}{4!3^3} + \ldots\ldots$

$x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^3} + \frac{3.5.7.9}{4!3^4}$

$x = \frac{3.5}{2!} + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots$

Adding $1 + \frac{3}{11}$ on both sides we get

$1 + \frac{3}{11} + x = 1 + \frac{3}{2!}\left(\frac{1}{3}\right) + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots, \ldots\ldots\infty$

R.H.S is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{r}{q}\right) + \cdots$

Where P = 3 +q =5 → q = 2 and $\frac{x}{q} = \frac{1}{3} \rightarrow x = \frac{2}{3}$

$\because 1 + \left(\frac{px}{q}\right)\frac{p}{1!} + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots (1+x)\frac{-P}{q}$

$\therefore 1 + \frac{3}{1!} + x = \left(1\frac{-2}{3}\right)^{-3/2} = \left(\frac{1}{3}\right)^{-3/2} = (3)^{3/2}$

2) If $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$ then find $3x^2 + 6x$

Sol: Given $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$

Adding 1 on both sides

$\rightarrow 1 + x = 1 + \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots$

$\rightarrow 1 + x = 1 + \frac{1}{1}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right)^2 + \cdots$

$\rightarrow 1 + \frac{1}{1!}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right) + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{P(P+Q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1, P + q = 3, → q=2 and $\frac{x}{q} = \frac{1}{5} \rightarrow x = \frac{2}{5}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)\frac{-P}{q}$

$\therefore 1 + \frac{P}{1!}x = \left(1 - \frac{2}{5}\right)^{\frac{-1}{2}} = \left(\frac{3}{5}\right)^{\frac{-1}{2}}$

$1 + x = \frac{5}{3}$ Now squaring on both sides

$\rightarrow (1+x)^2 = \left(\left(\frac{5}{3}\right)^{\frac{1}{2}}\right) \rightarrow 1 + x^2 + 2x = \frac{5}{3}$

$\rightarrow x^2 + 2x = \frac{5}{3} - 1 \rightarrow x^2 + 2x = \frac{2}{3}$

$\rightarrow 3x^2 + 6x = 2$

3) Find the sum of the infinite series

$\frac{7}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots\right]$

Sol: $1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots = 1 + \frac{1}{1!}\left[\frac{1}{100}\right] + \frac{1.3}{2!}\left[\frac{1}{100}\right]^2 + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1 , p+q =3, q= 2 and $\frac{x}{q} = \frac{1}{100}$

$\rightarrow x = \frac{9}{100} = \frac{2}{100}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)\frac{-D}{q}$

$1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots = \left[1 - \frac{2}{100}\right]^{\frac{-1}{2}}$

$= \left[\frac{98}{200}\right]^{\frac{-1}{2}} = \left[\frac{49}{50}\right]^{\frac{-1}{2}} = \left[\frac{50}{49}\right]^{\frac{1}{2}} = \frac{5\sqrt{3}}{7}$

$\therefore \frac{1}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots\right] = \frac{7}{5}\cdot\frac{5\sqrt{2}}{7} = \sqrt{2}$

4) If the coefficients are 4 consecutive terms in expansion of $(1+x)^n$ are a_1, a_2, a_3, a_4 respectively then show that $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

Sol: Let $T_r\ T_{r+1}\ T_{r+2}\ T_{r+3}$ are 4 consecutive terms in expansion of $(1+x)^n$

Given a_1, a_2, a_3, a_4 are coefficients of 4 consecutive terms in $(1+x)^n$ respectively

Let $a_1 = {}^nC_r \cdot a_2 = {}^nC_r \cdot a_3 = {}^nC_{r+1} \cdot a_4 = C_{r+2}$

LHS = $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4}$

$\frac{a_1}{a_1\left[1+\frac{a_2}{a_1}\right]} + \frac{a_3}{a_3\left(1+\frac{a_4}{a_3}\right)} = \frac{1}{1+\frac{{}^nC_{r+2}}{{}^nC_{r+1}}} = \frac{1}{\frac{1+n-x+1}{2}} =$

K. Kumar
Sr. Faculty,
Hyd
94929 56214



$\frac{1}{\frac{1+n-(x+2)+1}{x+2}}$

$\frac{1}{\left[\frac{r+n-r+1}{r}\right]} + \frac{1}{\left[\frac{(r+2)+n-(r+2)+1}{r+2}\right]} = \frac{r}{n+1} + \frac{r+2}{n+1} = \frac{r+r+2}{n+1}$

$= \frac{2r+2}{n+1} = \frac{2(r+1)}{n+1}$

R.H.S = $\frac{2a_2}{a_2+a_3} = \frac{2a_2}{a_2\left[1+\frac{a_3}{a_2}\right]} = \frac{2}{1+\frac{{}^nC_{r+1}}{{}^nC_r}} = \frac{2}{1+\frac{n-(r+1)+1}{r+1}}$

$= \frac{2}{\frac{r+1+n-r-1+1}{r+1}} = \frac{2(r+1)}{n+1} = LHS$

$\therefore \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

5) If the 2nd and 4th terms is the expansion of $(a+x)^n$ are respectively 240, 720, 1080 find a, x, n

Sol: Given expansion = $(a+x)^n$ general term is $T_{r+1} = {}^nC_r\,a^{n-r}x^x$

2nd term = $T_2 = T_{1+1} = {}^nC_1\,a^{(n-1)}x^x = 240$ ….(1)

3rd term = $T_3 = T_{2+1} = {}^nC_2\,(a)^{n-2}(x)^2 = 720$ ….(2)

4th term = $T_4 = T_{3+1} = {}^nC_3\,(a)^{n-3}(x)^3 = 1080$ ….(3)

Now $\frac{(ii)}{(i)} \rightarrow \frac{n_{c_2}}{n_{c_1}} \times \frac{a^{n-2}}{a^{n-1}x} = \frac{720}{240} = 3$

$\rightarrow \frac{n-1}{2} \times a^{-1} \times x = 3\left[\frac{n-1}{2}\right]\left(\frac{r}{a}\right) = 3$

$\rightarrow \frac{x}{a} = \frac{6}{n-1} \ldots (iv).\ \frac{{}^nC_r}{{}^nC_{r-1}} = \frac{n-r+1}{r}$

Now $\left(\frac{iii}{ii}\right) \Rightarrow \frac{{}^nC_3a^{n-3}}{{}^nC_2a^{n-2}} = \frac{1080}{720} = \frac{3}{2} \Rightarrow \frac{n-2}{3} \times a^1$

$xx = \frac{3}{2} \Rightarrow \left[\frac{n-2}{3}\right] \times \left[\frac{x}{a}\right] = \frac{3}{2}$

$\frac{x}{a} = \frac{9}{2(n-2)} \ldots\ldots (v)$

Equating both values (iv)and (v)

$\frac{6}{n-1} = \frac{a}{2(n-2)} \Rightarrow \frac{2}{n-1} = \frac{3}{2(n-2)} \Rightarrow 7n - 8 - 3 \Rightarrow n - 5$

$From\ (iv)\frac{-x}{a} = \frac{6}{5-1} \Rightarrow \frac{x}{a} = \frac{6}{4} = \frac{3}{2} \Rightarrow x = \frac{3a}{2} \ldots (vi)$

Substitute x values in equally (i)

$S_{c_1}(a)57\left[\frac{39}{2}\right] = 240$

$a^5 = 32 \Rightarrow a^5 = 2^5$

$\therefore a = 2$

Substitute $a = 2$ in equation (vi)

$\Rightarrow x = \frac{6}{2} = 3$ $\therefore a = 2, x = 3, n = 5$

Practice questions:

6) The coefficient of r^{th}, $(r+1)^{th}$ and $(r+2)^{rd}$ term is the expansion of $(1+x)^n$ are in A.P then ST $n^2 - (4r+1)n + 4r^2 - 2 = 0$

7) If n is positive integer prove that $\sum_{r=1}^{n} r^3\left(\frac{n_{c_r}}{n_{c_{r-1}}}\right)^2 = \frac{n(x-1)^2(x+2)}{12}$

8) If the coefficient of x^{10} in the expansion of $\left(ax^2 + \frac{1}{bx}\right)^{11}$ is equal to the coefficient of x^{-10} in the expansion of $\left(ax = \frac{1}{bx^2}\right)^{11}$ and the relation between a and b are real numbers

బుధవారం 03, జనవరి 2018 - వరంగల్ అర్బన్ ntnews.com ntwarangal.com

ఆలోచనే పెట్టుబడి..

అధికంగా దిగుబడి..!



అరటిగోలకు పాలిథీన్‌కవర్

- ఆరుతడి పంటల్లో మేటి
- ఉమ్మడి జిల్లాకు స్వీట్‌కార్న్ పరిచయం
- ప్రభుత్వ సబ్సిడీతో ముందుకు
- నిరుద్యోగాన్ని జయించిన రైతు వైకుంఠం..
- జాతీయ స్థాయిలో గుర్తింపు




దామెర : ఉన్నత చదువులు చదివాడు.. ఉద్యోగ అన్వేషణలో విఫలమయ్యాడు.. అయినా ఏదో సాధించాలనే తపన.. పదిమందిలో ప్రత్యేకంగా నిలవాలన్న ఆరాటం.. ఆ యువకుడిని లక్ష్యం వైపు నడిపిచింది. ఉద్యోగం రాలేదని నిరుత్సాహ పడకుండా ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాడు.. తనకున్న వ్యవసాయ భూమిలో ఆరుతడి పంటలతో లాభాల సేద్యం చేస్తున్నారు దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన యువ రైతు వైకుంఠం. ప్రభుత్వమందించే ప్రోత్సాహకాలు, రాయితీని సద్వినియోగం చేసుకున్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పంటలను పండించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నాడు. వరంగల్ రూరల్ జిల్లా దామెర మండలంలోని ఊరుగొండ గ్రామానికి చెందిన ఈ రైతు ఇంటర్మీడియట్ చదివి ఎస్‌డీఎల్‌సీఈలో డిగ్రీ పూర్తి చేశాడు. ఆ తరువాత కాకతీయ యూనివర్సిటీలో ఓ ప్రొఫెసర్ వద్ద కారు డ్రైవర్‌గా పని చేశారు. ఈ క్రమంలో తన ఆలోచనకు పదును పెట్టాడు. ఊరుగొండ-పసరగొండ మూలమలుపు వద్ద తనకున్న రెండెకరాలన్నర వ్యవసాయ భూమిలో పంటలు పండించాలని భావించాడు. అరటి, మొక్కజొన్న, పసుపు, వరి, క్యారెట్, క్యాబేజీ, కంది తదితర పంటలను పండిస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.

ఆలుగడ్డ పంటకోసం..

ఆలుగడ్డ(పొటాటో)ను పండించిన ఈ రైతు ఆధునిక పద్ధతుల్లో మరిన్ని లాభాలను అర్జించేందుకు హిమాచల్ ప్రదేశ్ సీమ్లాకు వెళ్లాడు. అక్కడ ఆలుగడ్డ పండించడంలో పాటిస్తున్న మెళకువలను తెలుసుకున్నాడు. అప్పటి నుంచి ఎటువంటి నష్టం రాకుండా ఆలుగడ్డ పంటను పండిస్తున్నాడు.

అరటిలో మేటి..

అరటిని పండించడంలో రైతు వైకుంఠం ఆరితేరాడు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు పాటిస్తూ అధిక లాభాలను అర్జించడం, మేలు రకమైన అరటిని పండించేందుకు నూతన విధానాలతో ముందుకు సాగుతున్నాడు. గతంలో లోకల్‌వెరైటీగా ఉన్న నాంథెడ్ రకాన్ని తీసుకుని అరటిని పండించాడు. తక్కువలాభం రావడంతో 2006 సంవత్సరంలో టిష్యూ కల్చర్‌తో అరటిని పండించాడు. దీంతో అరటి మొక్క ఎదగడమే కాకుండా అరటిగేల కూడా పాలిథీన్‌కవర్లు కప్పి అరటికాయకు మచ్చలు రాకుండా చర్యలు తీసుకున్నాడు. దీంతో రంగు కూడా మారడంతో మార్కెట్‌లో భలే గిరాకీ పలుకుతోంది.



అరటి తోట

బెడ్‌సిస్టంపై అరటి పంట పండించేందుకు కృషి

హార్టికల్చర్ అధికారుల ప్రోత్సాహంతో జాతీయ అరటి ఫెస్టివల్ పాల్గొనేందుకు ఈ సంవత్సరం జులై 20న తమిళనాడు రాష్ట్రంలోని తేనికి, గతేడాది జనవరి నెలలో కూరగాయలసాగు, గ్రీన్‌హౌస్‌పై ఢిల్లో జరిగిన సదస్సుకు వైకుంఠం వెళ్లాడు. అక్కడ ఉన్న పరిస్థితులను అర్థం చేసుకుని వచ్చే సంవత్సరం అరటిపంటను కూడా బెడ్‌సిస్టంపై పండించేందుకు సిద్ధమవుతున్నాడు.

ప్రభుత్వ ప్రోత్సాహకం

ఆరుతడి పంటలను పండిస్తున్న వైకుంఠంను ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోంది. వ్యవసాయశాఖ జేడీఏ ఉషారాణి, హరికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ సునిత, ఉమారెడ్డి సూచనలతో పంటలను పండించడంలో మేటిగా నిలుస్తూ తోటి రైతులకు అదర్శంగా నిలుస్తున్నాడు. అప్పటి కలెక్టర్ వాకాటి కరుణ సైతం వైకుంఠం చేస్తున్న వ్యవసాయాన్ని మెచ్చుకుని ప్రభుత్వ పరంగా రెండు ఆవులను అందజేసింది.

ఉమ్మడి జిల్లా ఆదర్శరైతు అవార్డు

ఉమ్మడి జిల్లాలైన వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ, భూపాలపల్లి, మహబూబాబాద్‌ల ఆదర్శ రైతుగా చెల్పూరి వైకుంఠంను ప్రభుత్వ గుర్తించింది. ఈ మేరకు2016 సంవత్సరం డిసెంబర్ 24వ తేదీన హైదరాబాద్‌లో వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా ఆదర్శ రైతు అవార్డును వైకుంఠం అందుకున్నారు.



అప్పటి కలెక్టర్ వాకాటి కరుణ అందించిన ఆవుతో వైకుంఠం

మొక్కజొన్న-స్వీట్‌కార్న్

మొక్కజొన్న పంటను చాలామంది రైతులు పండిస్తారు. అవేమీ పట్టించుకోకుండా యువ రైతు వైకుంఠం 2011లో రోడ్డుపై కంకులను కాల్చి అమ్ముతుండడాన్ని గమనించాడు. వంశీ ఆగ్రోస్ తయారు చేసిన సింజెంటా షుగర్-75 రకం తీసుకుని తన పంట చేలో పండించాడు. వాటిని రోడ్డుపై కాల్చి అమ్మగా మొదట్లో వాటిని కొనేవారే కరువయ్యారు. ఈ నేపథ్యంలో కంకులను ఉడకబెట్టి కాల్చి అమ్మడం మొదలు పెట్టాడు. వరంగల్-ఏటూరునాగారం, భూపాలపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు, పాదచారులు, ప్రయాణికులు రూ.10కి ఒక స్వీట్‌కార్న్ కొనుగోలు చేసుకుని తింటూ వెళ్లిపోతుండేవారు. నెల రోజుల్లోనే వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, భూపాలపల్లి, జనగామ వంటి ప్రాంతాలకు స్వీట్‌కార్న్ పరిచమైంది. వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు వైకుంఠం వద్దకు వచ్చి స్వీట్‌కార్న్ విషయమై తెలుసుకుని పంటను పండించి మార్కెట్‌కు తరలించి ఆర్థికంగా ఎదిగారు. రెండెకరాలకు రూ.40 వేల పెట్టుబడి పెడితే లాభం రూ.1.10లక్షల లాభాన్ని ఆర్జించారు ఒక్కో రైతు.

మొక్కజొన్నలో - పసుపు అంతరపంట

మొక్కజొన్న పండించేందుకు అంతరపంటగా పసుపును సాగు చేస్తున్నాడు. పంటల మార్పిడితో మొదటగా మొక్కజొన్న చేతికి వస్తుంది. ఆతర్వాత పసుపు పంట చేతికి వస్తుందని రైతు ధీమా వ్యక్తం చేస్తున్నాడు. ప్రస్తుతం పసుపును బెడ్‌సిస్టంపై పండిస్తున్నాడు. తానే స్వయంగా వరంగల్‌లో తయారు చేయించి ఎకరానికి రూ.లక్ష లాభాన్ని అర్జిస్తున్నాడు.

అంతర పంటగా కంది- క్యారెట్‌సాగు..

ప్రభుత్వం ఇచ్చే 90శాతం సబ్సిడీతో విత్తనాలను కొనుగోలు చేసి అంతర పంటగా కందిని క్యారెట్‌ను పండిస్తున్నాడు. వరిలో శ్రీపద్ధతి ద్వారా వరి పంటను పండించడం గమనార్హం శ్రీసాయి రైతు మిత్ర సంఘంలో సభ్యుడైన ఈ రైతు హార్‌వేస్టర్(వరికోత మిషన్) ప్రభుత్వం నుంచి 50శాతం సబ్సిడీ పొంది ఆ పరికరాన్ని కూడా వినియోగిస్తున్నాడు.



సబ్సిడీపై క్యాబేజీ..

ప్రభుత్వం అందిస్తున్న 50శాతం సబ్సిడీతో క్యాబేజీ విత్తనాలను కొనుగోలు చేసి తన పంటపొలంలో పండిస్తున్నాడు. ఎకరానికి రూ.35 నుంచి 40వేల పెట్టుబడి పెడితే ఖర్చులు పోను రూ.70వేలవరకు లాభం పొందుతున్నాడు.



క్యాబేజీ పంట



ఆధునిక పద్ధతులు పాటిస్తే లాభాలు

ప్రభుత్వం విత్తనాలు, పరికరాలపై ఇచ్చే సబ్సిడీలను వినియోగించుకుంటున్నా. పంటకు తెగుళ్లు సోకితే వెంటనే శాస్త్రవేత్తలు, అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా. సేంద్రియ ఎరువులతో అధిక లాభాలు వస్తున్నాయి. పంటల మార్పిడి, మెళకువలను పాటిస్తే ఎంతో మంచిది. సీఎం కేసీఆర్ స్ఫూర్తితో వరంగల్ ఉమ్మడి జిల్లా ఆదర్శ రైతు అవార్డును అందుకున్నా. బెడ్‌సిస్టంను ప్రతీ రైతు పాటిస్తే అధిక దిగుబడులు, లాభాలను పొందవచ్చు.

- చెల్పూరి వైకుంఠం (రైతు-ఊరుగొండ)

ఐనవోలు: మల్లికార్జునస్వామి



మల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణం







ఐనవోలు: మినరల్ వాటర్ ప్లాంట్

- రూ.లక్షల నిధులతో మౌలిక సదుపాయాలు..
- సీసీ కెమెరాలతో జాతర పర్యవేక్షణ
- రాతి ప్రహరీ, కళాతోరణం నిర్మాణంతో ఆలయానికి కొత్త శోభ
- ఉపముఖ్యమంత్రి కడియం ఆదేశాలతో వేగం పుంజుకున్న అభివృద్ధి పనులు
- నిత్యం పర్యవేక్షిస్తున్న ఎంపీపీ మార్నేని
- సీఎంను ఆహ్వానించేందుకు ప్రజాప్రతినిధుల కృషి



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు



ఆలయ ఆవరణలో సాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు

బ్రహ్మోత్సవాలకు

ఐనవోలు మల్లన్న ముస్తాబు

ఐనవోలు, జనవరి02: రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రాల్లో ఒకటైన ఐనవోలు మల్లికార్జున స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలకు వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారి దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించింది. అందులో భాగంగా నే ఇటీవల ఎమ్మెల్యే అరూరి రమేశ్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి హాజరై జాతర ఏర్పాట్లపై ఉన్నత అధికారులకు దిశానిర్దేశం చేశారు. సూచనలు, సలహాలు ఇచ్చారు. మౌలిక వసతుల కల్పనకు ఉపముఖ్యమంత్రి, కలెక్టర్, కలసి సుమారుగా రూ. కోటి నిధులను మంజూరు చేశారు.

అభివృద్ధి, మౌలిక వసతులు

బ్రహ్మోత్సవాల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించింది. సుమారు రూ. కోటి నిధులతో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణాలను చేపట్టింది. భక్తుల సౌక ర్యార్థం తాత్కాలికంగా 60 టాయిలెట్లను, నూతన సులభ్ కాంప్లెక్స్‌ను, డ్రెసింగ్ రూం లు, స్నాన ఘట్టాలను నిర్మించారు. నూతన విద్యుత్ లైన్లను ఏర్పాటు చేశారు. తాగు నీరు, వాడకపు నీరు కోసం ఆలయం చుట్టూ పక్కలనున్న రైతుల నుంచి బోర్లు, బావు లను లీజుకు తీసుకోవడంతో పాటు మున్సిపాటి నుంచి వాటర్ టాంకర్లను ఏర్పాటు చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఆలయ ఆవరణ చుట్టూ 14 ఎకరాల్లో ప్రహరీని నిర్మిస్తున్నారు. ఎర్ర రాతితో చేపట్టిన ప్రహరీ నిర్మాణ పనులు ఇప్పటికే తుదిదశకు చేరుకున్నాయి. ఆలయానికి ఉన్న మూడో కాకతీయ కీర్తితోరణాన్ని పునర్నిర్మిస్తున్నారు.

స్థానిక ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు దగ్గరుండి ఆయా పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జనవరి10లోగా పనులను పూర్తి చేసే దిశగా అధికారులు పనులు వేగవంతం చేస్తున్నారు.

మేడారం జాతరతో పెరుగనున్న భక్తుల రద్దీ..

ప్రపంచంలోని అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క, సారలమ్మల జాతరకు వెళ్లే సమయంలో కానీ, తిరిగి వచ్చే సమయంలో కానీ ఐనవోలు మల్లన్నను దర్శించుకోవడాన్ని భక్తులు ఆనవాయితీగా పాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత జాతర కన్నా ఈసారి భక్తుల రద్దీ పెరగనుంది. బ్రహ్మోత్సవాలకు సీఎం కేసీఆర్‌ను తీసుకువచ్చేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారు.

జాతరకు వచ్చే దారులివే..

వరంగల్ నుంచి వచ్చే భక్తులు తహసీల్దార్ కార్యాలయం ముందు నుంచి బైపాస్ రోడ్డు ద్వారా పాఠశాల వెనక భాగం వాహనాలు పార్కింగ్ చేసి కాలినడకన రావాలి. స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి వయా కూనూర్, గర్మిళ్లపెల్లి మార్గం ద్వారా వచ్చే భక్తులకు తాటి వనం వద్ద వాహనా లను పార్కింగ్ చేసి కాలినడక ద్వారా ఆలయ ప్రవేశం చేయాలి. పెద్దపెండ్యాల నుంచి వచ్చే భక్తులు వెంకటాపురం రోడ్డు గుడి సమీపంలో వాహనాలను పార్కింగ్ చేసి కాలినడక ద్వారా తెలంగాణ తల్లి సెంటర్ నుంచి రావాలి. తిమ్మాపురం క్రాస్ నుంచి వయా సింగారం, కొండపర్తి గ్రామాల నుంచి వచ్చే భక్తులు సబ్ స్టేషన్ దగ్గర వాహనాలను పార్కింగ్ చేసి ఆలయంలో ప్రవేశించాలి. ఆర్టీసీ బస్సుల ద్వారా వ చ్చి న భక్తు లు కూడా తెలంగాణ తల్లి సెంటర్ వద్ద బస్సు దిగి కాలినడకన ఆలయానికి రావాలి.




టీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై, టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే మల్లికార్జున స్వామి ఆలయం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. భక్తులకు మౌలిక వసతులను కల్పిస్తున్నాం. ఆలయ అభివృద్ధికి స హకరిస్తున్న సీఎం కేసీఆర్, ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎమ్మెల్యే అరూరి రమేశ్, మేయర్ నన్నపునేని నరేందర్, కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు.

- ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు


ఆలయాభివృద్ధికి కృషి చేస్తున్న వారికి కృతజ్ఞతలు



మల్లికార్జునస్వామి దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపిస్తున్న ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎమ్మెల్యే అరూరి రమేశ్, ఎంపీ పసునూరి దయాకర్, ఎంపీపీ మార్నేని రవీందర్‌రావుకు కృతజ్ఞతలు. అందరి స హకారంతో బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహి స్తాం.

- గజ్జెల్లి శ్రీరాములు, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్

ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు



భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రభుత్వ, దాతల సహకారంతో మెరుగైన వసతులను కల్పిస్తున్నారు. అందరి సహాయ సహకారలతో బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం.

- ఐనవోలు ఆలయ ఇన్‌చార్జి ఈవో సదానందం



అరటిగోలకు పాలిథీన్‌కవర్

ఆలోచనే పెట్టుబడి..
అధికంగా దిగుబడి..!

- ఆరుతడి పంటల్లో మేటి
- ఉమ్మడి జిల్లాకు స్వీట్‌కార్న్ పరిచయం
- ప్రభుత్వ సబ్సిడీతో ముందుకు
- నిరుద్యోగాన్ని జయించిన రైతు వైకుంఠం..
- జాతీయ స్థాయిలో గుర్తింపు




దామెర : ఉన్నత చదువులు చదివాడు.. ఉద్యోగ అన్వేషణలో విఫలమయ్యాడు.. అయినా ఏదో సాధించాలనే తపన.. పదిమందిలో ప్రత్యేకంగా నిలవాలన్న ఆరాటం.. ఆ యువకుడిని లక్ష్యం వైపు నడిపిచింది. ఉద్యోగం రాలేదని నిరుత్సాహ పడకుండా ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాడు.. తనకున్న వ్యవసాయ భూమిలో ఆరుతడి పంటలతో లాభాల సేద్యం చేస్తున్నారు దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన యువ రైతు వైకుంఠం. ప్రభుత్వమందించే ప్రోత్సాహకాలు, రాయితీని సద్వినియోగం చేసుకున్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పంటలను పండించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నాడు. వరంగల్ రూరల్ జిల్లా దామెర మండలంలోని ఊరుగొండ గ్రామానికి చెందిన ఈ రైతు ఇంటర్మీడియట్ చదివి ఎస్‌డీఎల్‌సీఈలో డిగ్రీ పూర్తి చేశాడు. ఆ తరువాత కాకతీయ యూనివర్సిటీలో ఓ ప్రొఫెసర్ వద్ద కారు డ్రైవర్‌గా పని చేశారు. ఈ క్రమంలో తన ఆలోచనకు పదును పెట్టాడు. ఊరుగొండ-పసరగొండ మూలమలుపు వద్ద తనకున్న రెండెకరాలన్నర వ్యవసాయ భూమిలో పంటలు పండించాలని భావించాడు. అరటి, మొక్కజొన్న, పసుపు, వరి, క్యారెట్, క్యాబేజీ, కంది తదితర పంటలను పండిస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.

ఆలుగడ్డ పంటకోసం..

ఆలుగడ్డ(పొటాటో)ను పండించిన ఈ రైతు ఆధునిక పద్ధతుల్లో మరిన్ని లాభాలను అర్జించేందుకు హిమాచల్ ప్రదేశ్ సీమ్లాకు వెళ్లాడు. అక్కడ ఆలుగడ్డ పండించడంలో పాటిస్తున్న మెళకువలను తెలుసుకున్నాడు. అప్పటి నుంచి ఎటువంటి నష్టం రాకుండా ఆలుగడ్డ పంటను పండిస్తున్నాడు.

అరటిలో మేటి..

అరటిని పండించడంలో రైతు వైకుంఠం ఆరితేరాడు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు పాటిస్తూ అధిక లాభాలను అర్జించడం, మేలు రకమైన అరటిని పండించేందుకు నూతన విధానాలతో ముందుకు సాగుతున్నాడు. గతంలో లోకల్‌వెరైటీగా ఉన్న నాంథెడ్ రకాన్ని తీసుకుని అరటిని పండించాడు. తక్కువలాభం రావడంతో 2006 సంవత్సరంలో టిష్యూ కల్చర్‌తో అరటిని పండించాడు. దీంతో అరటి మొక్క ఎదగడమే కాకుండా అరటిగేల కూడా పాలిథీన్‌కవర్లు కప్పి అరటికాయకు మచ్చలు రాకుండా చర్యలు తీసుకున్నాడు. దీంతో రంగు కూడా మారడంతో మార్కెట్‌లో భలే గిరాకీ పలుకుతోంది.



అరటి తోట

బెడ్‌సిస్టంపై అరటి పంట పండించేందుకు కృషి

హర్టికల్చర్ అధికారుల ప్రోత్సాహంతో జాతీయ అరటి ఫెస్టివల్ పాల్గొనేందుకు ఈ సంవత్సరం జులై 20న తమిళనాడు రాష్ట్రంలోని తేనికి, గతేడాది జనవరి నెలలో కూరగాయలసాగు, గ్రీన్‌హౌస్‌పై ఢిల్లో జరిగిన సదస్సుకు వైకుంఠం వెళ్లాడు. అక్కడ ఉన్న పరిస్థితులను అర్థం చేసుకుని వచ్చే సంవత్సరం అరటిపంటను కూడా బెడ్‌సిస్టంపై పండించేందుకు సిద్ధమవుతున్నాడు.

ప్రభుత్వ ప్రోత్సాహకం

ఆరుతడి పంటలను పండిస్తున్న వైకుంఠంను ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోంది. వ్యవసాయశాఖ జేడీఏ ఉషారాణి, హరికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ సునిత, ఉమారెడ్డి సూచనలతో పంటలను పండించడంలో మేటిగా నిలుస్తూ తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. అప్పటి కలెక్టర్ వాకాటి కరుణ సైతం వైకుంఠం చేస్తున్న వ్యవసాయాన్ని మెచ్చుకుని ప్రభుత్వ పరంగా రెండు ఆవులను అందజేసింది.

ఉమ్మడి జిల్లా ఆదర్శరైతు అవార్డు

ఉమ్మడి జిల్లాలైన వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ, భూపాలపల్లి, మహబూబాబాద్‌ల ఆదర్శ రైతుగా చెల్పూరి వైకుంఠంను ప్రభుత్వ గుర్తించింది. ఈ మేరకు2016 సంవత్సరం డిసెంబర్ 24వ తేదీన హైదరాబాద్‌లో వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా ఆదర్శ రైతు అవార్డును వైకుంఠం అందుకున్నారు.



అప్పటి కలెక్టర్ వాకాటి కరుణ అందించిన ఆవుతో వైకుంఠం

మొక్కజొన్న-స్వీట్‌కార్న్

మొక్కజొన్న పంటను చాలామంది రైతులు పండిస్తారు. అవేమీ పట్టించుకోకుండా యువ రైతు వైకుంఠం 2011లో రోడ్డుపై కంకులను కాల్చి అమ్ముతుండడాన్ని గమనించాడు. వంశీ ఆగ్రోస్ తయారు చేసిన సింజెంటా షుగర్-75 రకం తీసుకుని తన పంట చేలో పండించాడు. వాటిని రోడ్డుపై కాల్చి అమ్మగా మొదట్లో వాటిని కొనేవారే కరువయ్యారు. ఈ నేపథ్యంలో కంకులను ఉడకబెట్టి కాల్చి అమ్మడం మొదలు పెట్టాడు. వరంగల్-ఏటూరునాగారం, భూపాలపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు, పాదచారులు, ప్రయాణికులు రూ.10కి ఒక స్వీట్‌కార్న్ కొనుగోలు చేసుకుని తింటూ వెళ్లిపోతుండేవారు. నెల రోజుల్లోనే వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, భూపాలపల్లి, జనగామ వంటి ప్రాంతాలకు స్వీట్‌కార్న్ పరిచమైంది. వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు వైకుంఠం వద్దకు వచ్చి స్వీట్‌కార్న్ విషయమై తెలుసుకుని పంటను పండించి మార్కెట్‌కు తరలించి ఆర్థికంగా ఎదిగారు. రెండెకరాలకు రూ.40 వేల పెట్టుబడి పెడితే లాభం రూ.1.10లక్షల లాభాన్ని ఆర్జించారు ఒక్కో రైతు.

మొక్కజొన్నలో - పసుపు అంతరపంట

మొక్కజొన్న పండించేందుకు అంతరపంటగా పసుపును సాగు చేస్తున్నాడు. పంటల మార్పిడితో మొదటగా మొక్కజొన్న చేతికి వస్తుంది. ఆతర్వాత పసుపు పంట చేతికి వస్తుందని రైతు ధీమా వ్యక్తం చేస్తున్నాడు. ప్రస్తుతం పసుపును బెడ్‌సిస్టంపై పండిస్తున్నాడు. తానే స్వయంగా వరంగల్‌లో తయారు చేయించి ఎకరానికి రూ.లక్ష లాభాన్ని అర్జిస్తున్నాడు.

అంతర పంటగా కంది- క్యారెట్‌సాగు..

ప్రభుత్వం ఇచ్చే 90శాతం సబ్సిడీతో విత్తనాలను కొనుగోలు చేసి అంతర పంటగా కందిని క్యారెట్‌ను పండిస్తున్నాడు. వరిలో శ్రీపద్ధతి ద్వారా వరి పంటను పండించడం గమనార్హం శ్రీసాయి రైతు మిత్ర సంఘంలో సభ్యుడైన ఈ రైతు హార్‌వేస్టర్(వరికోత మిషన్) ప్రభుత్వం నుంచి 50శాతం సబ్సిడీ పొంది ఆ పరికరాన్ని కూడా వినియోగిస్తున్నాడు.



సబ్సిడీపై క్యాబేజీ..

ప్రభుత్వం అందిస్తున్న 50శాతం సబ్సిడీతో క్యాబేజీ విత్తనాలను కొనుగోలు చేసి తన పంటపొలంలో పండిస్తున్నాడు. ఎకరానికి రూ.35 నుంచి 40వేల పెట్టుబడి పెడితే ఖర్చులు పోను రూ.70వేలవరకు లాభం పొందుతున్నాడు.



క్యాబేజీ పంట



ఆధునిక పద్ధతులు పాటిస్తే లాభాలు

ప్రభుత్వం విత్తనాలు, పరికరాలపై ఇచ్చే సబ్సిడీలను వినియోగించుకుంటున్నా. పంటకు తెగుళ్లు సోకితే వెంటనే శాస్త్రవేత్తలు, అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా. సేంద్రియ ఎరువులతో అధిక లాభాలు వస్తున్నాయి. పంటల మార్పిడి, మెళకువలను పాటిస్తే ఎంతో మంచిది. సీఎం కేసీఆర్ స్ఫూర్తితో వరంగల్ ఉమ్మడి జిల్లా ఆదర్శ రైతు అవార్డును అందుకున్నా. బెడ్‌సిస్టంను ప్రతీ రైతు పాటిస్తే అధిక దిగుబడులు, లాభాలను పొందవచ్చు.

- చెల్పూరి వైకుంఠం (రైతు-ఊరుగొండ)



ఐనవోలు: మల్లికార్జునస్వామి



మల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణం







ఐనవోలు: మినరల్ వాటర్ ప్లాంట్

- రూ.లక్షల నిధులతో మౌలిక సదుపాయాలు..
- సీసీ కెమెరాలతో జాతర పర్యవేక్షణ
- రాతి ప్రహరీ, కళాతోరణం నిర్మాణంతో ఆలయానికి కొత్త శోభ
- ఉపముఖ్యమంత్రి కడియం ఆదేశాలతో వేగం పుంజుకున్న అభివృద్ధి పనులు
- నిత్యం పర్యవేక్షిస్తున్న ఎంపీపీ మార్నేని
- సీఎంను ఆహ్వానించేందుకు ప్రజాప్రతినిధుల కృషి



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు



ఆలయ ఆవరణలో సాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు

బ్రహ్మోత్సవాలకు
ఐనవోలు మల్లన్న ముస్తాబు

ఐనవోలు, జనవరి02: రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రాల్లో ఒకటైన ఐనవోలు మల్లికార్జున స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలకు వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారి దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించింది. అందులో భాగంగా నే ఇటీవల ఎమ్మెల్యే అరూరి రమేశ్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి హాజరై జాతర ఏర్పాట్లపై ఉన్నత అధికారులకు దిశానిర్దేశం చేశారు. సూచనలు, సలహాలు ఇచ్చారు. మౌలిక వసతుల కల్పనకు ఉపముఖ్యమంత్రి, కలెక్టర్, కలసి సుమారుగా రూ. కోటి నిధులను మంజూరు చేశారు.

అభివృద్ధి, మౌలిక వసతులు

బ్రహ్మోత్సవాల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించింది. సుమారు రూ. కోటి నిధులతో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణాలను చేపట్టింది. భక్తుల సౌక ర్యార్థం తాత్కలికంగా 60 టాయిలెట్లను, నూతన సులభ్ కాంప్లెక్స్‌ను, డ్రెసింగ్ రూం లు, స్నాన ఘట్టాలను నిర్మించారు. నూతన విద్యుత్ లైన్లను ఏర్పాటు చేశారు. తాగు నీరు, వాడకపు నీరు కోసం ఆలయం చుట్టూ పక్కలనున్న రైతుల నుంచి బోర్లు, బావు లను లీజుకు తీసుకోవడంతో పాటు మున్సిపాటి నుంచి వాటర్ టాంకర్లను ఏర్పాటు చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఆలయ ఆవరణ చుట్టూ 14 ఎకరాల్లో ప్రహరీని నిర్మిస్తున్నారు. ఎర్ర రాతితో చేపట్టిన ప్రహరీ నిర్మాణ పనులు ఇప్పటికే తుదిదశకు చేరుకున్నాయి. ఆలయానికి ఉన్న మూడో కాకతీయ కీర్తితోరణాన్ని పునర్నిర్మిస్తున్నారు.

స్థానిక ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు దగ్గరుండి ఆయా పనులను ఎప్పుటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జనవరి10లోగా పనులను పూర్తి చేసే దిశగా అధికారులు పనులు వేగవంతం చేస్తున్నారు.

మేడారం జాతరతో పెరుగనున్న భక్తుల రద్దీ..

ప్రపంచంలోని అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క, సారలమ్మల జాతరకు వెళ్లే సమయంలో కానీ, తిరిగి వచ్చే సమయంలో కానీ ఐనవోలు మల్లన్నను దర్శించుకోవడాన్ని భక్తులు ఆనవాయితీగా పాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత జాతర కన్నా ఈసారి భక్తుల రద్దీ పెరగనుంది. బ్రహ్మోత్సవాలకు సీఎం కేసీఆర్‌ను తీసుకువచ్చేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారు.

జాతరకు వచ్చే దారులివే..

వరంగల్ నుంచి వచ్చే భక్తులు తహసీల్దార్ కార్యాలయం ముందు నుంచి బైపాస్ రోడ్డు ద్వారా పాఠశాల వెనక భాగం వాహనాలు పార్కింగ్ చేసి కాలినడకన రావాలి. స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి వయా కూనూర్, గర్మిళ్లపెల్లి మార్గం ద్వారా వచ్చే భక్తులకు తాటి వనం వద్ద వాహనా లను పార్కింగ్ చేసి కాలినడక ద్వారా ఆలయ ప్రవేశం చేయాలి. పెద్దపెండ్యాల నుంచి వచ్చే భక్తులు వెంకటాపురం రోడ్డు గుడి సమీపంలో వాహనాలను పార్కింగ్ చేసి కాలినడక ద్వారా తెలంగాణ తల్లి సెంటర్ నుంచి రావాలి. తిమ్మాపురం క్రాస్ నుంచి వయా సింగారం, కొండపర్తి గ్రామాల నుంచి వచ్చే భక్తులు సబ్ స్టేషన్ దగ్గర వాహనాలను పార్కింగ్ చేసి ఆలయంలో ప్రవేశించాలి. ఆర్టీసీ బస్సుల ద్వారా వ చ్చి న భక్తు లు కూడా తెలంగాణ తల్లి సెంటర్ వద్ద బస్సు దిగి కాలినడకన ఆలయానికి రావాలి.


టీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై, టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే మల్లికార్జున స్వామి ఆలయం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. భక్తులకు మౌలిక వసతులను కల్పిస్తున్నాం. ఆలయ అభివృద్ధికి స హకరిస్తున్న సీఎం కేసీఆర్, ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎమ్మెల్యే అరూరి రమేశ్, మేయర్ నన్నపునేని నరేందర్, కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు.

- ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు

ఆలయాభివృద్ధికి కృషి చేస్తున్న వారికి కృతజ్ఞతలు



మల్లికార్జునస్వామి దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపిస్తున్న ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎమ్మెల్యే అరూరి రమేశ్, ఎంపీ పసునూరి దయాకర్, ఎంపీపీ మార్నేని రవీందర్‌రావుకు కృతజ్ఞతలు. అందరి స హకారంతో బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహి స్తాం.

- గజ్జెల్లి శ్రీరాములు, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్

ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు



భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రభుత్వ, దాతల సహకారంతో మెరుగైన వసతులను కల్పిస్తున్నారు. అందరి సహాయ సహకారలతో బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం.

- ఐనవోలు ఆలయ ఇన్‌చార్జి ఈవో సదానందం

17. సర్కారియా కమిషన్

✔ కేంద్రప్రభుత్వం 1983, జూన్ 9న రంజిత్‌సింగ్ సర్కారియా ఆధ్వర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాల పునఃపరిశీలన దీని ముఖ్య ఉద్దేశం. ఈ కమిషన్ తన నివేదికను 230 సిఫారసులతో 1987, అక్టోబర్ 27న సమర్పించింది.

18. ఆర్థిక సంఘం

✔ 280, 281 అధికరణలు ఆర్థిక సంఘం గురించి వివరిస్తున్నాయి. ప్రతి ఐదేండ్లకోసారి రాష్ట్రపతి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు. ఇది కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆదాయ వనరుల పంపిణీ విషయంలో రాష్ట్రపతికి తగిన సిఫారసులు చేస్తుంది.

19. అంతర్రాష్ట్ర మండలి

✔ నిబంధన 263 ప్రకారం అంతర్రాష్ట్ర మండలి ఏర్పాటయ్యింది. దీన్ని 1990, మే 28న రాష్ట్రపతి ఏర్పాటు చేశారు. రాష్ట్రాల మధ్య సమన్వాయం లేదా సమానత్వం సాధించడం దీని లక్ష్యం.

20. నీతి ఆయోగం

✔ ప్రణాళిక సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో 'నీతి ఆయోగ్' (NITI Ayog- National Institution of Transforming India Ayog)ను 2015, జనవరి 1 నుంచి అమల్లోకి తెచ్చారు. పేదరిక నిర్మూలన, అసమానతల తొలగింపు దీని లక్ష్యాలు. నీతి ఆయోగ్‌కు చైర్మన్‌గా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు.


For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

హైకోర్టు నిర్మాణం, విధులను వివరించే అధికరణలు?



ధరావత్ సైదులు నాయక్
జూనియర్ లెక్చరర్
పుల్కల్
సంగారెడ్డి జిల్లా



INTER SPECIAL
Sr. CIVICS

2 మార్కుల ప్రశ్నలు-జవాబులు

కేంద్రప్రభుత్వం

1. ప్రధాన మంత్రి నియామకం

✔ లోక్‌సభలో మెజారిటీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమిస్తారు. కేంద్రప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణ అధిపతి ప్రధానమంత్రి.

2. కేంద్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?

✔ కేంద్ర మంత్రిమండలిలో మూడు రకాల మంత్రులు ఉంటారు.

1) క్యాబినెట్ మంత్రులు
2) డిప్యూటీ మంత్రులు
3) స్టేట్ మంత్రులు

3. మంత్రమండలి అర్హతలు

✔ మంత్రులుగా నియమితులయ్యేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి. అవి..

1) పార్లమెంట్ ఉభయసభల్లో ఒకదానిలో సభ్యత్వం కలిగి ఉండాలి.
2) ఒకవేళ సభ్యత్వం లేనట్లయితే కార్యాలయంలో విధులు చేపట్టిన ఆరునెలల్లోపు పార్లమెంట్ ఉభయ సభల్లో ఏదో ఒకదానికి ఎన్నిక కావాలి.

4. సమష్టి బాధ్యత అంటే ఏమిటి?

✔ పార్లమెంటరీ ప్రభుత్వ లక్షణాల్లో అత్యంత ప్రధానమైనదే సమష్టి బాధ్యత. ఈ నియమాన్ని బ్రిటిష్ రాజ్యాంగం నుంచి స్వీకరించారు. అధికరణ 75(3) ప్రకారం మంత్రిమండలి లోక్‌సభకు సమష్టి బాధ్యత వహిస్తుంది.

5. కోరం అంటే?

✔ సభ సమావేశాల నిర్వహణకు కావాల్సిన కనీస సభ్యుల హాజరు సంఖ్యయే కోరం. అంటే 1/10వ వంతు అని అర్థం. సభలో కోరం ఉంది/లేనిది నిర్ధారించే అధికారం స్పీకర్ లేదా చైర్మన్‌కు ఉంటుంది.

6. సమావేశాలు

✔ పార్లమెంట్ సమావేశాల తేదీ, సమయాలు రాష్ట్రపతి ద్వారా నిర్ణయించబడుతాయి. పార్లమెంట్ ఏడాదికి మూడుసార్లు సమావేశమవుతుంది.

1) ఫిబ్రవరి–మార్చి – బడ్జెట్ సమావేశాలు
2) నవంబర్–డిసెంబర్ – శీతాకాల సమావేశాలు
3) జూలై–ఆగస్టు – వర్షాకాల సమావేశాలు

7. స్పీకర్

✔ స్పీకర్ పదవిని.. బ్రిటిష్ కామన్ సభ స్పీకర్ పదవిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేశారు. లోక్‌సభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ గురించి 93–97 అధికరణలు వివరిస్తున్నాయి.

8. రాజ్యసభ నిర్మాణం

✔ నిబంధన 80 రాజ్యసభ ఏర్పాటు గురించి తెలియజేస్తుంది. రాజ్యసభను ఎగువసభ, పెద్దల సభ, శాశ్వత సభ అని అంటారు. దీని గరిష్ఠ సభ్యుల సంఖ్య 250. ప్రస్తుతం 245 మంది సభ్యులు ఉన్నారు.

9. లోక్‌సభ నిర్మాణం

✔ ప్రజల సభ అని పిలిచే లోక్‌సభలో గరిష్ఠంగా 552 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం 545 మంది సభ్యులు ఉన్నారు. ఆంగ్లో ఇండియన్ తెగకు చెందిన ఇద్దరిని రాష్ట్రపతి నియమిస్తారు.

10. లోక్‌సభ సభ్యుల అర్హతలు

✔ లోక్‌సభ సభ్యులుగా పోటీచేసే వ్యక్తులు కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.

1) భారత పౌరుడై ఉండాలి.
2) 25 ఏండ్ల వయస్సు పూర్తిచేసుకుని ఉండాలి.
3) పార్లమెంట్ నిర్ణయించిన ఇతర అర్హతలు ఉండాలి.

11. రాజ్యసభ సభ్యుల అర్హతలను తెల్పండి?

1) భారత పౌరసత్వాన్ని కలిగి ఉండాలి.
2) 30 ఏండ్లు నిండి ఉండాలి.
3) పార్లమెంట్ ఎప్పటికప్పుడు నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అర్హతలను గురించి రాయండి?

✔ సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు కావాల్సిన అర్హతలు..

1) భారత పౌరుడై ఉండాలి.
2) ఏదైనా హైకోర్టులో ఐదేండ్లు న్యాయమూర్తిగా పని చేసి ఉండాలి. లేదా
3) ఏదేని హైకోర్టులో పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.
4) రాష్ట్రపతి దృష్టిలో ప్రముఖ ధర్మశాస్త్రవేత్త అయి ఉండాలి.

13. కోర్ట్ ఆఫ్ రికార్డ్

✔ దేశ అత్యున్నత న్యాయస్థానం కోర్ట్ ఆఫ్ రికార్డ్‌గా పనిచేస్తుంది. అంటే తీర్పులు నమోదు చేయబడి, భద్రపర్చబడతాయి. దీన్నే కోర్ట్ ఆఫ్ రికార్డ్ అంటారు.

14. న్యాయ సమీక్షాధికారం అంటే ఏమిటి?

✔ న్యాయసమీక్షాధికారానికి పుట్టినిల్లు అమెరికా దేశం. శాసన సభలు రూపొందించే చట్టాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే అవి చెల్లవని న్యాయస్థానాలు కొట్టివేయడాన్ని న్యాయ సమీక్షాధికారం అంటారు.

15. హైకోర్టు న్యాయమూర్తుల అర్హతలు

✔ హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించబడేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి.

1) భారత పౌరుడై ఉండాలి.
2) ఏదైనా ఒక న్యాయ కార్యాలయంలో పదేండ్లు పని చేసి ఉండాలి.
3) ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ హైకోర్టుల్లో వరుసగా పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.

16. హైకోర్టుకు ఉన్న ఏవైనా మూడు పరిపాలన విధులను రాయండి?

1) కింది కోర్టుల సమాచారాన్ని తెప్పించుకోవడం
2) ఒక కేసుని ఒక కోర్టు నుంచి మరో కోర్టుకు బదిలీ చేయడం
3) కింది న్యాయస్థానాలకు సంబంధించిన దస్త్రాలు, రికార్డులను పరిశీలించడం

17. హైకోర్టు

✔ రాష్ట్రస్థాయి న్యాయవ్యవస్థలో హైకోర్టు అత్యున్నతమైనది. 214–231 వరకుగల అధికరణలు హైకోర్టు నిర్మాణం, విధులను గురించి వివరిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో 24 హైకోర్టులు ఉన్నాయి.

రాష్ట్రప్రభుత్వం

1. గవర్నర్ నియామకం గురించి రాయండి?

✔ రాష్ట్రప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన అధిపతి గవర్నర్. 155 అధికరణ ప్రకారం గవర్నర్‌ను రాష్ట్రపతి నియమిస్తాడు. ఈ విషయంలో రాష్ట్రపతి ప్రధానమంత్రి సలహాను పాటిస్తారు.

2. గవర్నర్ వివేచణాధికారాలు?

1) ముఖ్యమంత్రిని ఎంపిక చేయడం
2) రాష్ట్ర మంత్రిమండలిని తొలగించడం
3) శాసనసభను రద్దుచేయడం
4) రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాల్సిందిగా రాష్ట్రపతికి సలహా ఇవ్వడం

3. రాష్ట్ర కార్యనిర్వహణ శాఖ

✔ రాష్ట్రప్రభుత్వ కార్యనిర్వహణ అధికారాలన్నీ గవర్నర్ ఆధీనంలో ఉంటాయి.

1) ముఖ్యమంత్రిని నియమిస్తాడు.
2) ముఖ్యమంత్రి సలహా మేరకు మంత్రులను నియమిస్తాడు.

4. గవర్నర్ శాసననిర్మాణ అధికారాలు ఏవేనా రెండు రాయండి.

1) గవర్నర్ శాసనసభను సమావేశపరుస్తాడు. వాయిదా వేస్తాడు. శాసనసభను రద్దు చేస్తాడు.
2) శాసనమండలిలో 1/6వ వంతు సభ్యులను నామినేట్ చేస్తాడు.

5. ముఖ్యమంత్రి

✔ రాజ్యాంగంలోని 163, 164 అధికరణలు ముఖ్యమంత్రి పదవిని గురించి తెలుపుతాయి. 164 అధికరణ ప్రకారం గవర్నర్ రాష్ట్ర శాసన సభలో మెజార్టీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తాడు.

6. రాష్ట్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?

1) ముఖ్యమంత్రి 2) క్యాబినెట్ మంత్రులు
3) రాష్ట్రమంత్రులు

7. విధానసభ నిర్మాణాన్ని తెల్పండి?

✔ విధానసభను అసెంబ్లీ అని అంటారు. ప్రతి రాష్ట్రానికి ఒక విధానసభ ఉంటుంది. విధాన సభ సభ్యుల సంఖ్య కనీసం 60, గరిష్టంగా 500కు మించరాదు. తెలంగాణ విధానసభ సభ్యుల సంఖ్య 119. విధానసభ సభ్యులను ఎమ్మెల్యేలు అంటారు.

8. విధానసభ సభ్యుల అర్హతల గురించి రాయండి?

✔ విధానసభ సభ్యులుగా పోటీచేసే అభ్యర్థి కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.

1) భారత పౌరుడై ఉండాలి.
2) 25 ఏండ్ల వయస్సు కలిగి ఉండాలి.
3) లాభాన్నిచ్చే పదవిలో ఉండరాదు.
4) పార్లమెంట్ నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

నోట్: ఒక వ్యక్తి ఏకకాలంలో పార్లమెంట్ ఉభయసభల్లోనూ లేదా రాష్ట్ర శాసనసభలో సభ్యుడిగా ఉండరాదు.

9. శాసనసభ స్పీకర్

✔ శాసనసభ కార్యకలాపాల నిర్వహణ కోసం విధానసభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ సభను హుందాగా నిర్వహిస్తాడు. శాసనసభ తీర్మానం ద్వారా అతడిని తొలగించవచ్చు.

10. శాసనమండలి/విధాన పరిషత్తు

✔ విధాన పరిషత్తు అనేది ఎగువ సభ దేశంలో 7 రాష్ట్రాల్లో విధాన మండలి ఉంది. అవి 1) తెలంగాణ 2) బీహార్ 3) ఉత్తరప్రదేశ్ 4) కర్ణాటక 5) మహారాష్ట్ర 6) ఆంధ్రప్రదేశ్ 7) జమ్ముకశ్మీర్

11. విధాన పరిషత్తు సభ్యుల అర్హతలను తెల్పండి?

1) భారతీయ పౌరసత్వం ఉండాలి.
2) 30 ఏండ్ల వయస్సు నిండి ఉండాలి.
3) పార్లమెంట్ కాలానుగుణంగా నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. విధాన పరిషత్తు నిర్మాణాన్ని తెల్పండి?

1) 1/3వ వంతు స్థానిక సంస్థల సభ్యులు (ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్)
2) 1/3వ వంతు శాసనసభ్యులు (ఎమ్మెల్యే)
3) 1/12వ వంతు ఉపాధ్యాయులు
4) 1/12వ వంతు పట్టభద్రులు
5) 1/6వ వంతు గవర్నర్ నామినేట్ చేస్తారు.

13. కేంద్ర జాబితాపై ఒక నోట్ రాయండి?

✔ జాతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు కేంద్ర జాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంట్‌కు ఉంది. రాజ్యాంగం ప్రారంభంలో ఇవి 97 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 99 ఉన్నాయి.
ఉదా: ద్రవ్యం, బ్యాంకింగ్, నాణేలు, రైల్వేలు, తంతితపాలా మొదలైనవి.

14. రాష్ట్ర జాబితా

✔ ప్రాంతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు రాష్ట్రజాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలను తయారుచేసే అధికారం పార్లమెంట్‌కు, రాష్ట్రశాసనసభలకు ఉంది. ఇవి ప్రారంభంలో 66 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 61 ఉన్నాయి.
ఉదా: వ్యవసాయం, పోలీసు, శాంతిభద్రతలు మొదలైనవి.

15. ఉమ్మడి జాబితా

✔ ఉమ్మడి జాబితాను రాజ్యాంగ నిర్మాతలు ఆస్ట్రేలియా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితాల్లో పేర్కొనని అంశాలు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు ఉంది.
ఉదా: విద్య, వివాహం, విడాకులు, తూనికలు, కొలతలు మొదలైనవి.

16. అవశిష్ట అంశాలు

✔ అవశిష్ట అంశాలను కెనడా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. ఒక అంశం అవశిష్ట అంశమా! కాదా! అని నిర్ధారించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. వీటిపై పార్లమెంట్‌కు మాత్రమే శాసన అధికారం ఉంది.
ఉదా: అంతరిక్ష యానం.

వృద్ధ దంపతుల దారుణ హత్య!

- మద్యం తాగించి..
- ఒకరి తరువాత ఒకరిని హతమార్చి..
- విచక్షణారహితంగా కత్తిపోట్లు
- సోమిడిలో దారుణం
- పోలీసుల అదుపులో నిందితులు

(వరంగల్ ప్రధాన ప్రతినిధి-నమస్తే తెలంగాణ)

నగరంలో మరో డబుల్ మర్డర్. ఆస్తికోసం ప్రేమానురాగాలు కత్తికి ధారపోసిన ఘటన. ప్రేమతో మద్యం తాగించి, నమ్మించి గొంతుకోసిన దారుణకాండ. సోమిడి గ్రామం నెత్తుటి కళ్ల భానోదయాన్ని చూసింది. ఇద్దరు వృద్ధ దంపతులు కత్తిపోట్లకు గురై, అక్కడికక్కడే ప్రాణాలు విడిచిన ఘటన కలకలం రేపింది. అనుమానితులను పోలీసులు ప్రాథమికంగా గుర్తించినా.. అది వారి పనేనా, లేక కత్తితిరిగిన దుండగులెవరైనా ఉన్నారా? స్కెచ్ ఎవరు వేశారు? ఉసిగొల్పిందెవరు..? అనే విషయాలు ఆరా తీస్తున్నారు. అనేక మూలాల్ని సమగ్ర విచారణలో తేల్చేప్రయత్నం చేస్తున్నారు. అనుమానిత కుటుంబ సభ్యుల్ని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.





రక్తపు మడుగులో సుంచు ఎల్లయ్య, భార్య పూలమ్మ మృతదేహాలు

అసలేం జరిగింది..?

కాజీపేట మండలం సోమిడిలో సోమవారం రాత్రి వృద్ధ దంపతులు దారుణ హత్యకు గురయ్యారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమిడికి చెందిన రైల్వే రిటైర్డ్ ఉద్యోగి సుంచు ఎల్లయ్య(70) మొదటి భార్య ఎల్లమ్మ మరణించడంతో పూలమ్మ(45)ను పదేళ్ల కిందట రెండో పెళ్లి చేసుకున్నాడు. మొదటి భార్య ఎల్లమ్మకు ముగ్గురు కొడుకులు. రెండో భార్య పూలమ్మకు సంతానం లేదు. అందరూ సమీపంలోనే నివసిస్తున్నారు. కొద్ది రోజుల కిందట ఎల్లయ్య తనకున్న భూమిని అమ్మగా వచ్చిన డబ్బులను ముగ్గురు కొడుకులకు పంచాడు. ఈ క్రమంలో రెండో కుమారుడు శ్రీనివాస్‌తో పాటు ఆయన కుమారుడు(ఐటీఐ విద్యార్థి) తమకు పంపకాల్లో అన్యాయం జరిగిందంటూ కక్ష పెంచుకున్నారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి శ్రీనివాస్ కుమారుడు మద్యం తీసుకుని తాతయ్య ఎల్లయ్య ఇంటికి వెళ్లాడు. వారితో మద్యం తాగించాడు. నానమ్మ పూలమ్మ బాత్‌రూం వద్దకు వెళ్లగా వెంట తెచ్చుకున్న కత్తితో ఆమెపై దాడి చేసి హతమార్చాడు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న తాతపై కత్తితో దాడి చేసి చంపాడు. అనంతరం ఇంటికి వెళ్లిపోయాడు. కాగా, మంగళవారం ఉదయం ఎల్లయ్య ఇంట్లో పాలు పోసేందుకు వచ్చిన మహిళ రక్తం మడుగులో పడి ఉన్న దంపతులను చూసి స్థానికులకు సమాచారం ఇచ్చింది. సమాచారం అందుకున్న డీసీపీ వెంకట్‌రెడ్డి, ఏసీపీ సత్యనారాయణ, ఇన్‌స్పెక్టర్ అజయ్ సహా పలువురు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికులు, కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించారు. డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీం సిబ్బంది ఆధారాలు సేకరించాయి. డాగ్‌స్క్వాడ్ కుక్క రెండో కుమారుడు శ్రీనివాస్ ఇంటికి వెళ్లడంతో పోలీసులు అక్కడికి వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ రక్తపు మరకలు కనిపించాయి. ఘటనా స్థలం నుంచి రక్తం మరకలు పడిన డోర్‌కర్టన్, చెప్పులు, వాటర్‌బాటిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

మెరుపువేగంతో కదిలిన పోలీసులు

సోమిడిలో జరిగిన దారుణంపై పోలీసులు వెంటనే రంగంలోకి దిగి అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. వృద్ధదంపతులకు ముగ్గురు కొడుకులు. సుంచు రమేశ్, సుంచు శ్రీనివాస్, సుంచు తిరుపతి. వారితోపాటు వీరి కుటుంబ సభ్యుల వివరాలు, ఇటీవలి కాలంలో కుటుంబంలో జరుగుతున్న పరిణామాలు ఆరా తీశారు. ఒకవైపు స్థానికుల్ని విచారిస్తూనే మరోవైపు వారి కుటుంబ నేపథ్యం, మొదలైన అంశాలను విశ్లేషిస్తున్న క్రమంలో ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఎల్లయ్య రైల్వేలో పనిచేసి, విరమణ పొందడంతో పాటు ఆయనకు స్థానికంగా ఉన్న స్థిరాస్తిని అమ్మగా భారీగా డబ్బులు వచ్చాయి. ఆ సొమ్ము పంపకాల్లో తేడాలు రావడంతో తరచూ గొడవలు జరిగేవని అనుమానించారు. ఆ కోణంలో దర్యాప్తు మొదలుపెట్టగా అసలు విషయం తెలిసింది. ఇందులో భాగస్వామ్యమైంది ఎవరనేదిపై ప్రాథమికంగా ఒక అంచనాకు వచ్చినా.. తర్వాత పరిణామాలు ఎటు తిరుతాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.

ఒక్కరిపనేనా..?

పోలీసులు ప్రాథమిక విచారణలో గుర్తించినట్లు ఈ దారుణానికి ఒడిగట్టింది కేవలం ఆస్తి తగాదాకోసమేనా..?, ఇందులో ఎవరెవరు భాగస్వాములయ్యారు..?, చేయి తిరిగిన వారు ఎవరైనా స్కెచ్ వేసి ప్రత్యక్ష, పరోక్ష సహకారం అందించారా..? అన్న కోణంలోనూ పోలీసులు ఆరా తీస్తున్నారు. శ్రీనివాస్ కొడుకు వయస్సు రీత్యా, అనుభవం రీత్యా చూసినా అతనొక్కడే ఈ ఘటనకు పాల్పడి ఉంటాడా? లేదా ఇతనికి మరెవరైనా సహకరించి ఉంటారా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. పోలీసు ఉన్నతాధికారులు మొదట కుటుంబ సభ్యులందరినీ విచారించి, అందులో అనుమానిత శ్రీనివాస్, అతని కొడుకును తమ వద్దే ఉంచుకోవడంలో ఆంతర్యం స్పష్టంగా కనిపిస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం పోలీసుల ప్రాథమిక విచారణలో ఎల్లయ్య మనువడు నేరాన్ని అంగీకరించినట్లు తెలుస్తోంది. తండ్రి శ్రీనివాస్‌నూ విచారిస్తున్నట్లు సమాచారం.

ఆ డబుల్ మర్డర్లను గుర్తుచేసిన ఘటన

వరంగల్ నగరానికి డబుల్ మర్డర్ ఘటనలు కొత్తేమీ కాదు. రౌడీల ఆగడాలకు సంకేతంగా, సంచలనాలకు గుర్తుగా గతంలో అనేకం జరిగాయి. రౌడీషీటర్ గడ్డం జగన్, చిట్టీ గ్యాంగ్‌ల వర్గ పోరులో రాష్ట్రంలో నాలుగు డబుల్ మర్డర్ ఘటనలు సంచలనం రేపాయి. కాలక్రమంలో రౌడీషీటర్ల వ్యవహారం, పోలీసు తూటాలకు వారి జీవన పరిసమాప్తం ఘటనలూ తెలిసినవే. రెండేళ్ల క్రితం (ఫిబ్రవరి9, 2014) సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆస్తికోసం అయినవారే అతికిరాతంగా ఇద్దరు వృద్ధులు (శ్రీనివాసరావు, ప్రేమలత)ను దారుణంగా హత్య చేశారు. తమకేమీ తెలియదని నమ్మించారు. అలాంటి ఘటనే సోమిడి ఘటనలోనూ రిపీట్ అయిందని, కాకపోతే 'పిల్ల'చేష్టలతో స్కెచ్ అంతగా తిరక్కపోవడంతో అసలు విషయం బయటపడి, పోలీసులకు పెద్ద పనికల్పించలేదని తెలుస్తోంది. ఐటీఐ చదువుతున్న మనవడే ఈ దారుణానికి ఎలా ఒడిగడతాడు? అని పోలీసులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. తమకేమీ తెలియనట్టు ఆ కుటుంబం వ్యవహరిస్తోంది. వృద్ధులు చనిపోయారని నిర్ధారించుకున్న ఆ యువకుడు ఇంట్లోకి వెళ్లి పడుకొని తెల్లారి అందరి కన్నా ముందే కాలేజీకి వెళ్లడాన్ని బట్టి చూస్తే అనేక అనుమానాలు వ్యక్తం చేయాల్సి వస్తోందని పోలీసులు పేర్కొంటున్నారు.

అభివృద్ధిపై అపోహలొద్దు

- వారానికి మూడురోజులు 44వ డివిజన్‌లోనే ఉంటా..
- దత్తత తీసుకొని కార్యాలయం ఏర్పాటు చేస్తా
- ఉప ఎన్నిక ప్రచారంలో ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్

నయీంనగర్, జనవరి 02: 44వ డివిజన్ అభివృద్ధిపై అపోహలు వద్దని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ పేర్కొన్నారు. డివిజన్‌ను దత్తత తీసుకొని అభివృద్ధిలో ముందుంచుతానని స్పష్టం చేశారు. ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా 3, 4 బూత్‌లలోని శ్రీనగర్‌కాలనీ, ప్రేమ్‌నగర్‌కాలనీల్లో బూత్ ఇన్‌చార్జిలతో కలిసి మంగళవారం ఉదయం, సాయంత్రం ప్రచారం నిర్వహించారు. ఇదే డివిజన్‌లో నివాసం ఉంటున్న కేయూ ఉద్యోగులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మహిళా అభ్యర్థి అని అనుమానం అవసరం లేదని, డివిజన్‌లో కార్యాలయం స్థాపించి వారానికి మూడు రోజులు అందుబాటులో ఉంటానని చెప్పారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యాయని, డివిజన్‌లో 650 మందికి పైగా లబ్ధిదారులున్నారని గుర్తుచేశారు. అనిశెట్టి సరితను గెలిపించుకుంటే గతంలో ప్రారంభమైన పనులు పూర్తవుతాయని, కొత్త పనులు ప్రారంభించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గెలుపు ఎప్పుడో ఖాయమైందని, కేవలం మెజార్టీ కోసమే అభ్యర్థిస్తున్నట్లు చెప్పారు. భర్త ఆశయాలను బతికించుకోవాలనే తపన సరితలో ఉందని, డివిజన్ ప్రజలంతా దీవించి, మెజారిటీ ఇవ్వాలని కోరారు. ప్రేమ్‌నగర్ కాలనీ నుంచి సూరం జానార్దన్‌రెడ్డి-ఉమతో పాటు 20 మంది టీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుండు సుధారాణి, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవారెడ్డి, కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, పశ్చిమ ఇన్‌చార్జి ఎడవెల్లి కృష్ణారెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ అజీజ్‌ఖాన్, కార్పొరేటర్లు వీరగంటి రవీందర్, బోయినపల్లి రంజిత్‌రావు, సిరంగి సునీల్, మిర్యాలకార్ దేవేందర్, మాజీ కార్పొరేటర్ మేకల బాబురావు, ఎన్ సతీష్, బీ యాదగిరి, కమురున్నీసాబేగం, ఉమారెడ్డి, తుమ్మల శోభారాణి, శోభ, శాతిరి భిక్షపతి, చెరుకు శ్రీను, గుంటి శ్రీను, వెంకన్న, కందికొండ పెద్దరాజు, ఎం అనిల్, గణేశ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

బూత్‌ల వారీగా ఇన్‌చార్జిలు

44వ డివిజన్‌లో మొత్తం 9 బూత్‌లు ఉన్నాయి. ఒక్కో బూత్‌కు ఇద్దరు చొప్పున కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లకు ప్రచార బాధ్యతలు అప్పగించారు. వీరితో కలిసి రోజుకో రెండు బూత్‌లు ఎమ్మెల్యే, రెండు బూత్‌లు అభ్యర్థి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉదయం 8 నుంచి 11 గంటల దాకా, సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు ఇంటింటా ప్రచారం కొనసాగిస్తున్నారు. 1వ బూత్ ఇన్‌చార్జిలుగా ఆర్ సదానందం, సీత రమేశ్, జానకిరాములు, 2వ బూత్ మిర్యాలకార్ దేవేందర్, మాడిశెట్టి శివశంకర్, 3వ బూత్ దాస్యం విజయ్‌భాస్కర్, బియాబానీ, 4వ బూత్ బోయినపల్లి రంజిత్‌రావు, సిరంగి సునీల్, 5వ బూత్ విద్యాసాగర్, బొర్ర ఐలయ్య, 6వ బూత్ కేతిరెడ్డి వాసుదేవారెడ్డి, వీరగంటి రవీందర్, 7వ బూత్ ఉడుతల సారంగపాణి, సీహెచ్ ఆనంద్, 8వ బూత్ బోడ డిన్న, శ్రావన్‌కుమార్, 9వ బూత్ ఎండీ సిరాజ్, మేకల బాబురావులను నియమించారు.



44వ డివిజన్‌లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్



ప్రచారంలో పాల్గొన్న టీఆర్‌ఎస్ అభ్యర్థి అనిశెట్టి సరిత, నాయకురాలు గుండు సుధారాణి

నన్ను పెళ్లి చేసుకో..

లేకపోతే చంపుతా..?

- నీ కుటుంబాన్ని, నిన్ను చేసుకున్నవాడినీ లేపేస్తా..
- రౌడీల మాటకు భయపడిన యువతి ఆత్మహత్యాయత్నం

(వరంగల్ ప్రధాన ప్రతినిధి-నమస్తే తెలంగాణ)

'నన్ను పెళ్లి చేసుకో.. లేదంటే నిన్ను, నువ్వు చేసుకున్న వాడినీ చంపేస్తా? నీ కుటుంబ సభ్యుల్లో ఎవరినీ బతకనీయ' అంటూ యువతిని ఓ రౌడీలు భయభ్రాంత్రులకు గురిచేయగా, హడలెత్తిపోయిన యువతి, నిద్రమాత్రలు మింగింది. ప్రస్తుతం ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతోంది. నగరంలో జరిగిన ఈ ఘటన తీవ్ర చర్చనీయాంశమైంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధి ఎస్‌ఆర్‌ఆర్‌తోటకు చెందిన ఓ యువతిని స్థానికంగా ఉండే ఓ యువకుడు పెళ్లి చేసుకోవాలని నిత్యం వేధించేవాడు. ఆ యువకుడి ముగ్గురు అన్నదమ్ముల్లో పెద్దవాడు ఆమెను పెళ్లిచేసుకోవాలని, లేదంటే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించాడు. ఆ అన్నదమ్ముల్లో రెండోవాడు తాను రౌడీ షీటర్ అని, తనకు రౌడీలతో సంబంధాలున్నాయని, మర్యాదగా తన అన్నను పెళ్లిచేసుకోకపోతే 'మీ ఇంట్లో ఎవర్నీ బతకనీయ'అని గతంలో బెదిరించాడు. ఒకటికి రెండుసార్లు సదరు యువతి ఇంటికి వెళ్లి ఆ యువతి తల్లిని, తమ్ముడిని తీవ్రంగా గాయపరిచాడు. వారు పోలీసులకు ఫిర్యాదు చేస్తే పోలీసులు ఆ రెండు కుటుంబాలను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. మరోసారి ఇలా జరగకూడదని హెచ్చరించి పంపించారు. ఆ యువతికి ఇటీవలే పెళ్లి సంబంధం కుదిరింది. ఎంగేజ్‌మెంట్ అయింది. సద్దుమణిగిందనుకున్న వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. డిసెంబర్ 31 అర్ధ రాత్రి ఆ యువకుడు తిరిగి ఆ యువతి ఇంటికి వెళ్లి గొడవ పడ్డాడు. 'నన్ను మర్యాదగా పెళ్లి చేసుకో.. లేదంటే నీ బిడ్డను ఎవరికి ఇచ్చి పెళ్లి చేసినా సరే వాణ్ని చంపేస్తా? నీ బిడ్డపై యాసిడ్ పోస్తా. అడ్డొస్తే నీ కొడుకును, ఇంట్లో ఎవర్నీ బతకనీయ' అంటూ బెదిరించి, నానా హంగామా చేశాడు. తాను చనిపోయినా ఫర్వాలేదు.. తన వాళ్లను రక్షించుకోవాలనే ఉద్దేశంతో ఆ యువతి మంగళవారం ఉదయం నిద్రమాత్రలు మింగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఎంజీఎం దవాఖానకు తరలించారు. 'నా బిడ్డ ప్రాణాలుంటాయో.. పోతాయో తెల్వదయ్యా. వాళ్లసలే రౌడీలు. ఎప్పుడు ఎవరి ప్రాణాలు తీస్తారో అని భయంగా ఉంది. పోలీసులకు చెప్పినా ''వాళ్లు మమ్మల్ని ఏమీ చేయరు'' అని బెదిరిస్తున్నారు' అని ఆ యువతి కుటుంబం బిక్కు బిక్కుమంటున్నది.

ఇంక్రిమెంట్ ప్రకటించడంపై హర్షం

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞులు తెలిపిన టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీ

వరంగల్ సబ్‌అర్బన్, నమస్తేతెలంగాణ: వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించడంలో సఫలీకృతులైన విద్యుత్ ఉద్యోగులకు సీఎం కేసీఆర్ ఇంక్రిమెంట్ ప్రకటించడంపై టీఎస్ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు హర్షం వ్యక్తం చేశారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని నక్కలగుట్టలోని విద్యుత్ భవన్ కార్యాలయంలో నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్‌రావును సీజీఆర్‌ఎఫ్ చైర్మన్ కందుల కృష్ణయ్య, ఫైనాన్స్ మెంబర్ చరణ్‌దాస్, సీజీఎంలు తిరుపతిరెడ్డి, మోహన్‌రావు మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ.. రైతులకు 24 గంటల ఉచిత నిరంతర విద్యుత్‌ను అందించడంలో విజయం సాధించడంపై సీఎం కేసీఆర్ హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగులు సాధించిన ఘనతకు ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ డీ ప్రభాకర్‌రావు సూచనల మేరకు సీఎం కేసీఆర్ విద్యుత్ ఉద్యోగులకు ఒక ఇంక్రిమెంట్ ప్రకటించినట్లు ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారుల సేవలకు పునరంకితమై నిబద్ధతతో పని చేస్తూ నాణ్యమైన విద్యుత్ అన్ని కేటగిరీల వినియోగదారులకు అందించాలని సూచించారు.



సీఎండీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎన్పీడీసీఎల్ ప్రతినిధులు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గంగారపు రమేశ్

హసన్‌పర్తి, జనవరి 2: మహిళలు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గంగారపు రమేశ్ అన్నారు. మండలంలోని దేవన్నపేట జెడ్పీఎస్‌ఎస్ పాఠశాల ఆవరణలో పింగిళి బాలికల జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలను, చెత్తచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. సమాజ అభివృద్ధిలో స్త్రీ పాత్ర అనే అంశంపై ఉపాధ్యాయుడు నాగేశ్వర్ ప్రసంగించారు. సేవా విషయంలో మథర్‌థెరిస్సాను, క్రీడా స్ఫూర్తికి పీవీ సింధులాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అలాగే క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రతినిధి గీత, పీఎస్‌ఎస్‌టీ అధ్యాపకులు మొగిళితో పాటు 100 మంది వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు 5కే రన్

పాల్గొననున్న మేయర్, కలెక్టర్

వరంగల్,నమస్తేతెలంగాణ : స్వచ్ఛ సర్వేక్షన్-18పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బుధవారం ఉదయం 8 గంటలకు నిట్ నుంచి పబ్లిక్ గార్డెన్ వరకు 5కే రన్‌ను నిర్వహిస్తున్నట్లు బల్దియా అడిషనల్ కమిషనర్ నాగేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. బల్దియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ రన్‌లో మేయర్ నన్నపునేని నరేందర్, కలెక్టర్ ఆమ్రపాలి పాల్గొంటారని పేర్కొన్నారు. 5కే రన్‌లో ప్రజలు, బల్దియా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాలని ఆయన ప్రకటనలో కోరారు.

ఏఐఎస్‌ఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ

కమలాపూర్ : మండలకేంద్రంలో ఈనెల 6, 7 తేదీల్లో కాకతీయ విశ్వవిద్యాలయం లో జరిగే ఏఐఎస్‌ఎఫ్ జాతీయ సమితి సమావేశాలకు సంబంధించిన పోస్టర్లను మంగళవారం ఏఐఎస్‌ఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు మాట్ల మహేశ్వర్, మాట్ల సాయికిరణ్, ఆదర్శ్, పవన్, సతీశ్, ప్రవీణ్, సాయితేజ, చందు, ప్రశాంత్ పాల్గొన్నారు.

నూతన భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలి

మేయర్ నన్నపునేని నరేందర్

వరంగల్,నమస్తేతెలంగాణ : కార్పొరేషన్ కార్యాలయంలో నూతనంగా నిర్మిస్తున్న భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని మేయర్ నన్నపునేని నరేందర్ అన్నారు. మంగళవారం ఆయన కార్పొరేషన్ ఆవరణలో నిర్మిస్తున్న కొత్త కౌన్సిల్‌హాల్, మేయర్, డిప్యూటీ మేయర్, అధికారుల చాంబర్లను పరిశీలించారు. కొద్దికాలంగా నత్తనడకన సాగుతున్న నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కార్పొరేషన్ భవనాలతో పాటు ఖాళీగా ఉన్న స్థలాన్ని పక్కా కొలతలతో మ్యాపులు రూపొందించాలని అధికారులకు ఆదేశించారు. కొత్తగా నిర్మిస్తున్న భవన సముదాయాలతో పాటు ఖాళీ స్థలాల్లో గ్రీనరీకి ప్రణాళిక రూపొందించాలని అన్నారు. కార్పొరేషన్‌కు కార్యాలయానికి వచ్చే వారు ఆహ్లాదకర వాతావరణంలో పనులు చేసుకునేలా ఉండాలని అన్నారు. నూతన భవనాల్లో పలు మార్పులు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఖాజా సిరాజొద్దీన్, ఎస్ఈ శివరాజ్, ఈఈ లింగమూర్తి, డీఈ రవీందర్, ఏఈ సారంగం తదితరులు పాల్గొన్నారు.



భవన మ్యాపును పరిశీలిస్తున్న మేయర్



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

'చలో జమ్మికుంట' కరపత్రం ఆవిష్కరణ

కమలాపూర్ : ఆరెకులస్తుల సమస్యల పరిష్కారానికి ఈనెల7న ఆరె క్షత్రియ, ఆరె మరాఠా యువజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో జమ్మికుంటలో నిర్వహించనున్న చలో జమ్మికుంట కరపత్రాన్ని మండలకేంద్రంలో ఆరె కుల సంఘం నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. రెండు గ్రూపులుగా ఉన్న ఆరె కులస్తులు ఒకే గ్రూపుగా ఏర్పడటం, ఓబీసీ జాబితాలో చేర్చడం వంటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరె కుల సంఘం నాయకులు అడె గోపాల్, అచ్యుతరావు, వసంతరావు, తిరుపతిరావు, రాములు, మాధవరావు, మధుకర్, ప్రశాంత్, శివాజీ, రాజు, యుగేందర్, సదానందం తదితరులున్నారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీతకార్మికుడికి తీవ్రగాయాలు

మడికొండ: తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడికి తీవ్రగాయాలైన ఘటన కడిపికొండలో మంగళవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన రంగు మల్లయ్య ఉదయం కల్లు గీసేందుకు తాటిచెట్టు పైనుంచి కింద ఉన్న బండరాయి మీద పడ్డాడు. దీంతో మల్లయ్యకు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు అతన్ని వెంటనే దవాఖానకు తరలించారు.

ఇసుక క్వారీల్లో ఆర్డీవో తనిఖీలు

ఐనవోలు : మండలంలోని నందనం గ్రామంలోని ఆకేరులోని ఇసుక క్వారీల్లో ఆర్డీవో వెంకటరెడ్డి మంగళవారం సోదాలు నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆకేరు వాగు నుంచి, వ్యవసాయ భూముల నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని రైతులు జిల్లా కలెక్టర్, జిల్లా మైనింగ్ అధికారులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై నమస్తే తెలంగాణలో 'యథేచ్ఛగా ఇసుక రవాణా' అనే శీర్షికన కథనం ప్రచురించిన విషయం విధితమే. నమస్తే కథనానికి ఆర్డీవో వెంకటరెడ్డి స్పందించి తహసీల్దార్ మక్బూల్‌ను ఇసుక క్వారీల్లో సోదాలు నిర్వహించాలని ఆదేశించారు. దీంతో తహసీల్దార్ వరుసగా ఇసుక క్వారీల్లో సోదాలు నిర్వహిస్తూ ఇసుక అక్రమ రవాణా చేసే ట్రాక్టర్లు పటుకొని కేసులు నమోదు చేశారు. ఈక్రమంలో తహసీల్ సిబ్బందితో అక్రమార్కులు వాగ్వాదానికి దిగుతుండడం, ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుండటంతో మంగళవారం సాయంత్రం స్వయంగా ఆర్డీవో వెంకటరెడ్డి తహసీల్ సిబ్బందితో కలిసి ఇసుక క్వార్రీల్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఒక ట్రాక్టర్‌ను పట్టుకొని తహసీల్దార్ కార్యాలయానికి తరలించినట్లుగా తహసీల్దార్ మక్బూల్ వివరించారు. ఈ సోదాల్లో తహసీల్దార్ మక్బూల్, ఆర్ఐ రాజేందర్, వీఆర్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ లారీ డ్రైవర్ మృతి

మడికొండ, జనవరి 02: చికిత్స పొందుతూ లారీ డ్రైవర్ మృతి చెందిన ఘటనపై మంగళవారం మడికొండ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇన్‌స్పెక్టర్ సంతోష్ కథనం ప్రకారం.. రాజస్థాన్ రాష్ట్రంలోని జల్వార్ జిల్లా అకలావ్ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ రైస్‌బాబు, క్లీనర్ రాకేశ్‌కుమార్ తమ లారీలో కాజీపేట మీదుగా వరంగల్ వెళ్తున్నారు. ఈ క్రమంలో కడిపికొండ బ్రిడ్జిపై లారీ నిలిచిపోవడంతో డ్రైవర్, క్లీనర్ లారీ కిందకు వెళ్లి సెల్ఫ్‌మోటార్ కొడుతున్నారు. దీంతో లారీ ముందుకు కదిలి రైస్‌బాబు మీద నుంచి వెళ్లడంతో రైస్‌బాబుకు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని వెంటనే ఎంజీఎంకు, అక్కడి నుంచి సికింద్రాబాద్ గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి అన్న యాకూబ్‌ఖాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ పేర్కొన్నారు. కాగా, మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

అక్షరాభ్యాస కిట్ల పంపిణీ

మడికొండ: మడికొండ, రాంపూర్, స్టేషన్ పెండ్యాలలోని ప్రైమరీ స్కూల్స్, అంగన్‌వాడీల్లోని చిన్నారులకు నల్ల మల్లారెడ్డి పబ్లికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మంగళవారం అక్షరాభ్యాసం కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి విశ్రాంత ఎంఈవో రఘుపతిరావు హాజరై మాట్లాడారు. అక్షరాభ్యాస కిట్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అక్షరాభ్యాస మేనేజర్ లక్ష్మీనర్సయ్య, నల్ల ప్రదీప్‌రెడ్డి, రవి, కోఆర్డినేటర్లు ఆరెపల్లి శ్రీనివాస్, సంద్ర పంతులు తదితరులు పాల్గొన్నారు.



కిట్లను అందజేస్తున్న రఘుపతిరావు

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాల

- సకల సదుపాయాలతో కృష్ణకాలనీలోని స్కూల్
- ఏటేటా పెరుగుతున్న అడ్మిషన్లు



కుట్టులో శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులు

వరంగల్ చౌరస్తా, జనవరి 02: కృష్ణకాలనీ ప్రభుత్వ పాఠశాల కార్పొరేట్ స్కూళ్లను తలపిస్తోంది. ప్రభుత్వం, దాతలు అందిస్తున్న సహకారంతో పాఠశాలలోని విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తూ, విద్యార్థులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. 6వ నుంచి 10వ వరకు తరగతులు నిర్వహిస్తున్న ఈ పాఠశాలలో ప్రతి యేటా 20 శాతం అడ్మిషన్లు పెరుగుతున్నాయి. ప్రస్తుతం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య సుమారు 350 మందిగా ఉంది. పాఠశాల అభివృద్ధికి అధ్యాపకుల సమష్టి కృషి ఎంతగానో దోహదపడిందంటూ పాఠశాల హెచ్ఎం గంపా అశోక్‌కుమార్ తెలిపారు. విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపడానికి సాంస్కృతిక కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలను, మాక్ పార్లమెంట్ లాంటి సదస్సులను నిర్వహిస్తూ సమాజం, ప్రపంచ పోకడపై అవగాహన కల్పిస్తున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తూ పిల్లలకు నాణ్యమైన భోజన వసతిని కల్పిస్తున్నారు.



మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు

డిజిటల్ క్లాసులు..

పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ తరగతులు బోధిస్తున్నారు. స్టడీ మెటీరియల్స్‌ను సిద్ధం చేసి వారికి ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. పాఠశాలలో డిజిటల్ క్లాసులు ప్రారంభమైనప్పటి నుంచి ఎలాంటి అవరోధాలు లేకుండా, విశ్లేషనాత్మకంగా, దృశ్య రూపకంగా చూపుతూ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా క్లాసులను నిర్వహిస్తున్నామని పాఠశాల హెచ్ఎం తెలిపారు.

దాతల సహకారం..

న్యూయార్క్‌లోని ఫ్యాషన్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ టెక్నాలజీలో ప్రొఫెసర్ అండ్ రిజిస్ట్రార్‌గా సేవలు అందిస్తున్న వంగపతి రాజశేఖర్ పాఠశాలకు అందించిన కుట్టుమిషన్ల ద్వారా పాఠశాల విద్యార్థినులకు టైలరింగ్, అల్లికలు తదితర వంటివాట్లో శిక్షణా తరగతులను కూడా నిర్వహిస్తున్నారు. అంతే కాకుండా పాఠశాలకు ప్రొజెక్టర్, ఇంటర్‌నెట్ ద్వారా డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేశారు.

ప్రభుత్వ సహకారంతో..



పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తున్నాం. అన్ని ప్రభుత్వం పాఠశాల గదులకు రూ. 15 లక్షలు మంజూరు చేసింది. త్వరలో పాఠశాల ఆవరణలోని ఆడిటోరియం పునఃనిర్మాణానికి చర్యలు తీసుకుంటామని స్థానిక ఎమ్మెల్యే కొండా సురేఖ హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించడం సంతోషకరం

– గంపా అశోక్‌కుమార్, పాఠశాల హెచ్ఎం

అతిగా మద్యం తాగి యువకుడి మృతి

మడికొండ, జనవరి 02: అతిగా మద్యం తాగి యువకుడు మృతిచెందిన సంఘటన కడిపికొండలో మంగళవారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ రాపెల్లి సంతోష్ కథనం ప్రకారం.. జనగామ జిల్లా నర్మెట్ట మండలం అబ్దుల్‌నాగారంకు చెందిన బడావత్ నరేశ్(18) కడిపికొండలోని బార్‌షాపులో పనిచేస్తూ నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో సోమవారం రాత్రి అతిగా మద్యం తాగి ఇంట్లోంచి వెళ్లిపోయాడు. మంగళవారం ఉదయం గ్రామంలోని చెరువు వద్ద శవమై ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

సెక్యూరిటీ గార్డులకు వేతనాలు సక్రమంగా ఇప్పించాలి

కాశీబుగ్గ, జనవరి02: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలో విధులు నిర్వహించే సెక్యూరిటీ గార్డుల వేతనాలను సక్రమంగా ఇప్పించాలని మార్కెట్ కార్యదర్శి పోలెపాక నిర్మలను సెక్యూరిటీ గార్డులు కోరారు. మంగళవారం సెక్యూరిటీ గార్డులు నిర్మలను తన చాంబర్‌లో కలిసి సమస్యలను వివరించారు. ప్రతి నెల వేతనాలను సక్రమంగా అందించేలా కృషి చేయాలని కోరారు. విధులు నిర్వహించినా తమకు వేతనంలో కోత విధిస్తున్నారని, దీంతో ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరిస్తానని కార్యదర్శి నిర్మల సెక్యూరిటీ గార్డులకు హామీ ఇచ్చారు.



సమస్యలను వివరిస్తున్న సెక్యూరిటీ గార్డులు

కంటి దవాఖానలో డాక్టర్ శ్రీకుమార్‌కు సన్మానం

పోచమ్మమైదాన్, జనవరి 02: పరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ వీ శ్రీకుమార్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎంపిక కావడంపై అసోసియేషన్ నాయకులు అభినందనలు తెలిపారు. మంగళవారం దవాఖానలో ఆయనకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ.. డాక్టర్ శ్రీకుమార్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు ఈగ వెంకటేశ్వర్లు, ఎస్కే హసనుద్దీన్, కొప్పు ప్రసాద్, రాఘవరావు, లచ్చిరాజు, పీవీవీ రమణ, ఆనంద్‌రెడ్డి, సదానందం, అశోక్, నాగేందర్, రాజేందర్, సుదర్శన్ పాల్గొన్నారు.

యువకుడి సమయస్ఫూర్తితో తప్పిన ప్రాణనష్టం

భూపాలపల్లిరూరల్, జనవరి 02 : ఒక యువకుడి సమయస్ఫూర్తి... ఒక కుటుంబాన్ని ప్రాణాలతో కాపాడింది. తొందరపాటుతో ప్రమాదంలో పడిన ఆ కుటుంబానికి ఆ యువకుడు పునర్జన్మనిచ్చి అందరితో అభినందనలు అందుకున్నాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కొత్తపల్లి(ఎస్ఎం) గ్రామంలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు గ్రామస్తుల కథనం ప్రకారం.. కొత్తపల్లి గ్రామానికి చెందిన అంబటి స్వరూప అనే గృహిణి తన ఇంటి ఆవరణలో బట్టలు ఉతికి ఆరేస్తుండగా పక్కనే ఉన్న విద్యుత్ వైర్‌కు తాకడంతో స్వరూప విద్యుదాఘాతానికి గురై విలవిలకొట్టుకోవడం ప్రారంభించింది. గమనించిన స్వరూప కూతురు చిన్ని(5) భయంతో పరిగెత్తుకుంటూ వచ్చి తల్లిని పట్టుకుంది. దీంతో తల్లితో సహా చిన్నపాప సైతం విద్యుదాఘాతానికి గురై ప్రాణాపాయస్థితిలో కొట్టుకుంటున్న విషయాన్ని స్వరూప భర్త సాంబయ్య గమనించాడు. వెంటనే ఇరువురి ప్రాణాలను కాపాడాలనే ఆతృతలో సాంబయ్య సైతం తల్లి, కూతుళ్లను పట్టుకోగా ముగ్గురు విద్యుదాఘాతానికి గురై ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లారు. ఈ క్రమంలో అటువైపుగా వెళ్తున్న గ్రామానికి చెందిన సారంగపాణి అనే యువకుడు ప్రమాదాన్ని గమనించాడు. వెంటనే తన సమయస్ఫూర్తిని ప్రదర్శించి పక్కనే ఉన్న కర్రను తీసుకుని విద్యుత్ వైర్‌ను తెంపివేశాడు. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయి ముగ్గురు ప్రాణాలతో బయటపడ్డారు. విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు, తోటి స్నేహితులు సారంగపాణిని అభినందించారు.

విద్యుత్ ఉద్యోగులకు సీఎం కేసీఆర్ అండ



సంబురాలు జరుపుకుంటున్న ఉద్యోగులు

పోచమ్మమైదాన్: విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై సీఎం కేసీఆర్ సానుకూలంగా వ్యవహరిస్తూ వరాలు ఇవ్వడం సంతోష దాయకమని చీఫ్ ఇంజినీర్ జీ సంపత్‌కుమార్ అన్నారు. సీఎం కేసీఆర్ విదుత్యు ఉద్యోగులకు ఇంక్రిమెంట్ ప్రకటించడంపై వరంగల్ ములుగు రోడ్డులోని ట్రాన్స్ వరంగల్ జోన్ భవనం ఆవరణలో మంగళవారం అధికారులు, ఉద్యోగులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఈ సంపత్‌కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణలో 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతో పాటు విద్యుత్ ఉద్యోగులందరికీ స్పెషల్ ఇంక్రిమెంట్ ప్రకటించడంపై సీఎం కేసీఆర్, ట్రాన్స్, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగులందరూ 24గంటల విద్యుత్ సరఫరాపై ప్రతిజ్ఞ చేశారు.

6, 7న రాష్ట్ర మహాసభలు

వరంగల్,నమస్తేతెలంగాణ : హైదరాబాద్‌లోని సుందరయ్య పార్క్ వద్ద జనవరి 6,7వ తేదీల్లో జరిగే తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని బల్దియా ఉద్యోగ జేఏసీ అధ్యక్షుడు గౌరి శంకర్, సీఐటీయూ కార్యదర్శి రాగుల రమేశ్ పిలుపునిచ్చారు. మంగళవారం కార్పొరేషన్ ఆవరణలో వారు మహాసభలకు సంబంధించన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సభకు మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఉప్పలయ్య, గోల్కొండ శ్రీనివాస్, పాశం రవి, కుమార్, ఓరుగంటి జీవన్, సారయ్య, సింగారపు కృష్ణ, పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యూనియన్ నేతలు

నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

పోచమ్మమైదాన్, జనవరి 02: ఆర్య వైశ్య వాసవీమాత పరపతి సంఘం ఎంజీ రోడ్డు ఆధ్వర్యంలో 2018 నూతన సంవత్సర క్యాలెండర్లను మంగళవారం ఆవిష్కరించారు. బ్యాంకు కాలనీలోని ప్రముఖ వ్యాపారవేత్త కాసం నమశివాయ నివాస గృహంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, బద్రి, పూర్ణచందర్, రమేశ్, తోట నవీన్, వెంకటకృష్ణ, సిరుప మదన్, రజనీకాంత్, రాజేంద్ర ప్రసాద్, శ్రీధర్, విశ్వప్రసాద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్‌లో....

తెలంగాణ ఉపాధి, శిక్షణా శాఖ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను వరంగల్ ములుగు రోడ్డులోని ప్రభుత్వ బాలుర ఐటీఐలో మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్షుడు ఈ జగన్మోహన్‌రావు, ఈ వెంకన్న, హసన్, ఆర్ఈవో ఎల్లయ్య, డీఈవో మల్లయ్య, దేవేందర్‌రావు, పీ వెంకటేశ్వర్‌రావు, అశోక్‌కుమార్, ప్రమోద్‌రెడ్డి, టీ సత్తయ్య, శ్రీనివాసాచారి, వెంకటేశ్వర్లు, శేఖర్, జ్యోతిలక్ష్మి, శ్రీనాద్, రమేశ్, రాజేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

కిక్కెక్కింది..!

న్యూఇయర్ కిక్ రూ.నాలుగుకోట్లు. ఇదేంటి అనుకుంటున్నారా ? అవును నిజమే.. డిసెంబర్ 31న మద్యంప్రియులు ఫుల్‌గా తాగేసి మైకంతో వేడుకలు చేసుకున్నారు. మైండ్‌కు మజా అనిపించేలా మత్తులో తూగిపోయారు. 2017 ముగింపు, 2018కి స్వాగతం పలకడానికి వయోభేదం లేకుండా మందుబాబులు నిషాతో వేడుకలు జరుపుకున్నారు. డిసెంబర్ 31 ఏ స్థాయి మైకంలో జరుపుకున్నారో చెప్పడానికి నిదర్శనమే ఆ ఒక్కరోజు ఎక్సైజ్‌శాఖకు వచ్చిన ఆదాయం. -



- **కొత్త సంవత్సరం వేళ మద్యం షాపులకు మస్తుగిరాకీ**
- **ఎక్సైజ్ శాఖకు ఒక్క రోజే రూ.నాలుగు కోట్ల ఆదాయం**
- **అత్యధికంగా బీర్ల విక్రయాలు**

డిసెంబర్ 31 సందర్భంగా జిల్లాలోని వైన్స్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లకు భారీగా గిరాకీ వచ్చింది. రూ.నాలుగు కోట్ల మద్యం గిరాకీ అయిందంటే ఏ మేర తాగేశారో ఇట్టే అర్థమవుతోంది. కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు వయో భేదం లేకుండా మద్యం మత్తులో తూలారు. వారివారికి అనుకూలమైన చోటులో మందు పార్టీలు చేసుకున్నారు.

ఒక్కరోజే రూ.నాలుగు కోట్ల ఆదాయం

జిల్లాలోని నాలుగు ఎక్సైజ్ పోలీసుస్టేషన్ల కాజీపేట, హన్మకొండ , ఖిలావరంగల్, వరంగల్ అర్బన్ పరిధిలో 59 వైన్స్, 90 బార్ అండ్ రెస్టారెంట్‌లు ఉన్నాయి. వీటిలో అధిక మొత్తం ట్రైసిటీలోనే ఉన్నాయి. సాధారణంగా ప్రతిరోజూ మద్యం అమ్మకాలతో అబ్కారీ శాఖకు జిల్లా వ్యాప్తంగా సుమారు రూ.కోటి 60 లక్షల ఆదాయం వస్తుంది. డిసెంబర్ 31 ఒక్కరోజు మాత్రమే రెండింతలకు పైగా ఆదా యం పెరిగింది. ఈ నాలుగు కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. 2017 డిసెంబర్‌లో 1,08,172 లిక్కర్ పెట్టెలు, 1,01,996 బీర్ పెట్టె లు అమ్ముడు పోయాయి. ఈ లెక్కన డిసెంబర్ మాసంలోనే రూ.58 కోట్ల ఆదాయం వచ్చింది. ఇదే 2016 డిసెంబర్‌లో రూ.50 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ సారి రూ.8 కోట్లు అదనంగా ఆదాయం పెరిగింది.

అత్యధికంగా బీర్ల విక్రయాలు ..

డిసెంబర్ 31న అత్యధికంగా బీర్ల విక్రయాలు జరిగాయి. యూత్ కాకుండా మధ్యవయస్సువారు కుడా బీర్ సేవించడానికే మొగ్గుచూపారని మద్యంషాప్ లైసెన్సదారులు చెప్తున్నారు. నగరంలోని చాలా వైన్స్ షాపుల్లో 31 రోజు మధ్యాహ్నాం వరకే బీర్ స్టాక్ అమ్ముడు పోయింది. చలికాలం అయినప్పటికీ చాలామంది బీర్‌కే మొగ్గుచూపారు. 15 వేల బీర్ పెట్టల విక్రయాలు జరిగినట్లు అధికారులు తెలిపారు.

బ్రహ్మోత్సవాలకు భారీ బందోబస్తు

- **ఐనవోలు జాతరకు 550 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు**
- **100 సీసీ కెమెరాలతో పర్యవేక్షణ**
- **11 చెక్‌పోస్టులు..**
- **మామునూర్ ఏసీపీ శోభన్‌కుమార్**

ఐనవోలు, జనవరి 02 : జానపదుల జాతర ఐనవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు సంక్రాంతి పండుగ నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో సీపీ సుధీర్‌బాబు నేతృత్వంలో 550 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించనున్నట్లు మామునూరి ఏసీపీ శోభన్‌కుమార్ తెలిపారు. మంగళవారం జాతర బందోబస్తు కోసం ఏర్పాటు చేయనున్న కేంద్రాన్ని స్థానిక ఎంపీపీ మార్నేని రవీందర్‌రావుతో కలిసి ఏసీపీ పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ మాట్లాడారు. బందోబస్తులో సీఐలు, ఎస్సైలు, కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు, హోంగార్డులు, ఐడీ పార్టీ స్పెషల్ బ్రాంచి, షీ టీంలు పాల్గొంటాయన్నారు. సుమారు 100 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. 11 చెక్‌పోస్టులు, 5 వాహనాల పార్కింగ్‌లు, 5 మొబైల్ పెట్రోలింగ్ టీంలు, 5 ఫుట్ పెట్రోలింగ్ టీంలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మేడారం జాతర నేపథ్యంలో ఆలయానికి భక్తుల తాకిడి పెరుగనుండడంతో బందోబస్తు పకడ్బందీగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు గత జాతర ఏర్పాట్లను పోలుస్తూ బందోబస్తు విషయమై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పర్వతగిరి సీఐ శ్రీధర్‌రావు, ఎస్సైలు అశోక్‌కుమార్, సంగెం దీపక్, సర్పంచ్ సురేశ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునిగాల సంపత్‌కుమార్, ఉపాధ్యక్షుడు మిద్దెపాక రవీందర్, మాజీ సర్పంచ్ జన్ను కుమారస్వామి, వార్డు సభ్యుడు సతీశ్‌కుమార్, నాయకులు పరమేశ్, ఆలయ సిబ్బంది మధూకర్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



జాతర కంట్రోల్ రూం ఏర్పాటు స్థలాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ శోభన్‌కుమార్, ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు

ఓడీఎఫ్‌గా గ్రేటర్ వరంగల్

- **ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం**
- **ఓడీఎఫ్ ప్లస్ వైపు అడుగులు**

వరంగల్, నమస్తేతెలంగాణ : చారిత్రక వరంగల్ నగరాన్ని బహిరంగ మల, మూత్ర విసర్జన నగరం (ఓడీఎఫ్) గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం కేంద్ర ప్రభుత్వం సీడీఎంఏకు వరంగల్ నగర ఓడీఎఫ్ ధ్రువీకరణ పత్రాన్ని అందజేసింది. గత ఆరు నెలలుగా గ్రేటర్ పాలకులు, అధికారులు ఓడీఎఫ్‌పై తీవ్రంగా కృషి చేశారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, పబ్లిక్, కమ్యూనిటీ, షీ టాయ్‌లెట్ల నిర్మాణాలను అధికారులు ఉద్యమంలా చేపట్టారు. గ్రేటర్ పరిధిలో 15,060 వ్యకిగత మరుగుదొడ్లు, 42 ప్రజా మరగుదొడ్లు, 4 కమ్యూనిటీ మరుగుదొడ్లు పూర్తి చేయగా మరో 5 ప్రతిపాదనలు సిద్ధం చేశారు. తొలి సారిగా గ్రేటర్ పరిధిలో మహిళల కోసం ప్రత్యేకంగా మరుగుదొడ్లు నిర్మించారు. కార్పొరేషన్ కార్యాలయం ఆవరణ, చిల్డ్రన్స్ పార్క్, రూరల్ కలెక్టర్ కార్యాలయం, ప్రభుత్వ ప్రసూతి దవాఖాన ఆవరణలో నిర్మాణాలను పూర్తి చేశారు. నగరంలోని 46 పెట్రోల్ పంప్‌ల్లో మరుగు దొడ్ల సౌకర్యం కల్పించారు. స్వచ్ఛ భారత్ నిబంధన ప్రకా రం నగరంలో బహిరంగ మల, మూత్ర విసర్జన రహితంగా తీర్చిదిద్దడం లో అధికారులు సఫలం అయ్యారు. అలాగే ఖాళీ స్థలాల వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేశారు. బహిరంగంగా మూత్ర విసర్జన చేస్తే రూ.500 జరిమానా విధిస్తామని హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేశారు.



ఇదే స్ఫూర్తితో ముందుకు..



– నన్నపునేని నరేందర్, మేయర్

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛత నగరం అవార్డుతో పాటు స్కోచ్ అవార్డుల స్ఫూర్తితో ఓడీఎఫ్ సాధిం చాం. రాబోయే రోజుల్లో కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతాం. ఓడీఎఫ్ నిరంతర ప్రక్రియ ఎప్పటికప్పుడు లక్ష్యాలను సాధించేందుకు కృషి చే స్తాం. ఇంకా మిగిలిపోయిన వ్యక్తిగత మరుగుదొడ్లు, నగరంలోని 9 వేలకు పైగా ఉన్న ఇన్‌శానిటరీ మరగుదొడ్లను శానిటరీ మరగుదొడ్లుగా మార్చే పక్రియను పక్కా ప్రణాళికలో పూర్తి చేస్తాం. నగరంలో మరో నాలుగు షీ టాయ్‌లెట్లు, 5 కమ్యూనిటీ టాయ్‌లెట్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేస్తాం. ఇంతటితో ఆగిపోకుండా రాబోయే రోజుల్లో ఓడీఎఫ్ ప్లస్ కోసం కృషి చేస్తాం. గ్రేటర్ వరంగల్‌ను ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దడంలో కృషి చేసిన అధికారులు ఇదే స్ఫూర్తితో ముందుకు పోవాలి.

ఆగస్టులో ప్రాథమిక నోటిఫికేషన్

గత ఏడాది ఆగస్టులో నగరాన్ని ఓడీఎఫ్‌గా ప్రకటిస్తూ గ్రేటర్ అధికారులు ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేశారు. అలాగే నవంబర్ 18న ఓడీఎఫ్‌గా తుది నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. నగరంలో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేశామని అధికారులు భావించిన అనంతరం ఓడీఎఫ్‌పై తుది నోటిఫికేషన్‌ను జారీ చేశారు. మొత్తానికి చారిత్రక వరంగల్ నగరం ఓడీఓఫ్‌గా ప్రకటించింది. ఇప్పటికే వరంగల్ నగరంలో స్వచ్ఛ భారత్‌లో ఆర్డర్ ఆఫ్ మెరిట్ కేటగిరీలో స్కోచ్ అవార్డుతో పాటు కేంద్ర పర్యాటక శాఖ స్వచ్ఛత నగరంగా అవార్డును ప్రకటించింది. గత ఏడాది సెప్టెంబర్‌లో మేయర్ నరేందర్ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా అవార్డును అందుకున్న విషయం తెలిసిందే. అదే స్ఫూర్తితో పని చేసిన పాలకులు, అధికారులు నగరాన్ని ఓడీఎఫ్‌గా మార్చడంలో సఫలీకృతులయ్యారు.

మూడు రోజుల పాటు క్యూసీఐ తనిఖీలు

ఓడీఎఫ్ తుది నోటీఫికేషన్ జారీ చేసిన తర్వాత కేంద్రం నుంచి క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియా బృందం గత పది రోజుల కిత్రం నగరానికి వచ్చింది. స్వచ్ఛ భారత్ నిబంధనల ప్రకారం పబ్లిక్ టాయ్‌లెట్ల నిర్వహణ, మార్కెట్‌లో అవలభిస్తున్న స్వచ్ఛత విధానం, బస్, రైల్వే స్టేషన్లలో పరిశుభ్రత, మురికివాడల్లో ప్రజల అభిప్రాయ సేకరణ, ఇంటింటి చెత్త సేకరణలో చేపడుతున్న విధానాలను క్యూసీఐ బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. స్వచ్ఛ భారత్ మిషన్‌కు క్యూసీఐ బృందం నివేదిక అధారంగా వరంగల్ నగరాన్ని ఓడీఎఫ్‌గా ప్రకటించింది.

ముగిసిన ధర్మశాస్త్ర మహాసభలు

వరంగల్ కల్చరల్, జనవరి 02 : వరంగల్‌లోని భద్రకాళి వేద పాఠశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న వేదమహాసభలు ఘనంగా ముగిశాయి. రెండో రోజైన మంగళవారం భద్రకాళి ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ మూర్తి వెంకటరామశాస్త్రి సంకలనం చేసిన 'ధర్మ నిర్ణయ సంగ్రహ'గ్రంథాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్రహ్మశ్రీ దెందుకూరి వెంకటేశ్వరయాజులు, సీ రామకృష్ణ, తాండ్ర నాగేంద్ర శర్మ, ఆచార్య గోలి సుబ్రహ్మణ్యశర్మ, డాక్టర్ ముష్టి వెంకటనాగ పవన్‌కుమార్, తాతాభట్ల నర్సింహాశర్మ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రముఖ స్మార్త పండితులు యల్లంభట్ల సీతారామశాస్త్రి, బ్రహ్మశ్రీ తాండ్ర పిచ్చయ్య శాస్త్రికి మూర్తి కోదండపాణిశాస్త్రి స్మారక లైఫ్ టైం పురస్కా రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వేద పాఠశాల అధ్యాపకులు, పండితులు, అర్చకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ధర్మశాస్త్ర మహాసభల చర్చలో పాల్గొన్న పండితులు

మొక్కల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలి

■ పనులు వేగవంతం చేయాలి: సీఎఫ్‌వో అక్బర్

కమలాపూర్ : అటవీశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను వేగవంతం చేయాలని ఫారెస్ట్ కన్జర్వేటర్ అక్బర్ అధికారులను ఆదేశించారు. ఉప్పల్‌లో అటవీశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న వన నర్సరీని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలో మొక్కల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మొక్కలు పచ్చగా ఉండేలా పశువుల పెంటను ఉపయోగించాలని, కూలీలతో పనులు చేపట్టి, మొక్కలు ఆరోగ్యకరంగా ఉండేలా చూడాలన్నారు. వాటిని తరలించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు. నర్సరీలో పెంచుతున్న మొక్కల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీఎఫ్‌వో అర్పన, రేంజర్ మయూరి, ఎఫ్ఎస్‌వో బావుసింగ్, బీట్‌అధికారి వెంకన్న, నర్సరీ నిర్వాహకుడు రమేశ్ తదితరులున్నారు.



ఉప్పల్‌లో నర్సరీని పరిశీలిస్తున్న ఫారెస్ట్ కన్జర్వేటర్ అక్బర్

కుక్కల దాడిలో 3 లేగదూడలు మృతి

ఎల్కతుర్తి: గోపాల్‌పూర్ గ్రామంలో లేగదూడలపై కుక్కలు దాడి చేశాయి. ఈ ఘటనలో మూడు దూడలు మృతి చెందాయి. మరో దూడకు తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన కంచర్ల మధుకర్, కంచర్ల నరేష్, కంచర్ల రాజు ఆవులను పోషిస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరు తమ ఆవులు, లేగదూడలను వ్యవసాయ బావుల వద్ద షెడ్లు వేసి ఉంచుతున్నారు. మంగళవారం ఉదయం ఆవుల వద్దకు వెళ్లి పాలు పితుక్కుని లేగదూడలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షెడ్డులో తోలి వచ్చారు. పాలు డెయిరీకి పోసిన తర్వాత కంచర్ల మధుకర్ ఆవుల వద్దకు వెళ్లేసరికి రెండు లేగదూడలు కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి కనిపించాయి. అప్పటికే ఒక దూడ మృతి చెందింది. మరో దూడకు తీవ్ర గాయాలయ్యాయి. కంచర్ల నరేష్, కంచర్ల రాజుల దూడలు సైతం కుక్కల దాడిలో గాయపడి కనిపించాయి. దీంతో మధుకర్ సంచార పశువైద్యశాల నంబర్ 1962కు సమాచారం అందించారు. అంబులెన్స్ చేరుకునే లోపే నరేష్, రాజుల దూడలు మృతి చెందాయి. మధుకర్‌కు చెందిన ఒక దూడ మృతి చెందింది. మరో దూడకు వైద్యురాలు సౌమ్య, సిబ్బంది విష్ణువర్ధన్, భాస్కర్, వెంకటస్వామి చికిత్స చేసి కుట్లు వేశారు. ఆ దూడ పరిస్థితి విషమంగా ఉన్నట్లు బాధితుడు మధుకర్ తెలిపాడు. పాడి పశువులతో కుటుంబాలను నెట్టుకొస్తున్నామని, ఈ ఘటనలో సుమారు 30వేల వరకు నష్టం జరిగిందని బాధితులు కన్నీటిపర్యంతమయ్యారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.



కుక్కలదాడిలో గాయపడ్డ దూడలు



దూడకు వైద్యమందిస్తున్న సంచార వాహన వైద్యులు

గుండెపోటుతో ప్రయాణికుడి మృతి

ఖిలా వరంగల్, జనవరి 02: రైలులో ప్రయాణిస్తూ ఓ వ్యక్తి వరంగల్ రైల్వేస్టేషన్‌లో గుండెపోటుతో మృతి చెందాడు. గూడూరు నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లే సింహపురి ఎక్స్‌ప్రెస్ జనరల్ భోగిలో బాపట్లకు చెందిన కోట కృష్ణారెడ్డి అనే వ్యక్తి సికింద్రాబాద్‌కు ప్రయాణిస్తున్నాడని, బాత్‌రూంలో గుండెపోటుతో మృతి చెందినట్లు ప్రయాణికులు పోలీసులకు సమాచారమిచ్చారు. కృష్ణారెడ్డి మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీకి తరలించి, కుటుంబీకులకు సమాచారం అందించినట్లు రైల్వే పోలీసులు వెల్లడించారు.

ట్రాఫిక్ ఏఎస్సై ఔదార్యం..

వరంగల్ చౌరస్తా, జనవరి 02: వరంగల్‌కు చెందిన రంగు సమ్మక్క అనే వృద్ధురాలు ములుగు రోడ్‌లో ఆటో ఎక్కి, హెడ్ పోస్టాఫీస్ వద్ద దిగింది. ఆటోలో బ్యాగు మరిచిపోయింది. చేతిలో డబ్బులు లేక, బ్యాగ్ కోల్పోయి రోధిస్తుండగా వరంగల్ ట్రాఫిక్ ఏఎస్సై సుభాశ్ ఓదార్చి, రంగశాయిపేటలోని కూతురు ఇంటికి పంపించారు.

మెట్టుగుట్టపై ఘనంగా ఆరుద్రోత్సవం

మడికొండ, జనవరి 02: మడికొండ మెట్టుగుట్టపై మంగళవారం ఆరుద్రోత్సవం నిర్వహించారు. అర్చకులు రాగిచేడు అభిలాషశర్మ ఆధ్వర్యంలో మహన్యాసపూర్వక రుద్రాభిషేకం చేశారు. అభిషేకాలు చేశారు. ఈవో నరసింహారావు, చైర్మన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో స్వామివారు..

ఎస్సార్‌లో నేటి నుంచి 'టీ-20' టోర్నీ

■ హాజరవనున్న ప్రభుత్వ సలహాదారు డాక్టర్ వివేకానంద

హసన్‌పర్తి, జనవరి 2: అనంతసాగర్ ఎస్సార్ ఇంజినీరింగ్ కళాశాలలో సౌత్ ఇండియా ఇంజినీరింగ్ కళాశాల 16వ ఎస్సార్ చాంపియన్స్ ట్రోఫీ టీ-20ని బుధవారం ప్రారంభించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ మహేశ్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ జీ వివేకానంద హాజరవుతారని పేర్కొన్నారు. సౌత్ ఇండియాలోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన 46 జట్లు హాజరవుతున్నట్లు వెల్లడించారు. ఎస్సార్‌ఈసీలోని మూడు క్రీడా మైదానాలతో పాటు హైదరాబాద్ ఎస్సార్‌ఐటీ క్రీడా మైదానంలో మ్యాచ్‌లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఎంపైర్ల పర్యవేక్షణలో టోర్నీ జరుగుతుందని చెప్పారు. ఈ నెల 3 నుంచి 9 వరకు మ్యాచ్‌లు జరుగుతాయని, క్రీడాకారులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు, ఎంపైర్లకు వసతులు కల్పించినట్లు వెల్లడించారు. సమావేశంలో కళాశాల టోర్నమెంట్ కో-ఆర్డినేటర్ పీ శ్రీనివాస్, కళాశాల స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ ప్రమోద్‌కుమార్‌తో పాటు టోర్నమెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడి మృతి



ఆగయ్య (ఫైల్)

ఎల్కతుర్తి: మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన హింగె ఆగయ్య(90) స్వాతంత్ర్య సమరయోధుడు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఆగయ్య పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆగయ్యకు భార్య మధురమ్మ, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

కమలాపూర్ పీహెచ్‌సీలో చోరీ

కమలాపూర్ :మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం దొంగలు పడ్డారు. వస్తూ సామగ్రి ఎత్తుకెళ్లినట్లు డాక్టర్ సతీశ్ తెలిపారు. 30 పడకల నూతన భవనంలో దవాఖానను కొనసాగిస్తుండడంతో పాత భవనంలోని గదిలో జీపు, దవాఖానకు సంబంధించిన వస్తువులు పెట్టి, తాళం వేశామని, దుండగులు తాళం పగులగొట్టి గదిలో ఉన్న జీపు బ్యాటరీ, ఇన్వర్టర్, ఇతర సామగ్రిని ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఈ రోజు పని ఒత్తిడి అధికంగా ఉంటుంది. మీ తోబుట్టువుల సహాయ, సహకారాలు అవసరమవుతాయి. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. మీ తొందరపాటు కారణంగా ఏదైనా వస్తువును పోగొట్టుకునే అవకాశముంది. మానసికంగా కృంగి పోకుండా ధైర్యంగా అడుగేయటం మంచిది. ఉద్యోగంలో ఉన్నతి సాధిస్తారు.

వృషభం : ఈ రోజు వృత్తిపరంగా అనుకూలంగా ఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్న పనులు పూర్తవుతాయి. ఉద్యోగవిషయంలోవిదేశీయానానికి సంబంధించి శుభవార్త వింటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. గృహ వ్యవహారాలలో బిజీగా గడుపుతారు.

మిథునం : మీ కుటుంబ సభ్యులతో కానీ, జీవిత భాగస్వామితో కానీ వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర వివాదాలకు తావివ్వకండి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఉదర సంబంధ లేదా మూత్ర సంబంధ అనారోగ్యం కారణంగా బాధపడతారు. అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకం : మీ పై అధికారులతో కానీ, సహోద్యోగుల తో కానీ, స్నేహ పూర్వకంగా మెలగటం మంచిది. అనుకోని వివాదాలు జరిగే అవకాశముంటుంది. కోపానికి, ఆవేశానికి తావివ్వకండి. వాద వివాదాలకు దూరంగా ఉండండి. శివారాధన మేలు చేస్తుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవస ం.

సింహం : మీ జీవిత భాగస్వామితో ఆనందంగా గడుపుతారు. మీ పిల్లలు మీ ఆనందాన్ని రెట్టింపు చేస్తారు. ప్రయాణం కానీ, దేవాలయ సందర్శన కానీ చేస్తారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వ్యాపారంలో అనుకూల ఫలితాలుంటాయి.

కన్య : ఈ రోజు చాలా కాలం నుంచి వాయిదా పడుతున్న పనులు చేయటానికి అనుకూలంగా ఉంటుంది. వాటిని విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. అలాగే ఉద్యోగంలో మీ పనికి మంచి గుర్తింపు వస్తుంది. ప్రయాణాలకు సాధారణ దినం.

తుల : డబ్బు విషయంలో సామాన్యంగా ఉం టుంది. అవసరానికి తగిన డబ్బు లభించక పోవటం కానీ, పెట్టుబడుల కారణంగా నష్టపోవటం కానీ జరగవచ్చు. ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనువైన దినం కాదు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.

వృశ్చికం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. అలాగే మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. గర్వానికి, అహంకారానికి తావివ్వకండి

ధనుస్సు : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొనీ డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త విం టారు. అలాగే ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.

మకరం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి.. విజయం మీ స్వంతమవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.

కుంభం : ఈ రోజు దూర ప్రదేశం నుంచి ఒక శుభ వార్త వింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పై అధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణం చేసే అవకాశముంటుంది. బంధువులను కలుసుకుంటారు.

మీనం : ఈ రోజు ఆరోగ్యం విషయంలో కొంచెం శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధ మైన సమస్యలు కానీ, ఎలర్జీ బారిన కానీ పడే అవకాశముంటుంది. అలాగే మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్ అవుతారు. ఆర్థిక విషయాలలో కూడా కొంత జాగ్రత్త అవసరం. డబ్బు ఎక్కువ దగ్గర పెట్టుకుని ప్రయాణం చేయకండి.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

జాతీయ పండుగగా గుర్తించాలి

- మంత్రి ఐకే రెడ్డి నేతృత్వంలో ఢిల్లీకి బృందం
- కేంద్ర గిరిజన సంక్షేమ మంత్రికి వినతి



వినతిపత్రాన్ని పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి జూయల్ ఓరాం

జయశంకర్ జిల్లా ప్రతినిధి-నమస్తే తెలంగాణ : మేడారం సమ్మక్కసారలమ్మ మహాజాతరను జాతీయ పండుగగా గుర్తించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి జూయేల్ ఓరాంను కోరారు. మంగళవారం ఢిల్లీలోని కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి జూయేల్ ఓరాం నివాసంలో ఆయన్ను మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి వేణుగోపాలచారి, ఆదిలాబాద్, మహబూబాబాద్, ఖమ్మం పార్లమెంటు సభ్యులు నగేశ్, సీతారాంనాయక్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మంత్రి వెంట ఉన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన కుంభమేళాగా పేరున్న మేడారం సమ్మక్కసారలమ్మ మహాజాతరను జాతీయ పండుగగా గుర్తించాలని కోరుతూ కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేశారు. అనంతరం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిందని గుర్తు చేశారు. రెండేళ్లకు ఒకసారి జరిగే మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం తొలి సంవత్సరం రూ.180కోట్లు మంజూరు చేసిందని, ఈ సంవత్సరం రూ.80కోట్లు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరిగే మేడారం జాతరకు వివిధ ప్రాంతాల నుంచి దాదాపు కోటి మంది పాల్గొనవచ్చని భావిస్తున్నట్లు చెప్పారు. మేడారం జాతర జరిగే స్థలానికి నాలుగు లైన్ల రోడ్లు, మౌలిక వసతులు, పరిశుభ్రత సంబంధించి అన్ని నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. ఉత్తర భారతదేశంలో ఘనంగా జరుపుకునే వనజ్ ఉత్సవాలను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించిందని, అలాగే తెలంగాణలో ఘనంగా జరుపుకునే మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని అన్నారు. పార్లమెంటు సభ్యులు నగేశ్, సీతారాంనాయక్ మాట్లాడుతూ...మేడారం జాతరను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని చెప్పారు.

కన్నెపల్లి రోడ్డుకు మరమ్మతులు

తాడ్వాయి: సారలమ్మ దేవత కొలువైన కన్నెపల్లి రోడ్డుకు మోక్షం లభించింది. మేడారం సమ్మక్క-సారలమ్మల మహాజాతరలో అభివృద్ధి పనుల కోసం నివేదికలు తయారు చేసినా కన్నెపల్లి రోడ్డుకు మరమ్మతులు చేసేందుకు అధికారులు నిధులు కేటాయించకపోవడంతో ప్రస్తుతం ఉన్న సీసీ రోడ్డు కంకర తేలి అధ్వానంగా మారింది. సారలమ్మ పూజారులు కాక సారయ్య, కిరణ్ పలుమార్లు కలెక్టర్, ఐటీడీఏ పీవో, ములుగు సబ్ కలెక్టర్‌ల దృష్టికి తీసుకెళ్లారు. సారలమ్మ దేవతను తీసుకు వచ్చే క్రమంలో పూజారులు చెప్పులు లేకుండా తీసుకువస్తారని, ఆసమయంలో కాళ్లకు గాయాలయ్యే అవకాశం ఉన్నదని, రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరగా స్పందించి వారు పీఆర్ శాఖ ఆద్వర్యంలో సుమారు రూ.15లక్షలు కేటాయించారు. సీసీ రోడ్డును బీటీ రోడ్డుగా మార్చేందుకు చేపట్టిన పనులను డీఈ శంకర్ ప్రారంభించారు.



ఆందోళనచేస్తున్న మృతురాలి కుటుంబ సభ్యులు

'మ్యాక్స్‌కేర్'లో ఆందోళన

రెడ్డికాలనీ, జనవరి 02: వైద్యుల నిర్లక్ష్యంకారణంగానే మహిళ మృతి చెందిందంటూ హన్మకొండలోని మ్యాక్స్‌కేర్ దవాఖానలో బంధువులు ఆందోళన చేపట్టారు. మృతురాలి తల్లిదండ్రులు రమ, రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దాపూర్‌కు చెందిన రజిత (28)కు మంగళవారం ఉదయం వాంతులు కావడంతో అక్కడి ఆర్ఎంపీ దగ్గరికి తీసుకెళ్లారు. పరీక్షించిన ఆయన బీపీ తగ్గిందని వెంటనే హన్మకొండలోని మ్యాక్స్‌కేర్ దవాఖానకు తీసుకెళ్లాలని సూచించారన్నారు. వెంటనే సదరు వైద్యశాలకు తీసుకురాగా పరీక్షించిన వైద్యులు అత్యవసర వైద్యసేవలందించాలని చెప్పారని అన్నారు. దవాఖానలో చేర్చిన సమయం నుంచి వైద్యం అందిస్తు న్నామంటున్న వైద్యులు ఒక్క సారి కూడా రజితను చూసేందుకు అనుమతించలేదన్నారు. చివరికి సాయంత్రం తండ్రి రాజేందర్ అత్యవసర విభాగం తలుపు తీసుకుని లోపలికి వెళ్లి చూసేసరికి రజిత చనిపోయి ఉందని అప్పటికే ముఖంపై ముసుగు కప్పేశారని వాపోయారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే రజిత మృతి చెందిందని తల్లిదండ్రులు, బంధువులు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న సిద్ధాపూర్ సర్పంచ్ ఈశ్వరమ్మ దవాఖానకు చేరుకుని యాజమాన్యాన్ని నిలదీశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, అప్పటివరకు మృతదేహాన్ని తీసుకెళ్లమని దవాఖానలో ఆందోళన చేపట్టారు. యాజమాన్యం రావాలని భీష్మించారు. విషయం తెలుసుకున్న హన్మకొండ సీఐ సంపత్‌రావు, ఎస్సై శ్రీనివాస్, హసన్‌పర్తి సీఐ పుల్యాల కిషన్ సిబ్బందితో దవాఖానకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. సర్పంచ్, కుటుంబ సభ్యులతో మాట్లాడి నచ్చజెప్పడంతో ఆందోళనను విరమించారు.

'బుజ్జిగాడు.. బద్మాష్'

- సినిమా ట్రైలర్ విడుదల
- పాల్గొన్న చిత్ర యూనిట్

న్యాశాయంపేట, జనవరి 02 : పన్నీరు మూవీ మేకర్స్ పతాకంపై పన్నీరు పార్థసారధి నిర్మిస్తున్న చిత్రం 'బుజ్జిగాడు బద్మాష్'. ఈ చిత్రం ట్రైలర్‌ను చిత్ర యూనిట్ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విడుదల చేసింది. ఈ సందర్భంగా పన్నీరు పార్థసారధి మాట్లాడుతూ చిత్రాన్ని స్థానిక యువకులతో చిత్రించామని తెలిపారు. ఈ చిత్రం దర్శకత్వం, మాటలు, కథ, స్క్రీన్‌ప్లే, పాటలు శివానంద, సంగీత దర్శకుడిగా మోహన్, హీరోహీరోయిన్లుగా కృష్ణార్జున్, ప్రాచిసర్కార్ నటిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో స్నేహలత, సుధాకర్, నాగరాజు, సంజీవ్, హంసలేఖ రవి తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నిర్మాత పన్నీరు పార్థసారధి

భద్రకాళిని దర్శించుకున్న ఐజీ నాగిరెడ్డి

వరంగల్ కల్చరల్, జనవరి 02 : భద్రకాళి దేవాలయాన్ని పోలీసు ఐజీ నాగిరెడ్డి సందర్శించారు. మంగళవారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి రాగా ఈవో ఆర్ సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. పూజానంతరం మహామండపంలో ఐజీ దంపతులకు అమ్మవారి శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేసి మహదాశీర్వచ నం చేశారు. ఆయన వెంట ఏసీపీలు ఆర్ ప్రభాకర్‌రావు, మురళీధర్, సీఐ రవికుమార్ ఉన్నారు.

